నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
వరంగల్
1
శుక్రవారం | మే 03, 2024 | www.navatelangana.com

మెప్మా సిబ్బంది బల్దియా బ్రాండ్ అంబాసిడర్లు : అదనపు కలెక్టర్ రాధికగుప్తా



నవతెలంగాణ-వరంగల్

బల్దియా బ్రాండ్ అంబాసిడర్లు మెప్మా సిబ్బంది అని హనుమకొండ అదనపు కలెక్టర్ రాధిక గుప్తా అన్నారు. లోక్ సభ ఎన్నికల నేపథ్యంలో స్వీప్-2024 అవగాహన కార్యక్రమం లో భాగంగా గురువారం బల్దియా ప్రధాన కార్యాలయంలోని కౌన్సిల్ హాల్లో మెప్మా విభాగానికి చెందిన రిసోర్స్‌పర్సన్‌లు, ఎస్ హెచ్‌జీ లకు ఓటరు అవగాహన కోసం ఏర్పాటు చేసిన మెహందీ పోటీల బహుమతి ప్రధానోత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వపరంగా ప్రవేశపెట్టే వివిధ సంక్షేమ పథకాలను క్షేత్ర స్థాయిలోకి తీసుకెళ్లడంలో మెప్మా కు చెందిన ఆర్పిలు స్వయం సహాయక మహిళ బృంద సభ్యులు ఎల్లప్పుడూ ముందు వరుసలో ఉంటారని వారు బ్రాండ్ అంబాసిడర్‌లన్నారు. స్వీప్‌కార్యక్రమంలో భాగంగా వినూత్నంగా మెహంది పోటీల ద్వారా ఓటర్ల లో చైతన్యం కల్పించడం అద్భుతం అని ఇలాంటి కార్యక్రమాలకు తోడు పిల్లలకు ఆటల పోటీలు ఏర్పాటు చేయడం ద్వారా వారి తల్లిదండ్రులను ఇందులో భాగస్వాములను చేసి ఓటరు చైతన్యం కల్పించవచ్చునని, ఎన్నికలకు ఇంకా 11రోజులే మిగిలి ఉన్నందున ఇదే పంతాను కొనసాగించి పోలింగ్‌శాతం పెంచడానికి కృషి చేయాలని సూచించారు. ఈ సందర్భంగా ఏర్పా టుచేసిన మెహందీ పోటీలలో 93 మంది పాల్గొ నగా అందరికీ అతిథుల చేతుల మీదుగా ప్రశంస పత్రాలు అందజేసినట్లు అధికారులు తెలి పారు. ఈ సందర్భంగా నిర్వహించిన ఓటరు ప్రతిజ్ఞ కార్యక్రమంలో అధికారులు సిబ్బంది ఆర్పీలు స్వయం సహాయక మహిళ బృందాల సభ్యులు పాల్గొన్నారు.

ఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లా స్వీప్ నోడల్ అధికారి భాగ్యలక్ష్మి, బల్దియా అద నపు కమిషనర్ అనిసూర్ రషీద్, సెక్రటరీ విజయలక్ష్మి, సిడిపిఓ విశ్వజ, టిపిఆర్ ఓ రాజేష్ కుమార్, టిఎంసి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

ఫిర్యాదులకు పరిశీలకులను సంప్రదించాలి

- రిటర్నింగ్ అధికారి, కలెక్టర్ పి. ప్రావీణ్య

నవతెలంగాణ-వరంగల్

వరంగల్ ఎస్సీ పార్లమెంట్ నియోజకవర్గంలో ఎన్నికల అంశాలకు సంబంధించి ప్రజలు, ప్రజాప్ర తినిధులు, ఆయా పార్టీలు, అభ్యర్థులు ఎన్నికల సాధారణ పరిశీలకులు బండారి స్వాగత్ రణవీర్ చంద్‌కు ఫిర్యాదు చేయవచ్చని రిటర్నింగ్ అధికారి, కలెక్టర్ పి. ప్రావీణ్య పేర్కొన్నారు. వరంగల్ ఎస్సి పార్లమెంట్ నియోజకవర్గం లోని స్టేషన్ ఘనపూర్, పాలకుర్తి, పరకాల, వరం గల్ పశ్చిమ వరంగల్ తూర్పు, వర్ధన్నపేట, భూపా లపల్లి మొత్తం 7 అసంబ్లీ సెగ్మెంట్ లకు సంబందిం చి ఫిర్యాదులు ఎన్నికల సాధారణ పరిశీలకులు బండారి స్వాగత్ రణవీర్ చంద్,ఐఎఎస్ మొబైల్ నంబర్ 8247524267 కు, కాజీపేట ఎన్ఐటీ కళాశాల అబ్దుల్ కలాం గెస్ట్ హౌస్ నెం కె7 లో ప్రతి రోజు ఉదయం 10 నుండి 11 గంటల మధ్య నేరుగా కూడా కలసి ఎన్నికల సంబంధిత అంశాలపై ఫిర్యాదులు చేయవచ్చని కలెక్టర్ అన్నారు. ఎన్ని కల ప్రక్రియ పూర్తయ్యే వరకు అబ్జర్వర్ జిల్లా కేంద్రంలో ఉండి ఎన్నికల సంబంధిత అంశాలను పరిశీలిస్తారని తెలిపారు.

ఇంటర్ సప్లమెంటరీ ఫీజు గడువు పొడిగించాలి

నవతెలంగాణ-నర్సంపేట

ఇంటర్ సప్లమెంటరీ ఫీజు చెల్లింపు గడువు పొడిగించాలని ఏబీఎస్ఎఫ్, బీఆర్ఎస్వీ, ఎంఎస్ఎఫ్ సంఘాలు డిమాండ్ చేశాయి. గురువారం ఉన్నత విద్యాశాఖ కమిషనర్ బుర్రా వెంకటేశంకు ట్విట్టర్ ద్వారా వినతి పత్రం పంపించారు. ఈ సందర్భంగా ఏబీఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి బొట్ల నరేష్ మా ట్లాడుతూ ఇంటర్మీయేట్‌లో ప్రథమ, ద్వితీయ సంవత్సరంలో ఉత్తీర్ణత కాని విద్యార్థుల కోసం ప్రభుత్వం సప్లమెంటరీ పరీక్ష ద్వారా మరోక అవకాశం కల్పించిందన్నారు. ఈ గడువు నేటితో ముగిస్తున్న తరణంలో చాలా మంది విద్యార్థులు ఎండతీవ్రతతోపాటు ఫీజు చెల్లించలేక ధరఖాస్తు చేసుకోలేకపోయారన్నారు. పరీక్ష తేది గడువును పెంచి విద్యార్థులకు అవకాశం కల్పించాలని కోరారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్వీ డివిజన్ కన్వీనర్ సదరం వినయ్, ఎంఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు సిద్దు ప్రశాంత్, వినయ్, కుమార్ రాజు, శ్రీనివాస్, రాజేశ్ తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో అప్రెంటిస్ డ్రైవ్



నవతెలంగాణ-వరంగల్

వరంగల్ ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో అప్రెంటిస్ డ్రైవ్ ను ఏఎల్‌పిఎల్‌ఎ కంపెనీ నిర్వహించిందని కళాశాల ప్రిన్సిపల్ బైరి ప్రభాకర్ తెలిపారు. ఏఎల్‌పీఎల్‌ఎ కంపెనీ గత మూడు ఏళ్లుగా ఫిఫ్త్ సెమిస్టర్ చదువుతున్న మెకానికల్, ఎలక్ట్రికల్ డిప్లొమా విద్యార్థులను ఎంపిక చేసినట్లు పేర్కొన్నారు. సాంకేతిక విద్యా శాఖ కమిషనర్ బుర్ర వెంకటేశం ఆదేశాల మేరకు రాష్ట్రంలో ఉన్న మూడు క్లస్టర్ కు సంబం ధించిన అన్ని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలకు చెందిన విద్యార్థిని విద్యార్థులకు ఈ ఎంపిక కార్యక్రమం జరుగుతుందన్నారు. రెండవ క్లస్టర్‌కు సంబంధించిన ప్రభుత్వ పాలిటెక్నిక్ వరంగల్ ఆధ్వర్యంలో ఐదు పాలిటెక్నికల్ కు చెందిన 23 మెకానికల్ 43 ఎలక్ట్రికల్ విద్యార్థులు హాజరయ్యారన్నారు.

ఉదయం 9.30 నుంచి సాయంత్రం 5,30 గంటల వరకు జరిగిన ఈ ఎంపిక కార్యక్రమంలో రాత పరీక్ష, గ్రూప్ డిస్కషన్ నిర్వహించారని తెలిపారు. ఎంపికైన విద్యార్థిని విద్యార్థులు డ్యూయల్ అప్రెంటిస్ షిప్ లో భాగంగా ఐదవ ఆరవ సెమిస్టర్ డిప్లమా కోర్సులను శిక్షణతో పాటుగా పూర్తి చేస్తారన్నారు. శిక్షణకాలంలో కంపెనీవారు విద్యార్థిని విద్యార్థులకు శిక్షణభివృద్ధిని అందజేయడంతో పాటు విజయ వంతంగా శిక్షణ ముగిసిన తరువాత ఉద్యోగంలోకి తీసుకోవడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో టిపిఓ డాక్టర్ నటరాజ్ శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

కావ్య గెలుపు కోరుతూ కాంగ్రెస్ ఇంటింటా ప్రచారం



నవతెలంగాణ-కాశిబుగ్గ

వరంగల్ పార్లమెంటు కాంగ్రెస్ అభ్యర్థి కడియం కావ్య గెలుపు కోరుతూ గురువారం 14వ డివిజన్ ఎన్టీఆర్ నగర్‌లో కాంగ్రెస్ నాయకులు ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ టిపిసిసి సోషల్ మీడియా రాష్ట్ర కో-ఆర్డినేటర్ అడుప మహేష్ మాట్లాడుతూ రాబోయే పార్లమెంటు ఎన్నికల్లో బిజెపి బీఆర్ఎస్ పార్టీలను చిత్తుగా ఓడించి కాంగ్రెస్ అభ్యర్థి కడియం కావ్యను భారీ మెజార్టీతో గెలిపించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు ఈర్ల రాజేందర్, పిట్ట నగేష్, ఆర్మూర్ కుమార్, గణిపాక శివ, ల్యాగల బిక్షపతి, ఊబిది సారంగం, ఓర్సు అంజయ్య, శంకేసి వీరస్వామి, వీరేశం, డాక్టర్ కర్రు రాజేందర్, ఎర్రప్ప, నర్సయ్య, నాగలక్ష్మి, శైజాజీ, ఎలేంద్ర, శోభ, నజీమా, లక్ష్మి, నీలమ్మ పాల్గొన్నారు.

ఆత్మకూరు : వరంగల్ పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి కడియం కావ్యం భారీ మెజార్టీతో గెలిపించాలని కాంగ్రెస్ మండల అధికార ప్రతినిధి ఎంఏ గఫూర్ ప్రజలను కోరారు. వరంగల్ పార్లమెంట్ ఎన్నికల ఇంచార్జి స్థానిక ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి ఆదేశాల మేరకు గురువారం మండలంలోని కటాక్షపూర్ లో కాంగ్రెస్ కార్యకర్తలతో కలిసి గఫూర్ ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉప సర్పంచ్ ఒన్నాల సాంబయ్య, అజ్మీర రాజు, తమ పార్టీ అధ్యక్షుడు నూతన గంటి సతీష్, యూత్ అధ్యక్షులు ముంజాల రాజు, కీర్తి లక్ష్మణ్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

రాయపర్తిలో పోలీసుల కవాతు



నవతెలంగాణ-రాయపర్తి

పార్లమెంట్ ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో ప్రజలకు మేమున్నామని భరోసా ఇచ్చేందుకు పోలీసులు కవాతు నిర్వహిస్తున్నారు. గురువారం మండల కేంద్రంలో కేంద్ర బలగాలతో కలిసి స్థానిక పోలీసులు కవాతు నిర్వహించారు. ప్రజలు స్వేచ్ఛగా ఓటు హక్కు వినిగించుకోవచ్చని ప్రజాస్వామ్య విరుద్ధంగా వ్యవహరించే వారిపై తగిన చర్యలు తీసుకోవడం తప్పదని సందేశం ఇచ్చేందుకు కవాతు నిర్వహిస్తున్నట్లు వర్ధన్నపేట ఏసీపి అంబటి నర్సయ్య తెలిపారు. ఎన్నికల సమయంలో ప్రజలు ఎవరు కూడా ఎలాంటి ప్రలోభాలకు గురికాకుండా స్వేచ్ఛాయుత వాతావరణంలో తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని కోరారు. ప్రజలకు, ఓటర్లకు రక్షణగా తామున్నామని ధైర్యం ఇచ్చేందుకే ఈ కవాతు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఎలాంటి చట్టవిరుద్ధమైన కార్యకలాపాలైనా ప్రజల దృష్టికి వచ్చినట్లయితే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని కోరారు. శాంతిభద్రతల పరిరక్షణకు, రాజ్యాంగం ప్రసాదించిన ఓటు హక్కును స్వేచ్ఛగా వినియోగించుకునేందుకు ప్రజలకు భరోసా కల్పించేందుకే కవాతు నిర్వహించామని వివరించారు. ఈ కార్యక్రమంలో రాయపర్తి ఎస్ఐ వడ్డే సందీప్ కుమార్, వర్ధన్నపేట ఎస్ఐ ప్రవీణ్‌కుమార్, జఫర్‌గఢ్ ఎస్సై రవి పాల్గొన్నారు.

వరంగల్ పార్లమెంటులో మహిళా ఓటర్లే అధికం



- మొత్తం ఓటర్లు 18 లక్షల 24 వేల 466
- పురుషులు 8 లక్షల 95 వేల 421
- మహిళలు 9 లక్షల 28 వేల 648
- మహిళా ఓటర్లపైనే కేంద్రీకరణ

నవతెలంగాణ-వరంగల్ ప్రాంతీయ ప్రతినిధి

వరంగల్ పార్లమెంటు (ఎస్సీ) నియోజకవర్గంలో పురుషుల ఓటర్లు కంటే మహిళా ఓటర్లే అధికంగా వున్నారు. పార్లమెంటు నియోజకవర్గం పరిధిలోని 7 అసెంబ్లీ నియోజక వర్గాల్లో అన్నింటిలోనూ మహిళా ఓటర్లే అధికంగా వుండడం గమనార్హం. దీంతో ఈ నియోజకవర్గం నుండి పోటీ చేస్తున్న కాంగ్రెస్‌పార్టీ అభ్యర్థి డాక్టర్ కడియం కావ్య మహిళా ఓటర్లపై దృష్టి కేంద్రీకరించారు. ప్రచారంలోనూ మహిళా సమస్యలను ప్రధానంగా ప్రస్తావిస్తూ మహిళా ఓటర్లను ఆకట్టుకునే ప్రయత్నం చేస్తున్నారు. పార్లమెంటు నియోజకవర్గంలో 33 వేల 227 మంది మహిళా ఓటర్లు, పురుష ఓటర్ల కంటే అదనంగా వుండడం గమనార్హం. ఈ పార్లమెంటు నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీకి చెందిన ఇద్దరు మహిళా ఎమ్మెల్యేలున్నారు. వరంగల్ తూర్పు నియోజకవర్గంలో ఎమ్మెల్యేగా విజయం సాధించిన కొండా సురేఖ రాష్ట్ర దేవాదాయ, అటవీశాఖ మంత్రిగా వ్యవహరిస్తున్నారు. పాలకుర్తి నియోజకవర్గం నుండి కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేసి గెలిచిన మామిడాల యశస్వినీరెడ్డి ఎమ్మెల్యేగా వు న్నారు. ఈ నేపథ్యంలో వరంగల్ పార్లమెంటు నియోజకవర్గం నుండి డాక్టర్ కడియం కావ్య కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేస్తుండడం విశేషం.

వరంగల్ పార్లమెంటు (ఎస్సీ) ని యోజకవర్గంలో పురుషుల ఓటర్ల కంటే మహిళా ఓటర్లే 33 వేల 227 మంది ఓటర్లు అదనంగా వున్నారు. మొత్తం 7 అసెంబ్లీ నియోజక వర్గాల్లోనూ పురుషుల కంటే మహిళా ఓటర్లే అధికంగా వుండడం విశేషం. అత్యధికంగా వరంగల్ తూర్పు నియోజకవర్గంలో 6,880 మంది మహిళా ఓటర్లు అధికంగా వున్నారు. తరువాత పరకాల నియోజకవర్గంలో 6,229 మంది మహిళా ఓటర్లు అధికంగా వున్నారు. ఈ పార్లమెంటు నియోజకవర్గంలో ఇప్పటికే వరంగల్ తూర్పు, పాలకుర్తి నియోజకవర్గాల నుండి కాంగ్రెస్ పార్టీ నుండి గెలిచిన మహిళా ఎమ్మెల్యేలు కొండా సురేఖ, మామిడాల యశస్వినీరెడ్డి వున్నారు. పార్లమెంటు ఎన్నికల్లో మరోసారి కాంగ్రెస్ పార్టీ మహిళా అభ్యర్థి డాక్టర్ కడియం కావ్యను బరిలోకి దించడం గమనార్హం. దీంతో ఇక్కడపోటీ ఆసక్తికరంగా మారింది. ఈ పార్లమెంటు నియోజకవర్గంలో ప్రధాన పార్టీలైన బిఆర్ఎస్, బిజెపిల నుండి డాక్టర్ మారెపల్లి సుధీర్‌కుమార్, అరూరి రమేష్ పోటీ చేస్తున్నారు.

భూపాలపల్లిలో అత్యధిక ఓటర్లు

వరంగల్ పార్లమెంటు నియోజకవర్గంలో మొత్తం 18 లక్షల 24 వేల 466 మంది ఓటర్లుండగా, ఇందులో 8 లక్షల 95 వేల 421 మంది పురుషులు కాగా, 9 లక్షల 28 వేల 648 మంది ఓటర్లు మహిళలున్నారు. 7 అసెంబ్లీ నియోజకవర్గాల్లో భూపాలపల్లి నియోజకవర్గంలో అత్యధికంగా 2 లక్షల 76 వేల 752 మంది ఓటర్లున్నారు. తరువాత వర్ధన్నపేట నియోజకవర్గంలో 2 లక్షల 73 వేల 766 మంది ఓటర్లున్నారు.

'తూర్పు'లో మహిళా ఓటర్లు అధికం

వరంగల్ తూర్పు నియోజకవర్గంలో పురుషుల కంటే అధికంగా 6 వేల 880 మంది ఓటర్లు అదనంగా వున్నారు. ఈ నియోజకవర్గంలో మొత్తం ఓటర్లు 2 లక్షల 58 వేల 495 మంది వుండగా ఇందులో పురుషులు 1 లక్షా 25 వేల 638 మంది వుండగా, మహిళలు 1,32,518 మంది వున్నారు. రెండోస్థానంలో పరకాల నియోజకవర్గంలో 6,229 మంది మహిళా ఓటర్లు అదనంగా వున్నారు. ఇక్కడ మొత్తం ఓటర్లు 2,22,383 మంది ఓటర్లుండగా పురుషులు 1,08,076 మంది వుండగా, మహిళలు 1,14,305 మంది వున్నారు.

'తూర్పు'లో ట్రాన్స్‌జెండర్ల ఓట్లు అధికం

వరంగల్ తూర్పు నియోజకవర్గంలో 339 మంది ట్రాన్స్‌జెండర్ ఓటర్లున్నారు. ఈ పార్లమెంటు నియోజకవ ర్గంలో 'తూర్పు'లోనే ఈఓటర్లు అధికంగావుండడం గమనార్హం. వర్ధన్నపేటలో 18, వరంగల్ పశ్చిమలో 16మంది ట్రాన్స్‌జెండర్ ఓటర్లున్నారు.

1900 పోలింగ్ స్టేషన్లు

పార్లమెంటు పరిధిలోని 7అసెంబ్లీ నియోజకవర్గాల్లో1900 పోలింగ్ స్టేషన్లున్నాయి. ఇందులో 1,884 పోలింగ్‌స్టేషన్లకు అదనంగా 16అగ్జిలరీ పోలింగ్ స్టేషన్లున్నాయి.

నియోజకవర్గం	పోలింగ్ కేంద్రాలు	పురుష ఓటర్లు	మహిళా ఓటర్లు	ఇతరులు	మొత్తం	అధికంగా ఉన్న మహిళా ఓటర్లు
స్టేషన్‌ఘన్‌పూర్(ఎస్సీ)	295	1,25,210	1,28,898	2	2,54,110	3,668
పాలకుర్తి	296	1,26,411	1,29,090	13	2,55,514	2,679
పరకాల	239	1,08,076	1,14,305	2	2,22,383	6,229
వరంగల్ పశ్చిమ	244	1,39,322	1,44,108	16	2,93,446	4,786
వరంగల్ తూర్పు	230	1,25,638	1,32,518	339	2,58,495	6,880
వర్ధన్నపేట (ఎస్సీ)	279	1,34,257	1,39,491	18	2,73,766	5,234
భూపాలపల్లి	317	1,36,507	1,40,238	7	2,76,752	3,731
మొత్తం	1900	8,95,421	9,28,648	397	18,24,446	33,227

నిష్పక్షపాతంగా ఎన్నికల విధులను నిర్వహించాలి

- కేంద్ర సీనియర్ డిప్యూటీ ఎన్నికల కమీషనర్ నితేష్ వ్యాస్



నవతెలంగాణ-వరంగల్

లోక్ సభ ఎన్నికల విధులను ప్రతిఒక్కరు నిష్పక్షపాతంగా నిర్వహిం చాలని, పోటీ చేస్తున్న ప్రతి అభ్యర్థిని ఒకే తరహాలో చూడాలని సీనియర్ డిప్యూటీ ఎన్నికల కమీషనర్ నితేష్ వ్యాస్ అన్నారు. గురువారం న్యూ ఢిల్లీ నుంచి సీనియర్ డిప్యూటీ ఎన్నికల కమిషనర్ నితేష్ వ్యాస్ ఎన్నికల పోలింగ్ నిర్వహణ, సన్నద్ధతపై నిర్వహించిన వీసీలో హైదరాబాద్ నుండి తెలంగాణ రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్‌రాజ్ రాష్ట్ర స్థాయి ఉన్నతాధికారులతో కలిసి పాల్గొనగా వరంగల్ జిల్లా వీడియో కాన్ఫరెన్స్ సమావేశం మందిరం నుండి జిల్లా కలెక్టర్ జిల్లా ఎన్నికల అధికారి పి.ప్రావీణ్య, సాధారణ పరిశీలకులు బండారి స్వాగత్ రణవీర్‌చంద్, సీపీ అంబర్ కిషోర్ ఝా, పోలీస్ పరిశీలకులు నవీన్‌సైని, వ్యయ పరిశీల కులు ఏ.దిలీబన్, ధీరజ్ సింఘా, డిఆర్ఓ శ్రీనివాస్, డిసిపి అబ్దుల్ బారీలతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీనియర్ డిప్యూటీ ఎన్నికల కమీషనర్ నితేష్ వ్యాస్ మాట్లాడుతూ పార్లమెంట్ ఎన్నికల సమయంలో పారదర్శకంగా విధులు నిర్వహించాలని, అందరినీ సమానంగా చూడాలని ఎవరి పట్ల పక్ష పాతంతో వ్యవహరించవద్దన్నారు. ఎన్నికల విధులు భారత ఎన్నికల కమీషన్ నిర్దేశించిన మార్గదర్శకాల ప్రకారం పక్కాగా జరగాలని, ఎక్కడా ఏచిన్న పొరపాటు రాకుండా అప్రమత్తంగా విధులు నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. అదనపు బ్యాలెట్ యూనిట్ల ఎఫ్ఎల్‌సీ, ర్యాండమైజేషన్ ప్రక్రియ పూర్తి చేయాలని, వందశాతం ప్రతిఓటరుకు ఓటర్ సమాచార స్లిప్పు పంపిణీ చేయాలన్నారు. పోలింగ్ సిబ్బందికి అవసరమైన మౌళిక వసతులు కల్పించాలని, డబ్బు, మద్యం పంపిణీ జరగకుండా పక్కా నిఘా ఏర్పాటు చేయాలన్నారు. సీవిజల్ యాప్‌ను ప్రజల్లోకి మరింత విస్తృతంగా తీసుకుని వెళ్ళాలని కోరారు.

ఆర్ఓ, కలెక్టర్ పి.పావీణ్య మాట్లాడుతూ జిల్లాలో ఇప్పటివరకు 65 శాతం ఓటర్ సమాచార స్లిప్పులు పంపిణీ చేశా మని, మిగిలిన ఓటర్లకు సైతం పంపిణీ చేసేందుకు అవసరమైన చర్యలు తీసుకున్నామన్నారు. ఎన్నికల ప్రవర్తన నియమావళి పకడ్బందీగా అమలు చేస్తున్నామని, ఎన్నికలలో డబ్బు, మద్యం ప్రభావం లేకుండా అప్రమత్తంగా ఉంటూ తనిఖీలు చేపట్టామని అన్నారు. పోలింగ్ కేంద్రాల వద్ద కనీస మౌలిక సదుపాయాలతో పాటు వేసవి దృష్ట్యా నీడ, తాగు నీరు, మెడికల్ కిట్లు, ఓఆర్ఎస్ కల్పిస్తున్నట్లు తెలిపారు. అదనంగా ఈసీఐ నుండి స్వీకరించిన వెయ్యి బ్యాలెట్ యూనిట్లకు ఎఫ్ఎల్‌సి నిర్వహిస్తున్నామని పూర్తి కాగానే రాండమై జ్షన్ ద్వారా అసంబ్లీ సెగ్మెంట్లకు కేటాయిస్తామన్నారు. సివిజల్, 1950 టోల్ ఫ్రీ నెంబర్ ద్వారా వచ్చే ఫిర్యాదులను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తు న్నామని, జిల్లాలోపారదర్శకంగా ఎన్నికలను నిర్వ హించేందుకు సన్నద్ధంగా ఉన్నామని ఆయన తెలి పారు.

వరంగల్ ఎన్నికల సాధారణ పరిశీలకులు బండారి స్వాగత్ రణ్వీర్ చంద్ మాట్లాడుతూ వరంగల్ పార్లమెంటు పరిధిలో పోలింగ్ కేంద్రాలను పరిశీలించడం జరిగిందని, పోలింగ్‌కేంద్రాల్లో అవసరమైన వసతుల కల్పన పూర్తయిందని, అన్ని ఏర్పాట్లు సంతృప్తికరంగా ఉన్నాయన్నారు. వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్‌ఝా మాట్లాడుతూ పార్లమెంట్ ఎన్నికలు ప్రశాం తంగా నిర్వహించేందుకు కట్టుదిట్టమైన భద్రత వ్యవస్థ ఏర్పాటు చేశామని, ఈవీఎం యంత్రాల తరలింపు, డిస్ట్రిబ్యూషన్ కేంద్రాలు, రిసెప్షన్ కేంద్రాల వద్ద అవసరమైన బందోబస్తు ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. పోలీస్ పరి శీలకులు నవీన్ సైని మాట్లాడుతూ ఎన్నికల సంఘం నిబంధనల ప్రకారం ప్ర శాంత వాతావరణంలో ఎన్నికలు జరిగేలా పర్య వేక్షిస్తున్నామని, సమ స్యాత్మక పోలింగ్ కేంద్రాల ను గుర్తించి అదనంగా బలగాలను ఏర్పా టు చేసి పోలింగ్ సులువుగా జరిగేలా చర్యలు తీసుకుంటున్నామని, ఎస్ఎస్‌టి బృందాలు నిత్యం చురుకుగా పనిచేస్తున్నాయని, డబ్బు మద్యం రవాణా ను అరికట్టే తీరు సంతృప్తిగా ఉందన్నారు.

5న జరిగే 5కె రన్‌ను విజయవంతం చేయాలి

- జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ పి.ప్రావీణ్య



నవతెలంగాణ-వరంగల్

ఓటరు చైతన్యంపై ఈనెల 5న నిర్వహించే 5కె రన్ ను విద్యార్థులు, యువత, మహిళలు, అధికారులు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని విజయ వంతం చేయాలని వరంగల్ జిల్లా ఎన్నికల అధి కారి, కలెక్టర్ పి.ప్రావీణ్య పిలుపునిచ్చారు. వరంగల్ జిల్లా కలెక్టరేట్‌లో 5కె రన్‌కు సంబంధించిన పోస్టర్‌ను జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య, హనుమ కొండ అదనపు కలెక్టర్ రాధిక గుప్తా, జిల్లా స్వీప్ నోడల్ అధికారి భాగ్యలక్ష్మి, జిల్లా యువజన, క్రీడల అధికారి అశోక్ కుమార్, కాలెక్టరేట్ పర్యవేక్ష కులు చంద్రశేఖర్ ఇతర అధికారులతో కలిసి ఆవిష్కరించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ స్వీప్ కార్యక్రమాల్లో భాగంగా ఈనెల 13న జరిగే పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా ఓటు కలిగిన ప్రతి ఓటరూ బాధ్యతగా ఓటు వేసేవి ధంగా చైతన్యం తీసుకువచ్చేందుకే 5కె రన్‌ను ఈనెల 5న ఉదయం 6 గంటలకు హనుమకొండ జెఎన్ స్టేడియం నుండి హనుమకొండ జిల్లా కలెక్టరేట్ వరకూ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ5కె రన్ ను అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కలెక్టర్ కోరారు.

బీఆర్ఎస్ అభ్యర్థిని గెలిపించండి : పెద్ది



నవతెలంగాణ-ఖానాపురం

పార్లమెంట్ ఎన్నికలలో బీఆర్ఎస్ అభ్యర్థి మాలోతు కవితను భారీ మెజారిటీతో గెలిపించి, ప్రతిపక్షంలో ప్రశ్నించే గొంతుకగా నిలపాలని మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా వారు గురువారం పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా బుధరావుపేటలోని ఈదుల చెరువువద్ద పనిచేస్తున్న ఉపాధి హామీ సిబ్బందిని ఆ పార్టీ అభ్యర్థి మాలోతు కవితతో పాటు కలిసి తమ ఓట్లను బిఆర్ఎస్ పార్టీకి వేయాలని అభ్యర్థించారు. అనంతరం వారితో మాట్లాడుతూ గ్యారెంటీ లేని కాంగ్రెస్ పార్టీని ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరని అన్నారు. కేవలం ఓట్ల కోసమే గ్యారంటీ పథకాలని ఇస్తామని నమ్మబలికి కాంగ్రెస్ నాయకులు అధికారంలోకి వచ్చారని అన్నారు. ఇప్పటివరకు రైతుబంధు ఇవ్వలేని కాంగ్రెస్ పార్టీ నాయకులు రైతు రుణమాఫీ ఎలా చేస్తారని ప్రశ్నించారు. అనంతరం ఉపాధి హామీ కూలీలతో కలిసి పనిచేశారు. ఈ కార్యక్రమంలో ఓడిసిఎంఎస్ చైర్మన్ గుగులోతు రామస్వామినాయక్,ఎంపీపీ వేములపల్లి ప్రకాష్ రావు, మాజీ మార్కెట్ చైర్మన్ బత్తిని శ్రీనివాస్, బీఆర్ఎస్ మండల అధ్యక్షులు మహాలక్ష్మి వెంకటనర్సయ్య, వైస్ ఎంపీపీ రామసహాయం ఉమా-ఉపేందర్ రెడ్డి, ఎంపిటిసిలు, తాజా మాజీ సర్పంచ్ లు, క్లస్టర్ భాద్యులు, పార్టీ శ్రేణులు, తదితరులు పాల్గొన్నారు.

ట్రాన్స్‌ఫార్మర్ పగలగొట్టి కాపర్ వైర్ చోరీ



నవతెలంగాణ-ఖానాపురం

ట్రాన్స్‌ఫార్మర్‌ని పగలగొట్టి లోపల ఉన్న కాపర్‌వైర్‌ను గుర్తు తెలియని వ్యక్తులు దొంగిలించిన ఘటన మండలంలోని దబ్బీర్ పేటలో చోటుచేసుకుంది. స్థానికులు అందించిన వివరాల ప్రకారం దబ్బీర్‌పేట గ్రామంలోని దుర్గమ్మ గుడి వద్ద ఉన్న 25 కే.వి ట్రాన్స్ఫార్మర్ ని బుధవారం రాత్రి గుర్తుతెలియని వ్యక్తులు పగలగొట్టి దానిలో ఉన్న కాపరు వైరును దొంగలించినట్లు తెలిపారు. గురువారం ఉదయం గుర్తించిన స్థానికులు, రైతులు అధికారులకు సమాచారం అందించినట్లు పేర్కొన్నారు. ట్రాన్స్ఫార్మర్ నుండి రైతుల వ్యవసాయ మోటార్లకు విద్యుత్ సప్లై అవుతుందని దానితోపాటు గ్రామంలో ప్రజలకు బోరు మోటర్ ద్వారా మంచినీటి సరఫరా చేయుటకు కనెక్షన్ ఉందని తెలిపారు. స్థానికులు అందించిన సమాచారంతో విద్యుత్ ఏఈ సంపత్, స్థానిక ఎస్సై సిహెచ్ రఘుపతి ఘటన స్థలాన్ని పరిశీలించి వివరాలు సేకరించారు. స్థానిక రైతుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు వారు తెలిపారు.

వెంటనే రీప్లేస్మెంట్ చేయాలి : తిప్పని చేరాలు, పంచాయతీ కార్యదర్శి

వేసవి కాలం కావడంతో గ్రామ ప్రజలకు నీటి ఎద్దడి సమస్యలు తలెత్తకుండా చూడాల్సిన బాధ్యత గ్రామపంచాయతీ పై ఉన్నది. గ్రామంలో ఉన్న మూడు బోర్ల ద్వారా గ్రామ ప్రజలకు నీటి సరఫరా చేస్తున్నాము. అందులో ఒకబోరు మోటర్‌కు సంబంధించి విద్యుత్ కనెక్షన్ దొంగలించబడిన ట్రాన్స్‌ఫార్మర్ నుండి ఉన్నది. విద్యుత్ లేకపోవడంతో బోరు ద్వారా గ్రామ ప్రజలకు నీటిని అందించలేకపోతున్నాము. ప్రజలకు నీటి సమస్య ఏర్పడుతుంది. వేసవి కాలం కావడంతో ప్రజలు నీటి సమస్య తలెత్తకుండా ఉండడానికి విద్యుత్ అధికారులు స్పందించి వెంటనే ట్రాన్స్‌ఫార్మర్ రీప్లేస్మెంట్ చేయాలి. సమస్య పరిష్కారం అయ్యేంతవరకు గ్రామ ప్రజలు సహకరించాలి.

కడియం కావ్య పర్వతగిరి ఇంటి ఆడబిడ్డ : ఎమ్మెల్యే శ్రీహరి





నవతెలంగాణ-పర్వతగిరి

కడియం కావ్య పర్వతగిరి ఇంటి ఆడబిడ్డ అని వరంగల్ పార్లమెంట్ ఎన్నికల్లో అత్యధిక మెజారిటీతో గెలిపించి ఆశీర్వదించాలని స్టేషన్‌ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి కోరారు. మండల కేంద్రంలోని జెఆర్ఆర్ గార్డెన్స్‌లో గురువారం ఏర్పాటు చేసిన పర్వతగిరి మండల బూత్ కమిటీ, మండల విస్తృతస్థాయి సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. పర్వతగిరి మండలాన్ని అన్ని రంగాల్లో నేను అభివృద్ధి పనులు చేస్తే పేరు వాళ్ళు చెప్పుకునేదని, నిధులు నేనుతెస్తే కమిషన్లు వాళ్ళు తీసుకునేదని అన్నారు. పర్వతగిరి ప్రజల గౌరవం పెంచే విధంగా పని చేశానని ఎన్నడూ తల దించుకునే పని చేయలేదన్నారు.అలాగే పర్వతగిరి పెద్ద చెరువును రిజర్వాయర్ చేశానన్నారు. నేను చదువుకున్న బడిని మాడల్ స్కూల్‌గా మార్చి ఇచ్చానని చెప్పారు. అదేవిధంగా పర్వతగిరి గ్రామానికి నాలుగు వైపులా బిటి రోడ్లు ఏర్పాటు చేశానని, ఎర్రబెల్లి దయాకర్ రావు, అరూరి రమేష్‌లు పదేళ్లలో ఏం చేశారని ప్రశ్నించారు. అరూరి రమేష్ మండలానికి ఒక గెస్ట్ హౌస్ కట్టుకొని భూదందాలు చేశాడని మళ్ళీ ఇప్పుడు ఓట్లు అడగడానికి ఎలా వస్తున్నాడని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కడియం కావ్యను భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు.

మండలాన్ని దత్తత తీసుకుంటా : డాక్టర్ కావ్య

నా మండలం, నా ఊరు పర్వతగిరి. ఎంపీగా ఆశీర్వదిస్తే పర్వతగిరి మండలాన్ని దత్తత తీసుకుంటానని చెప్పారు. అలాగే మండలాన్ని అన్ని రంగాలలో అభివద్ధి చేస్తానని చెప్పారు. మీకు అన్ని వేళలా అందుబాటులో ఉంటూ మీ కష్టసుఖలలో పాలు పంచుకుంటానన్నారు.మే 13న జరిగే ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ చేతి గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు.

కావ్య గెలుపుకు కృషి చేయాలి : ఎమ్మెల్యే

పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి గెలుపు కోసం కొత్త, పాత అనే బేషజాలు లేకుండా అందరూ కలిసి కట్టుగా పని చేయాలని వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్.నాగరాజు కోరారు. పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపే లక్ష్యంగా కృషి చేయాలని కోరారు. అలాగే మ్యానిఫెస్టో లోని 5న్యాయ, 25 గ్యారంటీలను ప్రజల్లోకి బలంగా తీసుకువెళ్ళాలని చెప్పారు. దళితులు, మైనారిటీ ఓట్లను మనకు అనుకూలంగా మలచుకోవాలన్నారు. అనంతరం పర్వతగిరి మండల పరిధిలోని బిఆర్ఎస్, బీజేపీ పార్టీలకు చెందిన సుమారు 100 మందిని కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

ఈ సమావేశంలో డీసీసీ అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ, ఎంపీ పసునూరి దయాకర్, డీసీసీబీ చైర్మన్ మార్నేని రవీందర్ రావు, వర్ధన్నపేట నియోజకవర్గ కోఆర్డినేటర్ కుందూరు వెంకట్ రెడ్డి, నియోజకవర్గ అధికార ప్రతినిధి నిమ్మాని శేఖర్ రావు, జిల్లా ఉపాధ్యక్షుడు పిన్నిటి అనిల్ రావు, జెడ్పీటీసీ సింగులాల్,ఎంపిటిసి మహేంద్ర, మండల ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

చోరీలకు పాల్పడుతున్న వ్యక్తి అరెస్టు

నవతెలంగాణ-వరంగల్

చోరీలకు పాల్పడుతున్న వ్యక్తిని అరెస్టు చేసి కోర్టుకు తరలించినట్లు మిల్స్ కాలనీ పోలీస్ స్టేషన్ సిఐ పీ.మల్లయ్య తెలిపారు. గురువారం ఏ ర్పాటు చేసిన సమావేశంలో సీఐ మాట్లాడుతూ సిద్దిపేట జిల్లా మిరు దొడ్డి మండలం దర్మారంనకు చెందిన చెప్యాల నరసింహ అలియాస్ రాజు (26) నర్సంపేటలో ఉంటూ పలు ప్రాంతాల్లో చోరీలకు పాల్పుతున్నాడన్నారు. ఏప్రిల్ 17న వరంగల్-నర్సంపేట రోడ్డు పక్కన గోపి రెడీ మిక్స్ కంపెనీ ఎదురుగా రోడ్డు పక్కన పార్కు చేసి ఉన్న టీఎస్ 03ఈటీ2425 నెంబర్ గల గ్లామర్ బైక్ దొంగతనం చేశారని, 22న ఇల్లెందులోని ఒక ఇంటి వెను కాల పార్క్ చేసిన టీఎస్ 03ఈజీ 7287 నెంబర్ గల హీరో స్పెండర్ ప్రో మోటార్ సైకిల్ చోరీకి పాల్పడ్డారని, రెండు మోటార్ సైకిళ్లను స్వాధీనం పరుచుకొని కోర్టులో హాజరుపరిచినట్లు తెలిపారు.

బస్తీ బడి పిల్లలకు ఫ్యాన్, కూలర్ బహుకరణ

నవతెలంగాణ-హన్మకొండ

పేద విద్యార్థులు చదువుకునే బస్తిబడి పిల్లలకు తన వంతు సహాయంగా తన పుట్టిన రోజు సందర్భంగా పులిహెూర, పండ్లు ఇవ్వడమే కాకుండా రెండు ఫ్యాన్లు ఒక కూలర్ బహుమతిగా ఇచ్చాడు హనుమకొండ కు చెందిన సాయి మనో త్రిజల్. ప్రేరణ ఫౌండేషన్ చైర్మన్ పెండ్లి ఉపేందర్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం హనుమకొండ కు చెందిన శ్రీధర్ కుమార్ యాక్సిస్ బ్యాంక్ మేనేజర్ గా పనిచేస్తున్నాడు గురువారం అతని కుమారుడు సాయి మనో త్రిజల్ పుట్టినరోజు సందర్భంగా న్యూ శాయంపేట పరిధిలోని సూర్జిత్ నగర్ బస్తి బడి పాఠశాల చదువుకుంటున్న సుమారు 50 మంది పేద విద్యార్థులకు పులిహోర, పండ్లు, మిఠాయిలు పంపిణీ చేశారు. అనంతరం వారు ఎండాకాలం చాలా



ఇబ్బందులు పడుతున్నారని గ్రహించి వారికి సుమారు పదివేల రూపాయల విలువ గల రెండు ఫ్యాన్ లు మరియు కూలర్ బహుకరించారు. ఈ సందర్భంగా ఉపేందర్ రెడ్డి మాట్లాడుతూ నగరంలో దాతలు, స్వచ్ఛంద సంస్థలు తమ పుట్టినరోజు లేదా పెళ్లి రోజు సందర్భంగా ప్రేరణ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న బస్తీ బడి పిల్లలకు తమ వంతు సహాయం చేయాలని కోరారు. పేద పిల్లలకు ఇంతటి సహాయం చేసిన శ్రీధర్ రావుకు అతని కుమారునికి కతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు ఆర్తి సంపత్ కుమార్ తమటం మనోహర్ స్వామి పాల్గొన్నారు.



రెడ్డి సంఘానికి పెద్దపీట వేస్తున్న సీఎం

ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో ప్రతీ సామాజిక వర్గానికి సమన్యాయం చేస్తుందని ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం రెడ్డి కార్పొరేషన్ ఏర్పాటు చేస్తూ నిర్ణయం తీసుకోవడం ఇందుకు నిదర్శనమని ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి అన్నారు. రాష్ట్ర రెడ్డి సంఘం ఆధ్వర్యంలో ఎర్రగట్టుగుట్ట సమీపంలోని కేఎల్ఎన్ కన్వెన్షన్ హాల్లో ఏర్పాటు చేసిన రెడ్ల కృతజ్ఞత సభకు హన్మకొండ జిల్లా అధ్యక్షులు అర్జుల కిషన్ రెడ్డి అధ్యక్షత వహించగా ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి హాజరై మాట్లాడుతూ రెడ్డి అంటే కులం కాదని గుణం అన్నారు. గత ప్రభుత్వం రెడ్డి కార్పొరేషన్ ఏర్పాటు చేస్తున్నామని మాట ఇచ్చి విస్మరించిందని కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే రెడ్డి కార్పొరేషన్ ఏర్పాటు చేస్తూ నిర్ణయం ప్రకటించిందని తెలిపారు. సీఎం రేవంత్ రెడ్డికి మంత్రి మండలి సభ్యులకు ఈ సందర్భంగా వారు కృతజ్ఞతలు తెలియజేశారు. పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి మాట్లాడుతూ ఎన్నో ఏళ్లుగా రెడ్డి కార్పొరేషన్ ఏర్పాటు కోసం రెడ్డి సామాజిక వర్గ నేతలు చేసిన పోరాటం ఎట్టకేలకు ఫలించిందన్నారు. స్టేషన్ ఘన్పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి మాట్లాడుతూ రెడ్లు లేనిదే రాజకీయం లేదని రెడ్ల లో రాజకీయ చైతన్యం అధికంగా ఉంటుందని అన్నారు. తన కుమార్తె కడియం కావ్య వరంగల్ పార్లమెంట్ నుండి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా బరిలో నిలిచిందని రెడ్డి సోదరులు కడియం కావ్యను ఆశీర్వదించాలని రెడ్డి కులస్తులను అభ్యర్థించారు. మరో ఆత్మీయ అతిథి తెలంగాణ రాష్ట్ర రెడ్డి సంఘం రాష్ట్ర అధ్యక్షులు గోపు జైపాల్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అధికారంలోకి రాగానే రెడ్డి కార్పొరేషన్ ఏర్పాటు చేస్తూ నిర్ణయం తీసుకుందని సీఎం రేవంత్ రెడ్డి కి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర రెడ్డి సంక్షేమ సంఘం నాయకులు నవల్ల సత్యనారాయణ రెడ్డి, రాజిరెడ్డి రావుల నరసింహారెడ్డి నల్ల రాజిరెడ్డి చందుపట్ల నరసింహారెడ్డి, గొట్టిముక్కుల ప్రభాకర్ రెడ్డి, వీసం సురేందర్ రెడ్డి, మాడుగుల పాపిరెడ్డి,కూర సురేందర్ రెడ్డి ,బిల్లా రాజిరెడ్డి, పింగిలి దేవేందర్ రెడ్డి జోగి రెడ్డి కట్ట మనోజ్ రెడ్డి, ముద్దసాని వెంకట్ రెడ్డి, ముదిగంటి వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ ను గెలిపించండి, రాజ్యాంగాన్ని రక్షిస్తుంది

నవతెలంగాణ-హనుమకొండ



పార్లమెంటు ఎన్నికల్లో బిజెపి పార్టీని ఓడించి,భారత రాజ్యాంగంలో రిజర్వేషన్లను కాపాడుకుందామని నిరుద్యోగ జేఏసి చైర్మన్ కోటూరి మానవతరాయ్ పిలుపునిచ్చారు. గురువారం ఉదయం హనుమకొండ ప్రెస్ క్లబ్ లో జరిగిన తెలంగాణ నిరుద్యోగ జేఏసి, కాకతీయ యూనివర్సిటీ జేఏసి, ఓయూ జేఏసి సంయుక్తంగా జరిగిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఏడాదికి రెండు కోట్ల ఉద్యోగాలు భర్తీ చేస్తానని భర్తీ చేయకుండా నిరుద్యోగులను మోసం చేసిన ప్రధాని మోడీ,బిజెపిలను ఓడించి తీరుతామని హెచ్చరించారు. కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థలలో ఖాళీగా ఉన్న సుమారు 30 లక్షల ఉద్యోగాలు భర్తీ చేయకుండా నిరుద్యోగ సమస్యను పెంచి పోషిస్తున్న బిజెపి పార్టీకి ఓటమి తప్పదు అన్నారు. పార్లమెంట్ అభ్యర్థి కడియం కావ్యను భారీ మెజారిటీతో గెలిపించాలని అన్నారు. ఈ సమావేశంలో డాక్టర్ మేడారపు సుధాకర్, అంగోత్ వినోద్ నాయక్, తాళ్లపల్లి సరేష్, భూక్యా రమేష్ నాయక్, మహ్మద్ మహబూబ్ పాషా,మాలోతు వెంకన్న గుండేటి సుమన్, సంపత్,బానోత్ సునీల్ నాయక్, తిరుపతి నాయక్, అజ్మీరా వెంకట్, సోమరాజు, నాగరాజు,రాజు, అరుణ్, కోడం సాయిరాం, రవిరాథోడ్, ప్రశాంత్, శ్రీనివాస్,అఖిల్,ఎండీ అజీజ్, ఎండీ కరీమ్, రాందాస్, నవీన్ మరియు తదితరులు పాల్గొన్నారు.

ఉపాధి హామీ కూలీలకు మజ్జిగ పంపిణీ

నవతెలంగాణ-నడికూడ



వరంగల్ పార్లమెంట్ ఇంచార్జి, ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి నాయకత్వంలో నడికూడ మండలం నర్సక్కపల్లి గ్రామంలో గ్రామ ఎంపీటీసీ బుర్ర దీపా-దేవేందర్ గౌడ్ కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి గురువారం ఉదయం వరంగల్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి డాక్టర్ కడియం కావ్య ఎన్నికల ప్రచారం అనంతరం 150 మంది ఉపాధి హామీ కూలీలకు మజ్జిగ ప్యాకెట్ లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షులు బుర్ర దేవేందర్ గౌడ్, కోడెపాక ఐలయ్య, కోడెపాక ప్రశాంత్, కోడెపాక ప్రమోద్ అమరేందర్, శ్రీనాథ్, బుర్ర సురేందర్, ముంజ విజేందర్, తలగంప్ప రవి, కేషిరెడ్డి రమణారెడ్డి, కిన్నెరా మల్లేష్ తదితరులు పాల్గొన్నారు. మండల కేంద్రంలో ఉపాధి హామీ కూలీలకు నాగుర్ల యువసేన నాయకుడు, స్థానిక ఆర్ఎంపి లోకటి నగేష్ ఉపాధి కూలీలకు మజ్జిగ ప్యాకెట్లు పంపిణీ చేయగా కూలీలు నగేష్ ను అభినందించారు.


హోమియోపతి కళాశాల ఏర్పాటు చేయాలి

నవతెలంగాణ-హన్మకొండ

జిల్లా కేంద్రంలో ప్రభుత్వ హోమియోపతి కళాశాల ఏర్పాటు చేయాలని ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర కార్య దర్శి పుట్ట లక్ష్మణ్ డిమాండ్ చేశారు. గురువారం ఏఐఎస్ఎఫ్ హన్మకొండ జిల్లా సమితి ఆధ్వర్యంలో హనుమకొండ బాలసముద్రంలోని ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యాలయంలో జిల్లా కార్యదర్శి భాషబోయిన సంతోష్ అధ్యక్షతన సమావేశానికి ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి పుట్ట లక్ష్మణ్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు.ఈ సమావేశంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు వేల్పుల చరణ్, సహాయ కార్యదర్శి రవితేజ, సభ్యులు పవన్ వినయ్ పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరూ ఓటు హక్కు వినియోగించుకోవాలి

నవతెలంగాణ-హన్మకొండ



రాబోయే పార్లమెంటు ఎన్నికల్లో ఓటు ఉన్న ప్రతి ఒక్కరు తమ ఓటు హక్కును విధిగా వినియోగించుకోవాలని మెప్మా ప్రాజెక్టు అధికారి భద్ర నాయక్ పిలుపునిచ్చారు. గురువారం ఓటు హక్కు ప్రాముఖ్యతను వివరిస్తూ ప్రజల్లో అవగాహన పెంపొందించేందుకు వీలుగా ఓటరు అవగాహన స్వీప్ కార్యక్రమాలు నిర్వహించడం జరరగుతుందని మెప్మా ప్రాజెక్టు అధికారి బద్రు పేర్కొన్నారు. ఓటరు అవగాహన కార్యక్రమంలో భాగంగా గురువారం నగరంలో అడ్వకేట్స్ కాలనీ సిరి ఆపార్ట్‌మెంట్‌లో ఓటు హక్కు వినియోగం, ప్రాముఖ్యతపై అవగాహన కల్పించి మహిళలతో ప్రతిజ్ఞ చేయించారు. ర్యాలీగా ఇంటింటి ప్రచారం నిర్వహించి ఓటర్లను చ్కెతన్యపరిచారు. ఈ కార్యక్రమంలో మెప్మా డి.ఎంసీ, ఏడి.ఎంసీ, సీఓలు తదితరులు పాల్గొన్నారు.

పోలీసులను బ్లాక్ మేయిల్ చేసేందుకు సూసైడ్ హైడ్రామా..!

రెండు రోజులుగా బాధితుడి కోసం పోలీసుల గాలింపు
చాకచక్యంగా లోకేషన్ గుర్తింపు.. సూసైడ్ నోట్‌కు తెర..
హైదరాబాద్ నుంచి హసన్‌పర్తికి తరలింపు
కుటుంబ సభ్యులకు అప్పగింత
పోలీసు స్టేషన్‌లో సైతం తప్పని బ్లాక్ మెయిలింగ్
సీఐ, ఎస్సైలను సస్పెండ్ చేసేదాకా నిద్రపోనని శపథం
సీపీకి ఫిర్యాదు చేస్తానని స్టేషన్‌లోనే దౌర్జన్యం

నవతెలంగాణ-హసన్‌పర్తి

అప్పు డబ్బులు ఇప్పించాలని పదేపదే డయల్ 100కు ఫోన్ చేసి ఎమర్జెన్సీ సర్వీసును దుర్వినియోగం చేస్తూ తన తెలివితేటలతో పోలీసు విధులకు ఆటంకం కలిగిస్తున్న వంగపహాడ్‌కు చెందిన శ్యాంరావు ప్రశాంత్‌పై హసన్‌పర్తి ఇన్‌స్పెక్టర్ జువ్వారి సురేష్ కేసు నమోదు చేసి తహశీల్దారు ముందు బైండోవర్ చేసిన విషయం నవతెలంగాణ దినపత్రికలో ఈ నెల 30వ తేదీన ప్రచురితమైంది. దీంతో వంగపహాడ్‌కు చెందిన శ్యాంరావు ప్రశాంత్ తనను పోలీసులు వేధించడం వల్లే చనిపోతున్నట్లు సూసైడ్ నోట్ రాసి ఇంట్లో పెట్టి అదే రోజు కనిపించకుండా పోయినట్లు శ్యాంరావు ప్రశాంత్ కుటుంబ సభ్యులు నగర పోలీసు కమిషనర్ అంబర్‌కిషోర్‌ఝూను కలిసి ఫిర్యాదు చేశారు. అంతేకాకుండా తన భర్త శ్యాంరావు ప్రశాంత్ సూసైడ్‌కు ఇన్‌స్పెక్టర్ జువ్వారి సురేష్, ఎస్సై ముత్తేని సురేష్‌లే కారణమంటూ సీపీకి ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొంది. శ్యాంరావు ప్రశాంత్ ఆచూకి కోసం గాలింపు చర్యలు చేపట్టి వారి కుటుంబ సభ్యులకు అప్పగించాలని సీపీ హసన్‌పర్తి ఇన్‌స్పెక్టర్‌ను ఆదేశించారు. దీంతో ఇన్‌స్పెక్టర్ సురేష్ తన పోలీసు సిబ్బందిని పురమాయించి ప్రశాంత్ ఆచూకి కోసం రెండు రోజులుగా గాలింపు చర్యలు చేపట్టి ఎట్టకేలకు చాకచక్యంగా హైదరాబాద్‌లో గుర్తించారు. హైదరాబాద్‌లో ఉన్న ప్రశాంత్‌ను గురువారం హసన్‌పర్తి పోలీసు స్టేషన్‌కు తీసుకువచ్చి కుటుంబ సభ్యులకు అప్పగించారు. ఇంతటితో కథ సుఖాంతం అయ్యిందనుకునే లోపే ప్రశాంత్ తన కుటుంబ సభ్యుల ముందే పోలీసు స్టేషన్‌లో నానా బీబత్సం సృష్టించాడు. ఇన్‌స్పెక్టర్, ఎస్సైని సస్పెండ్ చేసే దాకా నిద్రపోనని శపథం చేయడమే కాకుండా అక్కడకు కవరేజ్ కోసం వచ్చిన పత్రికా విలేఖరిని సైతం బ్లాక్ మేయిల్ చేసేందుకు సిద్ధపడ్డాడు. పోలీసు స్టేషన్‌లో ఉన్న వారందరిని సీపీ ఆఫీసుకు పిలిపించి అంతు చూస్తానని సవాల్ విసరడం అక్కడి వారిని విస్మయానికి గురిచేసింది. పోలీసులు ఎంత సముదాయించినా వినకుండా స్టేషన్‌లోనే నానాబీబత్సం సృష్టించాడు. పరిస్థితి విషమించడంతో ఇన్‌స్పెక్టర్ సురేష్ నచ్చజెప్పే ప్రయత్నం చేసినప్పటికి వినకపోవడంతో ప్రశాంత్ కుటుంబ సభ్యులను పిలిపించుకొని అతని భార్యతో తన భర్తను అప్పగించినట్లు వ్రాతపూర్వకంగా వ్రాయించుకొని వదిలివేసారు. అసలు ఏం జరిగిందంటే...

వంగపహాడ్ గ్రామంలో ఓ కేసు విషయంలో శ్యాంరావు ప్రశాంత్ కుల పెద్దలతో కలిసి కోర్టులో రాజీపడేందుకు రూ.15 లక్షలు ఒప్పందం కుదుర్చుకున్నట్లు తెలిసింది. ఈ విషయంలో ప్రశాంత్‌కు రూ.12 లక్షలు ఒప్పందం ప్రకారం ముట్టజెప్పారు. మిగిలిన రూ.3 లక్షలు కోర్టులో రాజీ కుదిరిన తరువాత ఇచ్చేలా ఒప్పుకున్నట్లు తెలిసింది. ఈ రూ.3 లక్షల విషయంలో కుల పెద్దలు ప్రశాంత్ తండ్రి పేరున రూ.1.50 లక్షలు ప్రామిసరీ నోటు రాసి ఇచ్చారు. ఈ విషయంలో కుల పెద్దను బెదిరింపులకు పాల్పడుతూ పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు కూడా చేశారు. అయితే సివిల్ మ్యాటర్ కావడంతో పోలీసులు జోక్యం చేసుకోలేదు. దీంతో ఎలాగైనా పోలీసులను అడ్డుపెట్టుకొని తనకు రావాల్సిన డబ్బులను రాబట్టుకోవాలన్న ఉద్దేశ్యంతోనే డయల్ 100కు ఫోన్ చేస్తూ పోలీసు విధులకు ఆటంకం కలిగిస్తూ పర్సనల్‌గా ఇన్‌స్పెక్టర్, ఎస్సైలతో పాటు పోలీసు సిబ్బందిని వేదింపులకు గురిచేసేవాడు. దీంతో విసుగు చేసంది పోలీసులు శ్యాంరావు ప్రశాంత్‌పై కేసు నమోదు చేసుకొని తహశీల్దారు ముందు బైండోవర్ చేశారు. అయితే బాదితుడు గతంలో కూడా పోలీసులను అడ్డం పెట్టుకొని ఎంతో మంది బాదితులను వేదింపులకు



గురిచేసినట్లు బాదితులు ఆరోపిస్తున్నారు. ఈ విషయంపై వరంగల్ నగర పోలీసు కమిషనర్ విచారణ చేస్తే బ్లాక్ మేయిలింగ్‌కు గురైన బాదితుల వివరాలు వెలుగులోకి వచ్చే అవకాశం ఉన్నట్లు సమాచారం.

ఉన్నతాధికారుల పేరు చెప్పి బ్లాక్ మేయిలింగ్

తన వ్యవహారం బట్టబయలు అవుతుందనే అనుమానం వచ్చిన సదరు నిందితుడు ఉన్నతాధికారులకు మీపై ఫిర్యాదు చేస్తానని అవసరమైతే సస్పెండ్ చేయిస్తానని బెదిరింపులకు పాల్పడుతూ తన వ్యవహారాన్ని చక్కబెట్టుకుంటాడనే ఆరోపణలున్నాయి. గతంలో పనిచేసిన పోలీసు సిబ్బందిని సైతం తన పనులు చక్కబెట్టుకునేందుకు ఉపయోగించుకొని అవసరం తీరిపోయాకా బ్లాక్‌మేయిల్‌కు పాల్పడుతూ కాలం వెల్లదీసుకునేవాడన్న విమర్శలున్నాయి. తనకు వైద్యం చేసిన డాక్టర్‌తో పాటు గ్రామంలో పలుకుబడి ఉన్న వారిని సైతం తన తెలివితేటలతో బ్లాక్ మేయిల్ చేస్తూ తన పనులు చక్కబెట్టుకునేవాడనే పేరు కూడా ఉంది. తన తెలివితేటలతో బలహీనతలను ఆసరా చేసుకొని వేదింపులకు పాల్పడడమే కాకుండా సొమ్ము చేసుకుంటూ బాదితులను ఇబ్బందులకు గురి చేస్తున్న నిందితుడిపై చట్టపరమైన చర్యలు తీసుకొని ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చూడాలని గ్రామస్తులు పోలీసులను వేడుకుంటున్నారు.

అక్రమ కేసులను న్యాయబద్ధంగా ఎదుర్కొంటాం

నవతెలంగాణ-హనుమకొండ

అక్రమ కేసులను న్యాయబద్ధంగా ఎదుర్కొంటామని, పార్టీని కాపాడుకోవడంలో లీగల్ టీం తోడ్పాటునందిస్తుందని బీఆర్ఎస్ పార్టీ లీగల్ సెల్ కమిటీ రాష్ట్ర అధ్యక్షులు సోమా భరత్ కుమార్ అన్నారు. బాలసముద్రంలోని బీఆర్ఎస్ పార్టీ హనుమకొండ జిల్లా కార్యాలయంలో లీగల్ సెల్ సమావేశం మాజీ చీఫ్ విప్, బీఆర్ఎస్ పార్టీ హనుమకొండ జిల్లా అధ్యక్షులు దాస్యం వినయ్ భాస్కర్ ఆధ్వర్యంలో అడ్వకేట్ జనార్ధన్ గౌడ్ అధ్యక్షతన గురువారం రోజున ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి బీఆర్ఎస్ పార్టీ లీగల్ సెల్ కమిటీ రాష్ట్ర అధ్యక్షులు సోమా భరత్ కుమార్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ కోసం కొట్లాడిన అనేక సంఘాల్లో లాయర్ల జేఏసీ అగ్రస్థానంలో ఉందని అన్నారు. ఉద్యమ సమయంలో ఉద్యమకారులకు కేసులు, జైలు శిక్షలుపడితే లాయర్లు స్వంత ఖర్చుతో బెయిల్ ఇప్పించిన విషయాన్ని గుర్తు చేశారు. బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు దాస్యం వినయ్ భాస్కర్ మాట్లాడుతూ బీఆర్ఎస్ పార్టీ హనుమకొండ, వరంగల్ జిల్లాల లీగల్ సెల్ నూతన కమిటీ ఏర్పాటు అభినందనీయమని అన్నారు. పార్టీకి అనుబంధంగా ఏళ్లగా సేవ చేసిన న్యాయవాదులకు రానున్న రోజుల్లో సముచిత స్థానం కల్పించేందుకు



కృషి చేస్తానని అన్నారు. పార్టీ కష్టకాలంలో అండగా ఉండేందుకు స్వచ్ఛందంగా ముందుకు వచ్చిన న్యాయవాదులకు కృతజ్ఞతలు తెలిపారు.

అనంతరం బీఆర్ఎస్ పార్టీ హనుమకొండ, వరంగల్ జిల్లాల లీగల్ సెల్ నూతన కమిటీలను ప్రకటించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ వరంగల్ పార్లమెంట్ అభ్యర్థి డా. సుధీర్ కుమార్, కుడా మాజీ చైర్మన్లు సంగంరెడ్డి సుందర్ రాజ్ యాదవ్, మర్రి యాదవ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

కడియం కావ్యను భారీ మెజార్టీతో గెలిపించాలి

వికలాంగుల కార్పొరేషన్ చైర్మన్ ముత్తినేని వీరయ్య

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

గురువారంవరంగల్ పార్లమెంట్ లో కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి కడియం కావ్య ను గెలిపించాలని జిల్లా కేంద్రం లో వికలాంగులు, వితంతువులు, వద్దులు, ఒంటరి మహిళలు, కల్లు గీత, చేనేత కార్మికులు వికలాంగులఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ విజయ సంకల్ప యాత్ర పార్లమెంట్ కి వచ్చిన నేపథ్యం లో జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయం లో విలేఖర్లతో మాట్లాడిన తర్వాత కాంగ్రెస్ పార్టీ జిల్లా కాంగ్రెస్ వికలాంగుల విభాగము ఆధ్వర్యంలో వికలాంగుల మోటరైజ్డ్ వాహనాలతో భారీ ర్యాలీ తీశారు. వీరయ్య మాట్లాడుతూ వికలాంగులు , వితంతువులు, వద్దులు, ఒంటరి మహిళలు ఫించన్ దారులు అందరికీ నేనెప్పుడూ కుటుంబ సభ్యుడు లాగా, తోబుట్టువు లాగా ఉంటాను ఏ సమస్య వచ్చిన, ఏ అవసరము ఉన్నా నేను అండగా ఉంటాను వికలాంగుల కి , వితంతువు లకీ, వద్దులకు, కళ్ళు గీత కార్మికుల కి మొదట పెన్షన్ ఇచ్చింది కాంగ్రెస్ పార్టీ అని వికలాంగులకు ప్రభుత్వ హెూం హాస్టల్ లు, విద్య లో, ఉద్యోగం లో రిజర్వేషన్ల ను ఇచ్చింది కాంగ్రెస్ అని,వికలాంగులకు , ఆసరా లేని వద్దులకు, వితంతువుల కి



ఇండ్లలో రిజర్వేషన్ ఇచ్చింది వికలాంగుల, వయో వద్దుల సంక్షేమ శాఖ ఏర్పాటు చేసింది కాంగ్రెస్ అని,కార్పొరేషన్ ఏర్పాటు చేసింది. కాంగ్రెస్ అని,వికలాంగులకు , వితంతువులకి, వద్దులకు 35 కేజీల బియ్యం అంత్యోదయ కార్డు ఇచ్చింది కాంగ్రెస్ అని, ఉపాధి హామీ పథకాన్ని తెచ్చింది కాంగ్రెస్ అన్నీ ఇలా ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశ పెట్టీ అమలు చేసిన కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి కడియం కావ్య పారిమెడితో గెలిపించాలన్నారు.

ఉపాధి కూలీ కుటుంబాలకు ఎక్స్‌గ్రేషియా చెల్లించాలి

నవతెలంగాణ-హన్మకొండ

ఉపాధి హామీ పనులకు వెళ్తున్న కూలీలకు పని ప్రదేశాలలో ఎండ వేడిమిని తట్టుకోవడానికి టెంట్లు,మంచినీరు మొదలైన కనీస ప్రాథమిక సౌకర్యాలు కల్పించడంలో ప్రభుత్వం విఫల మైనందున తీవ్రమైన ఎండలకు ఉష్ణోగ్రతలు పెరిగి వడదెబ్బలకు గురై కూలీలు ప్రాణాలు కోల్పోతున్నారని భారతీయ ఖేత్ మజ్దూర్ యూనియన్ జాతీయ కార్యవర్గ సభ్యులు తాటిపాముల వెంకట్రాములు ఆవేదన వ్యక్తం చేశారు. హన్మకొండ జిల్లా ఎల్కతుర్తి మండలం చింతలపల్లి గ్రామంలో ఉపాధి కూలీ పనికి వెళ్లిన ఫకీరు మహమ్మద్ ఎండ తీవ్రతకు వడదెబ్బకు గురై అపస్మారక స్థితిలో వరంగల్ ఎంజీఎం ఆసుపత్రికి తీసుకెళ్లగా మతిచెందడంతో ఆయన భార్య ముగ్గురుకుమార్తెలు ఇద్దరుకుమారులు అనాధలుగా మారారని ఆ నిరుపేద కుటుంబానికి పెద్దదిక్కు లేకుండాపోయిందన్నారు.ఇలాంటిమరణాలు రాష్ట్రవ్యాప్తంగా అనేకం జరుగుతున్నాయని ఇప్పటికే ఎంతోమంది కూలీలు తమ ప్రాణాలను కోల్పోయారన్నారు. ఉపాధి హామీ చట్టాన్ని సక్రమంగా అము పరచడంలో పాలకులు నిర్లక్ష్యం చేస్తూ పథకాన్ని నిర్వీర్యం చేస్తున్నారన్నారు. ఎండకు భయపడి పనికి పోకపోతే కుటుంబం గడవని దౌర్భాగ్య పరిస్థితి వెళ్తే అక్కడ కనీస సౌకర్యాలు లేని పరిస్థితి దాపురించిందని ,రోజుకు రూ 300కూలీ ఇస్తామని కేంద్రం ప్రకటించిందని కాని కనీసంరూ.150 కూడా రావడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు. కూలీల జీవితాలతో చెలగాటమాడటం మానుకొని ఇప్పటికైనా కనీస సౌకర్యాలు కల్పించాలని,పెరిగిన ధరలకు అనుగుణ్యంగా కనీసం రూ.600 కూలీ ఇవ్వాలన్నారు.వడదెబ్బలకు,ప్రమాదవశాత్తు మరణించిన కూలీల కుటుంబాల వారికి రూ. 25 లక్షలు ఎక్స్గేసియో చెల్లించి బాధత కుటుంబాలను అన్ని విధాల ఆదుకోవాలని వెంకట్రాములు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

ఓటు హక్కును వినియోగించుకోవాలి

నవతెలంగాణ-శాయంపేట

ఈనెల 13న జరిగే పార్లమెంటు ఎన్నికలలో ప్రతి ఒక్క ఓటరు తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని పంచాయతీ కార్యదర్శి మడికొండ రత్నాకర్ అన్నారు. శాయంపేట బస్టాండ్ కూడలిలో బిఎల్ఓ లతో కలిసి గురువారం స్వీప్ అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా రత్నాకర్ మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో ప్రతి ఓటు అమూల్యమైనదని, ఓటు ద్వారా ప్రజలకు సేవ చేసే నాయకులను ఎన్నుకోవచ్చని సూచించారు. ఏలాంటి ప్రలోభాలకు తలోగ్గకుండా స్వేచ్ఛగా ఓటు హక్కు వినియోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ సిబ్బంది, బిఎల్వోలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

దామెర : ఎలక్షన్ కమిషన్ ఆదేశాల మేరకు గురువారము దామెర మండల కేంద్రంలో మండల పంచాయతీ అధికారి కె.వి.రంగాచారి ఆధ్వర్యంలో ఎస్ వి ఈ ఈ పి కార్యక్రమంలో భాగంగా ఓటు హక్కు కలిగి ఉన్న ప్రతి ఒక్కరూ వచ్చే లోకసభ ఎన్నికల్లో తప్పకుండా ఓటు హక్కును వినియోగించుకోవాలని ప్రజలకు అవగాహన కల్పిస్తూ ర్యాలీ చేపట్టడం జరిగినది. అనంతరం ప్రతిజ్ఞ చేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో పంచాయితీ కార్యదర్శి మనోహర్, కారోబార్ బొబ్బిలి, అంగన్వాడీ టీచర్లు, మహిళా సంఘాలు వివోఏలు, ఆశా కార్యకర్తలు, గ్రామ పంచాయతీ సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు.



వెలిశాల గెలుపు ఖాయం : పొన్నం

నవతెలంగాణ-ఎల్కతుర్తి

కరీంనగర్ కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి వెలిశాల రాజేందర్ రావు గెలుపు ఖాయమని బీసీ సంక్షేమ శాఖ మంత్రి, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ అన్నారు. గురువారం మాజీ పార్టీ మండల అధ్యక్షులు సుక్కినే సంతాజి ,ఇంట్లో కార్యకర్తలతో మాట్లాడారు. ఆయన మాట్లాడుతూ, హుస్నాబాద్ నియోజకవర్గంలోనే , ఎల్కతుర్తి మండలం అత్యధిక మెజార్టీ ఇవ్వాలని, సూచించారు. 39 బూతులలో ప్రతి కార్యకర్త కష్టపడి మెజార్టీ చూపించాలన్నారు. ఆయన వెంట మండల పార్టీ అధ్యక్షుడు ఇంద్రసేనారెడ్డి, సీనియర్ నాయకులు బొమ్మనపల్లి అశోక్ రెడ్డి, డాక్టర్ రమేష్, ముప్పు మహేందర్, గోలి రాజేశ్వరరావు, కడారి రాజేందర్, తదితరులు ఉన్నారు.

పోలింగ్ కేంద్రాలను తనిఖీ చేసిన ఏసీపీ

నవతెలంగాణ-నడికూడ



రానున్న పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో హనుమకొండ జిల్లా నడికూడ మండలంలోని సమస్యాత్మక గ్రామాలు వరికోల్, పులిగిల్ల, నడికూడ గ్రామాల ఎన్నికల పోలింగ్ కేంద్రాలను పరకాల ఏసీపి కిషోర్ కుమార్ గురువారం తనిఖీ చేశారు. రాబోయే ఎన్నికలలో ఎటువంటి అసౌకర్యాలు లేకుండా ఉండేందుకు కావలసిన చర్యలను చేపట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సీఐ రవిరాజ్, ఎస్ఐ రమేష్, కార్యదర్శి సందీప్, బిఎల్వోలు అనిత, సంపూర్ణ, కళావతి పాల్గొన్నారు.

విద్యుత్ ప్రమాదాలపై అప్రమత్తంగా ఉండాలి

నవతెలంగాణ-నడికూడ



విద్యుత్ ప్రమాదాలు జరుగకుండా సిబ్బంది అప్రమత్తంగా వ్యవహరించాలని నడికూడ విద్యుత్ ఏఈ విశ్వ ప్రసాద్ సూచించారు. విద్యుత్ భద్రతా వారోత్సవాల్లో భాగంగా మండల కేంద్రం లో గురువారం గ్రామస్తులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెగిన విద్యుత్ తీగలను, వర్షంలో కరెంటు స్తంభాలను తాకవద్దని అన్నారు. అనుమతిలేని వ్యక్తులు డీటీఆర్(ట్రాన్స్ ఫార్మర్) ఫ్యూజులు వేసే ప్రయత్నం చేయవద్దని, విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడితే సిబ్బందికి సమాచారం ఇవ్వాలని అన్నారు. సెల్ఫోన్ చార్జింగ్ పెట్టి ఫోన్ మాట్లాడొద్దని, కరెంటు లైన్ల కింద ఇళ్లు, పందిళ్లు, జెండా గద్దెలు నిర్మించవద్దని పేర్కొన్నారు. అనంతరం వాల్ పోస్టర్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఏఈ విశ్వ ప్రసాద్, లైన్ఇన్స్పెక్టర్లు సదానందం, మల్లయ్య, లైన్మెన్లు బిక్షపతి, సత్యనారాయణ, అలాగే అన్ మ్యాన్డ్ వర్కర్లు పాల్గొన్నారు.

నేడు ఆర్ట్స్ కళాశాలలో ఓటర్ అవగాహన కార్యక్రమం

నవతెలంగాణ-సుబేదారి

హనుమకొండ సుబేదారిలోని కాకతీయ విశ్వవిద్యాలయం ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల ఎన్.ఎస్.ఎస్ విభాగం, వరంగల్, హనుమకొండ కాన్సెన్సీ జిల్లా స్వాప్-2024 ,ఆధ్వర్యంలో శుక్రవారం ఉదయం 9 గంటలకు ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలోని ఆడిటోరియంలో ఓటర్ అవగాహన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ సుంకరి జ్యోతి తెలిపారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా కాకతీయ విశ్వవిద్యాలయం ఉపకులపతి ప్రొఫెసర్ తాటికొండ రమేష్ , గౌరవ అతిథిగా హనుమకొండ జిల్లా కలెక్టర్ సిక్త పట్నాయక్, అడిషనల్ కలెక్టర్ రాధిక గుప్తా, కాకతీయ విశ్వవిద్యాలయం రిజిస్టర్ ప్రొఫెసర్ మల్లారెడ్డి, కే యు ఎస్ ఎస్ ఎస్ కోఆర్డినేటర్ ప్రొఫెసర్ ఈసం నారాయణ, డిస్టిక్ వెల్ఫేర్ ఆఫీసర్ కే మధురిమ, కన్వీనర్ డాక్టర్ . రమేష్ పాల్గొంటారని తెలిపారు.

నేడు మండల సర్వసభ్య సమావేశం

నవతెలంగాణ-శాయంపేట

మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయ సమావేశ మందిరంలో శుక్రవారం ఉదయం 10 గంటల 30 నిమిషాలకు మండల సర్వసభ్య సమావేశం నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో ఫణిచంద్ర తెలిపారు. ఈ సమావేశానికి వివిధ శాఖల అధికారులు, ఎంపీటీసీలు సకాలంలో హాజరుకావాలని ఎంపీడీవో కోరారు.

ఈవీఎంల ఎఫ్ఎల్‌సీ పరిశీలించిన కలెక్టర్



నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్

కలెక్టరేట్ కార్యాలయ ప్రాంగణంలోని ఎలక్ట్రానిక్ ఓటింగ్ మిషన్ (ఈవీఎం) గోడౌన్లో ఈసీఐఎల్ నుంచి అదనంగా స్వీకరించిన (2200) బ్యాలెట్ యూనిట్ల మొదటి దశ తనిఖీ (ఎఫ్ఎల్‌సి) ప్రక్రియను గురువారం జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ పరిశీలించారు. ఈసందర్భంగా భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ఈవీఎంల మొదటి దశ తనిఖీ ప్రక్రియ వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో ఇంజనీర్ల ఆధ్వర్యంలో జరుగుతోందన్నారు. ఈ ప్రక్రియను అత్యంత పారదర్శకంగా నిర్వహించేందుకు అన్ని చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. ఈ మేరకు ఎఫ్ఎల్ సీకి సంబంధించిన వివరాలను ఇంజనీర్లు, అధికారులు, సాంకేతిక నిపుణులను అడిగి తెలుసుకున్నారు. ఈ మొదటి దశ తనిఖీలో వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు, ఎన్నికల విభాగం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

'పొంగులేటి'ని కలిసిన నిడిగొండ నరేష్ కుమార్



నవతెలంగాణ-బచ్చన్నపేట

మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని వాస్విక్ ఫౌండేషన్ చైర్మన్ నిడిగొండ నరేష్‌కుమార్ తన క్యాంపు కార్యాలయంలో గురువారం మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం వాస్విక్ ఫౌండేషన్ ద్వారా తను చేస్తున్న సేవా కార్యక్రమాలను గూర్చి వివరించారు. చిన్న వయసులో ఎన్నో సేవా కార్యక్రమాలు చేస్తూ యువతకు ఆదర్శంగా నిలుస్తున్న నరేష్ కుమార్‌ను మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అభినందించారు. భవిష్యత్తులో మంచి సేవా కార్యక్రమాలతో ముందుకు వెళ్లాలని నా ఆశీస్సులు సహాయ సహకారాలు ఎల్లప్పుడూ మీకు ఉంటాయని శ్రీనన్న ఆకాంక్షిస్తూ ఆశీర్వదించారు.



బీజేపీ, బీఆర్ఎస్...

మాయమాటలకు మోసపోవద్దు

- ఆగస్టు 15లోగా రెండు లక్షల రుణమాఫీ
- పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి

నవతెలంగాణ-దెస్క్

నియంత, దోపిడి పాలన నుండి పాలకుర్తి నియోజకవర్గం ప్రజలు 2023 అసెంబ్లీ ఎన్నికల్లో విముక్తి పొందారని,మే13న జరిగే పార్లమెంటు ఎన్నికల సందర్భంగా అదే స్ఫూర్తితో ప్రజలు బీజేపీ, బీఆర్ఎస్ మాయమాటలకు మోసపోకుండా బీజేపీ,బీఆర్ఎస్‌లకు బుద్ధి చెప్పాలని పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి ప్రజలను కోరారు. వరంగల్ పార్లమెంటు ఎన్నికల ప్రచారంలో భాగంగా కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి డాక్టర్ కడియం కావ్యను అధిక మెజార్టీతో గెలిపించాలని ఎమ్మెల్యే యశస్విని రెడ్డి గురువారం మండలంలోని చెన్నూరు, మైలారం, కొండాపురం, పెద్ద తండా (కె), ఈరవెన్ను, తిరుమలగిరి, కోతులాబాద్ గ్రామాల్లో ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఎమ్మెల్యే యశస్విని రెడ్డి ఉపాధి కూలీల వద్దకు వెళ్లి కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను వివరించారు. ఆగస్టు 15 వరకు అర్హులైన రైతులందరికీ రుణమాఫీ చేస్తామని సీఎం రేవంత్ రెడ్డి ప్రకటించారని తెలిపారు. ఎన్నికల తరువాత అర్హులైన ప్రతి ఒక్కరికి పెన్షన్ అందజేస్తామని, మహిళలకు ప్రతినెల 2500 అందిస్తామన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంపై బీజేపీ, బీఆర్ఎస్‌లు చేస్తున్న కుట్రలను తిప్పికొట్టాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు రాపాక సత్యనారాయణ, మండలాధ్యక్షుడు గిరగాని కుమారస్వామి గౌడ్, కొడకండ్ల మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ఎర్రబెల్లి రాఘవరావు, మాజీ ఎంపీపీలు కారుపోతుల శ్రీనివాస్ గౌడ్, గద్దం యాక సోమయ్య ఎస్సీ సెల్ జిల్లా ఉపాధ్యక్షుడు జలగం కుమార్, మొలుగూరి యాకయ్య గౌడ్, బొమ్మగాని భాస్కర్ గౌడ్, గాదెపాక భాస్కర్, లావుడియా భాస్కర్, మాదాసు హరీష్, బండిపెళ్లి మనమ్మ, గుగులోతు కిషన్ నాయక్. కొమురోజు సోమన్న, బీర్రు సోమేశ్వర్, బక్క పుల్లయ్య, ఏనుగు అంజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ప్రజాస్వామ్యాన్ని రక్షిద్దాం.. బీజేపీని ఓడిద్దాం..

- ఉద్యమకారుల రాష్ట్ర చైర్మన్ ప్రొఫెసర్ వెంకటనారాయణ

నవతెలంగాణ-దెస్క్

బీజేపీ నియంత, నియంతృత్వ పాలన నుండి దేశాన్ని కాపాడుకునేందుకు ప్రజాస్వామ్యాన్ని రక్షించి, బీజేపీని ఓడించాలని తెలంగాణ ఉద్యమకారుల రాష్ట్ర చైర్మన్ ప్రొఫెసర్ కూరపాటి వెంకటనారాయణ పిలుపునిచ్చారు. గురువారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పూలే ఆశయ సాధన సమితి రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ సంఘని మల్లేశ్వర్‌తో కలిసి మాట్లాడుతూ పార్లమెంటు ఎన్నికలు దేశ భవిష్యత్తును మార్చే ఎన్నికలని, ప్రజలు ఆలోచించి దేశ సమగ్రత కోసం ఓటు వేసి, మతతత్వ బిజెపిని ఓడించాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో బీసీ న్యాయవాదుల సంఘం ఉమ్మడి జిల్లా అధ్యక్షులు రాచకొండ ప్రవీణ్ కుమార్, జేఏసీ వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ మంద వీరస్వామి. బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణ, కాంగ్రెస్ మండలాధ్యక్షుడు కిరణ్ కుమారస్వామి గౌడ్, మాజీ ఎంపీపీ కారుపోతుల శ్రీనివాస్ గౌడ్, మాజీ సర్పంచ్ కమ్మగాని అంజనేయులు గౌడ్, మాజీ ఎంపీటీసీ ముత్తినేని కరుణాకర్‌లతో పాటు తదితరులు పాల్గొన్నారు.

మోడీ పాలనలో దేశం తిరోగమనంలో పడింది...



స్టేషన్‌ఘనపూర్ : కార్పొరేట్ సంస్థలపై వేసే పన్నులు తగ్గించి, ప్రజలపై వేసే పన్నులు జీఎస్టి బాదుతూ, దేశ సంపద అప్పనంగా అప్పజెప్పడంతో, మోడీ పాలనలో దేశం తిరోగమనంలో పడిందని ఉద్యమకారుల రాష్ట్ర కమిటీ అధ్యక్షులు కూరపాటి వెంకట నారాయణ అన్నారు. గురువారం నియోజక వర్గ కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ ఆర్థిక విధానాల వల్ల దేశంలో ధనవంతుల సంపద బాగా పెరిగిందని, నిరుద్యోగ సమస్య బాగా పెరిగిపోయిందని, నిత్యావసరాల ధరలు ఆకాశాన్ని తాకిన పరిస్థితి, ఉద్యోగ, సామాజిక భద్రత లేకుండా పోయిందనిఅన్నారు. మోడీ పాలనలో తెలంగాణకు తీవ్ర అన్యాయం జరిగిందని, రాష్ట్రానికి రావాల్సిన పథకాలు, నిధులపై మాట్లాడకుండా కేసీఆర్ మొదటి 5యేండ్లు మోడీ భజనకే సరిపోయిందని అన్నారు.ప్రజలు మార్పు జరగాలని కోరుకుంటున్నట్లు కనిపిస్తుందని, నియంత పాలనకు చరమగీతం పాడేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ సంగని మల్లేశ్వర్, డాక్టర్ మంద వీరస్వామి, రాచమల్ల ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.



కడియం కావ్య విజయం ఖాయమైంది

- కాంగ్రెస్ జిల్లా నాయకులు బెలిదే వెంకన్న

నవతెలంగాణ-స్టేషన్‌ఘనపూర్

కాంగ్రెస్ బలపరచిన వరంగల్ పార్లమెంటు ఎన్నికల అభ్యర్థి కడియం కావ్య గెలుపు ఖాయమైందని, మెజార్టీయే తదుపరి లక్ష్యమని కాంగ్రెస్ జిల్లా నాయకులు బెలిదే వెంకన్న అన్నారు. నియోజక వర్గ కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ నియోజక వర్గంలో టీ పీసీసీ కార్యదర్శి సింగపురం ఇందిర, ఎమ్మెల్యే కడియం శ్రీహరి ఆదేశానుసారం మండలంలోని ప్రతీ గ్రామంలో బూతు స్థాయిలో కమిటీలు, పార్టీలో చేరికలు, పార్టీ శ్రేణులు కూడా కష్టించి పనిచేస్తున్నారని, వరంగల్ పార్లమెంటు నియోజక వర్గ పరిధి, అన్ని సెగ్మెంట్లలో కాంగ్రెస్ తరపున గెలుపు లక్ష్యంగా, ప్రజల్లోగట్టి నమ్మకం ఉందని అన్నారు. ఉమ్మడి జిల్లా పరిధిలో ప్రజా నాయకురాలిగా, ప్రజలకు అందుబాటులో ఉండి అనేక సేవా కార్యక్రమాలు కడియం ఫౌండేషన్ ద్వారా సహకారం అందిస్తూ వస్తున్నారని అన్నారు. నియోజక వర్గ అభివృద్ధి కోసం కడియం సేవలు ప్రజలకు తెలుసునని అన్నారు. ప్రత్యర్థులు కేవలం డిపాజిట్ కోసం మాత్రమే ఆలోచించాలని హితవు పలికారు.కడియం కావ్యభారీ మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు జూలుకుంట్ల శిరీష్ రెడ్డి, కొలిపాక సతీష్, వెంకటేశ్వర రెడ్డి, గట్టు రమేష్, కిషన్ రాజు, మాజీ ఎంపిటిసి గుర్రం ఫాతీ కుమార్, రామచంద్రం పాల్గొన్నారు.

అక్రమ ఇసుక రవాణా చేస్తున్న వ్యక్తి పై కేసు

నవతెలంగాణ-లింగాలఘనపురం

మండలంలోని నెల్లుట్ల వాగుల నుండి నరసింగా రవి గురువారం తన మినీ బజాజ్ ఆటో ట్రాలీలో ఇసుకను అక్రమంగా ప్రభుత్వ నుండి ఎలాంటి అనుమతి పత్రాలు లేకుండా దొంగతనంగా రవాణా చేస్తుండగా పట్టుకొని నిందితునిపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ రాజు తెలిపారు.

కార్మిక వ్యతిరేక మతోన్మాద బీజేపీని ఓడించండి

- భువనగిరి సీపీఎం అభ్యర్థి ఎండి జహంగీర్‌ని గెలిపించండి
- సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు ఎస్‌వి రమ





నవతెలంగాణ-జనగామ

కార్మిక వ్యతిరేక మతోన్మాద బీజేపీని ఓడించి భువనగిరి పార్లమెంట్ సీపీఎం అభ్యర్థి ఎండి జహంగీర్‌ను గెలిపించాలని సీఐటీయూ రాష్ట్రఉపాధ్యక్షురాలు ఎస్వీ రమ అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని సీఐటీయూ కార్యాలయంలో జిల్లా కమిటీ ఆధ్వర్యంలో కార్మిక వ్యతిరేక మతోన్మాద బీజేపీని ఓడించండి-లోక్‌సభ ఎన్నికల్లో వామపక్ష లౌకిక శక్తులను గెలిపించండి అనేపుస్తకం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి సీఐటీయూ జిల్లా కార్యదర్శి రాపర్తి రాజు అధ్యక్షతన జరగగా ముఖ్య అతిథిగా హాజరైన సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు ఎస్వీ రమ మాట్లాడారు. భారత రాజ్యాంగాన్ని కార్మికహక్కులను కాపాడుకోవాల్సిన అవసరం ఉద్యోగ కార్మికులకు ఉందన్నారు.భువనగిరి పార్లమెంటు సీపీఎం అభ్యర్థిగా పోటీ చేస్తున్న ఎండి జాంగిర్‌ని గెలిపించాలని కార్మికులకు పిలుపు నిచ్చారు. బీజేపీ అధికారంలోకి వచ్చాక కార్మికుల హక్కులపై దాడి పెరిగిందని, 44 కేంద్ర కార్మిక చట్టాల్లో 29 చట్టాలను రద్దు చేసిందని అన్నారు. నాలుగు కార్మిక వ్యతిరేక లేబర్ కోడులను తీసుకొచ్చారని మండిపడ్డారు. దేశ స్వాతంత్రానికి ముందు, తర్వాత కాలంలో కార్మికులు పోరాడి సాధించుకున్న హక్కులను కాలరాసారని విమర్శించారు. బీజేపీ 10 సంవత్సరాల కాలంలో సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాలు అంటూ మోసం చేసిందన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటు వారికి కట్టబెట్టేందుకు తీవ్రంగా ప్రయత్నం చేసిందని విమర్శించారు. జీవిత బీమా ఎల్ఐసి, జిఐసి, బిఎస్ఎన్ఎల్, రైల్వేలు, పబ్లిక్ ట్రాన్స్‌పోర్ట్, రహదారులు, విద్యుత్తు, బొగ్గు బావులు, ఓడరేవులను, విమానాశ్రయాలు, ప్రభుత్వరంగ సంస్థలన్నిటిని ప్రైవేట్ కార్పొరేట్ శక్తులకు కట్టబెట్టారని అన్నారు.దేశసమైక్యతకు సార్వభౌమత్వానికి ఫెడరలిజానికి నష్టం చేసే విధానాలను అనుసరిస్తుందని, దీని ఫలితంగా దేశానికి తీవ్ర నష్టం జరిగే ప్రమాదం ఉందన్నారు.భారత రాజ్యాంగాన్ని ప్రజాస్వామ్యాన్ని కార్మికుల హక్కులను కాపాడుకోవాలంటే భువనగిరి పార్లమెంట్ పరిధిలో సీపీఎం అభ్యర్థిని గెలిపించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లాఅధ్యక్షులు బొట్ల శ్రీనివాస్,సీఐటీయూ జిల్లానాయకులు జోగు ప్రకాష్, రైతు సంఘం జిల్లా కార్యదర్శి చందు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

జాహంగీర్‌ను గెలిపించండి : బూడిద గోపి, జోగు ప్రకాష్

పేదల సమస్యలు తీరాలంటే పేదల కష్టాలు తెలిసిన నాయకుడు ఎండీ జాహంగీర్ సుత్తి కొడవలి నక్షత్రం గుర్తుపై, ప్రజలందరు ఓటు వేసి అధిక మెజార్టితో గెలిపించాలని సీపీఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు బూడిద గోపి, పట్టణ కార్యదర్శి జోగు ప్రకాష్ ప్రజలను కోరారు. గురువారం జనగామ పట్టణంలోని నాగులకుంట శివాలయం వీధిలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత ముప్పైఐదు సంవత్సరాలుగా ప్రజల మధ్యన ఉంటూ, ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరాడుతూ, సాగునీరు, త్రాగునీరు, మూసి ప్రక్షాలన కోసం అనేక ఉద్యమాలు, పాదయాత్ర చేసి, భువనగిరి పార్లమెంట్ నియోజక వర్గంపై పూర్తి అవగాహన కలిగిన ప్రజా నాయకుడు ఎండి జహంగీర్ అని అన్నారు. ప్రజల కష్టాలు తెలసిన నాయకుడుగా ప్రజలు ఆదరించి ఆయనను గెలిపిస్తే, సమస్యలు పరిష్కారం అవుతాయని అన్నారు. కేంద్రంలోని మోడీ ప్రభుత్వం, మతంపేర, దేవుళ్ళ పేరుతో ప్రజలను విభజించి పాలిస్తుందని, ప్రజలు ఇప్పటికైన మేల్కొని, ఈ దుర్మార్గమైన పాలనను, అంతం చేయాలని కోరారు. లేని పక్షంలో భారత రాజ్యాంగాన్ని మార్చి, దాని స్థానంలో, మనువాదాన్ని తీసుకొచ్చే ప్రమాదం ఉందని హెచ్చరించారు. ప్రజల కోసం, ప్రజా సమస్యల కోసం, నిరంతరం పనిచేస్తున్న సిపిఎం పార్టీ అభ్యర్థి ఎండీ జాహంగిర్‌ను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పట్టణ కమిటీ సభ్యులు మంగ బీరయ్య, బాల్నే వెంకట మల్లయ్య, కళ్లెపు కుమార్ పాల్గొన్నారు.

నిష్పక్షపాతంగా ఎన్నికల విధులు నిర్వహించాలి

- ప్రతీ ఓటరుకు స్లిప్పుల పంపిణీ
- డబ్బు, మద్యం పంపిణీపై పక్కా నిఘా
- కలెక్టర్, ఎన్నికల అధికారి రిజ్వాన్ భాషా షేక్



నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్

ఓటరు సమాచార స్లిప్పుల పంపిణీ ప్రక్రియను 77శాతం పూర్తి చేశామని, సిబ్బంది ఎన్నికల విధులను నిష్పక్షపాతంగా నిర్వహించేందుకు చర్యలు తీసుకున్నామని, పోలింగ్ కేంద్రాల్లో ఎన్నికల సిబ్బంది కోసం అవసరమైన సౌకర్యాల కల్పనకు పకడ్బందీ చర్యలు చేపట్టామని, మద్యం డబ్బు పంపిణీ జరగకుండా పోలీస్ శాఖ నిఘా ఏర్పాటు చేసిందని జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ తెలిపారు. గురువారం న్యూ ఢిల్లీ నుంచి సీనియర్ డిప్యూటీ ఎన్నికల కమిషనర్ నితేష్ వ్యాస్ ఎన్నికల పోలింగ్ నిర్వహణ, సన్నద్ధతపై నిర్వహించిన వీడియో సమావేశంలో హైదరాబాద్ నుండి తెలంగాణ రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్, రాష్ట్ర స్థాయి ఉన్నతాధికారులతో కలిసిపాల్గొనగా, జనగాం సమీకృత కలెక్టరేట్ నుండి జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్, డీసీపీ సీతారాం, అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్ ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్నారు.

ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ పార్లమెంట్ ఎన్నికల నిర్వహణ తీరును వివరిస్తూ ఓటు హక్కు ఉన్న ప్రతి ఓటర్‌కు ఓటరు సమాచార స్లిప్పు అందే విధంగా ప్రణాళిక రూపొందించి 77 శాతం అందజేయడం జరిగిందన్నారు. సి-విజిల్ ద్వారా వస్తున్న ప్రతి ఫిర్యాదును పరిష్కరిస్తున్నా మని, మే 3 నుండి పోస్టల్ బ్యాలెట్ స్వీకరణ ప్రారంభించి 8 వరకు పూర్తి చేయాలని, హోం ఓటింగ్‌కు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని తెలిపారు. అనంతరం సీనియర్ డిప్యూటీ ఎన్నికల కమిషనర్ నితేష్ వ్యాస్ మాట్లాడుతూ ఎన్నికల విధులు భారత ఎన్నికల కమిషన్ నిర్దేశించిన మార్గదర్శకాల ప్రకారం పక్కాగా జరగాలని, ఎక్కడా ఏచిన్న పొరపాటు రాకుండా అప్రమత్తంగా విధులు నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. పోలింగ్ రోజున జిల్లా కేంద్రాలలో నిపుణులైన అధికారులచే కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయాలని, పోలింగ్ కేంద్రాల వద్ద ఓటర్ల కోసం సహాయ కేంద్రాలు ఏర్పాటు చేయాలని అన్నారు. ఎన్నికల విధులు నిర్వహిస్తున్న ఫ్లయింగ్ స్క్వాడ్, స్టాటిక్ సర్వేలన్స్, వీడియో సర్వేలెన్స్, అకౌంటింగ్ బృందాలు, పోలీస్ అధికారులు అప్రమత్తంగా ఉంటూ డబ్బు, మద్యం పంపిణీ కాకుండా చూడాలన్నారు. క్షేత్రస్థాయిలో వచ్చే చిన్న, చిన్న ఇబ్బందులను ఎప్పటికప్పుడు అధిగమిస్తూ ప్రశాంత వాతావరణంలో పోలింగ్ నిర్వహించాలని అన్నారు.



శివునిపల్లిలో చలివేంద్రం ఏర్పాటు

నవతెలంగాణ-స్టేషన్‌ఘనపూర్

మండలంలోని శివునిపల్లిలో స్నేహ కార్పొరేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రంను కమిటీ సభ్యులు గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతీ ఏటా వేసవిలో ప్రజలకు అందుబాటులో ఉండి, 20 ఏండ్లుగా సేవలు అందిస్తూ, ప్రజల దాహార్తిని తీర్చేందుకు తమ వంతు బాధ్యతగా భావించి ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో స్నేహ కార్పొరేషన్ అధ్యక్షులు మాదారపు ధనుంజయ్, కార్యదర్శి నాగబండి వెంకట్రంనర్సయ్య, కోశాధికారి రామ్మోహన్, మహంకాళి బుచ్చిబాబు, యంజాల ప్రభాకర్, అంచూరి క్రిష్ణారావు, మోగుదుంపురం కిషోర్ పాల్గొన్నారు.


రాజకీయ అవకాశవాది 'కడియం'

- స్వతంత్ర ఎంపీ అభ్యర్థి గాదెపాక అనిల్ కుమార్

నవతెలంగాణ-స్టేషన్‌ఘనపూర్

రాజకీయ అవకాశవాది కడియం శ్రీహరి అని వరంగల్ స్వతంత్ర ఎంపీ అభ్యర్థి గాదెపాక అనిల్ కుమార్ అన్నారు. నియోజకవర్గ కేంద్రంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ రాజకీయాల్లో కడియం ఒక దుర్మార్గుడని దళితులను రాజకీయంగా అణచివేస్తూ పదవులు అనుభవిస్తున్నాడనిఅన్నారు. తొలినాటి నుండే రాజకీయ గురువులకు వెన్నుపోటు పొడిచి స్వార్థం కోసం నమ్మిన వారిని అణిచివేస్తూ రిజర్వేషన్ అ డ్డుపెట్టుకొని 40 సంవత్సరాలుగా పదవులు అనుభవిస్తున్నాడని,రాజకీయంగా అడ్డువచ్చిన మాదిగలను తొక్కుతూ అడ్డు వచ్చిన వారిని చంపడానికైనా వెనకాడని నియంతని ఆరోపించారు. మాదిగలను రాజకీయంగా అణిచివేయాలనే ఎజెండాతో కడియం శ్రీహరి పనిచేస్తున్నాడంటూ దుయ్యబట్టారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న మాదిగల ఆత్మగౌరవాన్ని దెబ్బతీస్తూ తన బిడ్డ రాజకీయ భవిష్యత్తుకై స్వార్థ రాజకీయాలకు తెరలేపాడని, ఇలాంటి స్వార్థ పూరిత నాయకులను రాబోయే ఎన్నికల్లో చిత్తుగా ఓడించాలని అన్నారు. కడియం చేసిన మోసాలపై ఒక్కో ఆధారాలు చూపుతూ, ప్రజల్లోకి వెళ్తానని, కడియం శ్రీహరికి బుద్ధి వచ్చేలా కూతురు కావ్యను చిత్తుగా ఓడించాలని ప్రజలను కోరారు. 5 లక్షల మాదిగలు ఏకమై కడియం కావ్యను ఓడించేందుకు నడుం బిగించారని తెలిపారు.

కాంగ్రెస్ లీగల్ సెల్ కన్వీనర్‌గా గద్దె అనిల్ కుమార్



నవతెలంగాణ-స్టేషన్‌ఘనపూర్

కాంగ్రెస్ లీగల్ సెల్ కన్వీనర్‌గా మండలంలోని ఛాగల్ గ్రామానికి చెందిన అడ్వకేట్ గద్దె అనిల్ కుమార్ ఎన్నికయ్యారు. ఈ మేరకు గురువారం టీపీసీసీ ప్రధానకార్యదర్శి,కాంగ్రెస్ నియోజక వర్గ ఇంచార్జీ సింగపురం ఇందిర చేతుల మీదుగా నియామక పత్రాన్ని అందుకున్నారు. ఈ సందర్భంగానియోజక వర్గ కేంద్రంలో విలేకరులతో అనిల్ కుమార్ మాట్లాడుతూ ప్రజలకు అందుబాటులో ఉండి, న్యాయ సేవలు అందించే ప్రయత్నం చేస్తానని అన్నారు. తన నియామకానికి సహకరించిన నియోజక వర్గ ఇంచార్జీ సింగపురం ఇందిరకు కృతజ్ఞతలు తెలిపారు.

ఓటర్ స్లిప్పుల పంపిణీ

నవతెలంగాణ-తరిగొప్పుల

మే 13న లోక్‌సభ ఎన్నికలు ఉన్నందున మండల పరిధిలోని అక్కరాజపల్లి గ్రామంలో ఇంటింటికి పంపిణీ చేస్తున్న ఓటరు స్లీప్‌ల కార్యక్రమాన్ని మండల ప్రత్యేక అధికారి నాగులు గురువారం పరిశీలించారు. అనంతరం వారు మాట్లాడుతూ ఓటింగ్ జరిగే రోజు తమ ఓటు హక్కును అందరు కచ్చితంగా వినియోగించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి అమరేందర్ రెడ్డి, కారోబార్ అక్తర్ తదితరులు పాల్గొన్నారు.



పోలింగ్ సమయం పొడిగించిన ఈసీ

• జిల్లా ఎన్నికల అధికారి అద్వైత్ కుమార్ సింగ్



నవతెలంగాణ-మహబూబాబాద్

లోక్‌సభ ఎన్నికలపోలింగ్ సమయాన్ని మరోగంట పాటు పొడిగిస్తూ, కేంద్ర ఎన్నికల సంఘం (ఈసీ) ఉత్తర్వులు జారీ చేసిందని జిల్లా ఎన్నికల అధికారి అద్వైత్ సింగ్ కుమార్ గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ నెల 13న జరగనున్న లోక్‌సభ ఎన్నికల నిర్వహణలో భాగంగా (16) మహబూబాబాద్ పార్లమెంట్‌లోని అసెంబ్లీ నియోజక వర్గ పరిధిలో డోర్నకల్, మహబూబాబాద్, నర్సంపేట నియోజక వర్గాలలో పోలింగ్ సమయం ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు నిర్వహించాల్సిందిగా రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి (ఈసీ) ఉత్తర్వులు జారీ చేసిందని జిల్లా ఎన్నికల అధికారి తెలిపారు. గత ఎన్నికల నియమావళి ప్రకారం ఉదయం7 నుండి 5గంటల వరకు కొనసాగిన ఎన్నికల ప్రక్రియను వేసవి ఎండ తీవ్రత నేపథ్యంలో ఒక్క గంట సమయాన్ని పెంచారని, ఈ అవకాశాన్ని నియోజక వర్గ ఓటర్లు వినియోగించు కోవాలని జిల్లా ఎన్నికల అధికారి పేర్కొన్నారు.

ఎమ్మెల్యే కనకయ్య తండ్రికి ఘన నివాళులు

నవతెలంగాణ-బయ్యారం



ఇల్లందు నియోజకవర్గ ఎమ్మెల్యే కోరం కనకయ్య తండ్రి కోరం పుల్లయ్య గురువారం వారి స్వగ్రామం కోయగూడెం టేకులపల్లి మండలంలో మృతి చెందారు. వారి మృత దేహాన్ని మండల కాంగ్రెస్ నాయకులు సందర్శించి పార్టీ తరుపున ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండలాధ్యక్షులు కంబాల ముసలయ్య, సొసైటీ చైర్మన్ మూల మధుకర్ రెడ్డి, జిల్లా కార్యదర్శులు ములుకూరి వీరారెడ్డి, భూక్యా ప్రవీణ్, జాగత్రావ్‌పేట ఎంపీటీసీ బానోత్ మోహన్, మండల ప్రధాన కార్యదర్శి గట్ల గణేష్, మాజీ వైస్ చైర్మన్ వేల్పుల శ్రీనివాస్, ఎస్టీ సెల్ జిల్లా నాయకులు బానోత్ రాము నాయక్, రాసమల్ల నాగేశ్వరరావు, పట్టణాధ్యక్షులు నాయిని శ్రీనివాస్ రెడ్డి, జిల్లా యూత్ కార్యదర్శి వెంకటపతి, పగడాల శ్రీనివాస్, భూక్య రవి నాయక్, పెద్దిని వెంకటేశ్వర్లు, చెరుకుపల్లి నర్సయ్య, మాజీ ఉపసర్పంచ్ తొట్టి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

లక్ష మెజారిటీ లక్ష్యంగా పని చేయాలి

• నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్‌చార్జి ఝాన్సీ రాజేందర్ రెడ్డి

నవతెలంగాణ-తొర్రూరు



పార్లమెంటు ఎన్నికల్లో కాంగ్రెస్ వరంగల్ పార్లమెంట్ అభ్యర్థి కడియం కావ్యం పాలకుర్తి నియోజకవర్గం నుండి లక్ష మెజారిటీ తీసుకువచ్చే లక్ష్యంగా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పాలకుర్తి కాంగ్రెస్ ఇన్చార్జి అనుమాండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి అన్నారు.గురువారం పట్టణంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఝాన్సీ రాజేందర్ రెడ్డికి ఘన స్వాగతం పలుకుతూ ఆప్యాయంగా పలకరిస్తూ బొట్టుపెట్టి ఆశీర్వదించారు. తొర్రూరు మున్సిపల్ పరిధిలోని 11,12 వార్డుల్లో కడియం కావ్య గెలుపుకై తిరుగుతూ హస్తం గుర్తుకు ఓటెయ్యాలని ప్రచారం నిర్వహిస్తూ ఓటు అభ్యర్థించారు. రాష్ట్రంలో బీఆర్ఎస్ అడ్రస్ లేకుండా పోతుందని, మతతత్వ బిజెపిని ప్రజలు చీదరించుకుంటున్నారని, రాష్ట్రసర్వతోముఖా అభివృద్ధి కాంగ్రెస్‌తోనే సాధ్యమవుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో నిరంజన్ రెడ్డి, మున్సి పల్ చైర్మన్ రామచంద్రయ్య, వైస్ చైర్మన్ సురేందర్ రెడ్డి, పట్టణ అధ్యక్షులు సోమా రాజశేఖర్, పెద్దగాని సోమయ్య, అలువాల సోమయ్య, రవి, రాజేష్, మహేష్, మహిళ నాయకులు, యూత్ కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

అసంఘటిత రంగాల కార్మికులకు ఉపాధి భద్రత చట్టం చేయాలి

• ఐఎఫ్‌టీయూ జిల్లా అధ్యక్షులు కొత్తపల్లి రవి

నవతెలంగాణ-తొర్రూరు

అసంఘటిత రంగాల కార్మికులకు ఉపాధి భద్రత చట్టం చేయాలని భారత కార్మిక సంఘాల సమైక్య మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు కొత్తపల్లి రవి అన్నారు. గురువారం తొర్రూరులోని ఐరన్ అండ్ సిమెంట్ ఎగుమతి హమాలీ కార్మికుల సర్వసభ్య సమావేశం దామెర వెంకన్న అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన రవి మాట్లాడుతూ దేశ, జాతీయ స్థూల ఉత్పత్తిలో అగ్ర భాగం ఆదాయాన్ని సమకూర్చుతున్న అసంఘటితరంగాల కార్మికులకు సమగ్ర వేతన, ఉపాధి భద్రత చట్టం లేకపోవడం సరికాదని అన్నారు. వారు ఉత్పత్తి, సేవలు ఇతర రంగాలలో ఎలాంటి హక్కులు లేకుండా కట్టు బానిసలుగా పనిచేస్తూ దేశ ప్రజానీకానికి తమ సేవలందిస్తున్నారని అన్నారు. వారి కష్టానికి తగ్గ ప్రతిఫలంగాని గుర్తింపు కానీ భారతదేశంలోని అసంఘటిత కార్మికులకు లేకపోవడం విచారకరమని అన్నారు. ప్రధానంగా ఐరన్ అండ్ సిమెంట్ ఎగుమతి దిగుమతి రంగాలలో పనిచేస్తున్న కార్మికులు అనేక దీర్ఘకాలిక జబ్బులు ముఖ్యంగా శ్వాసకోశ వ్యాధులు,నరాలబలహీనత, గుండెపోటు లాంటి అనేక జబ్బులు వారి వెంటాడుతున్నాయని అన్నారు. పీఫ్, ఈఎస్ఐ హాస్పిటల్ వైద్యం అందించాలని ప్రభుత్వాలను రవి డిమాండ్ చేశారు. లేదంటే పెద్ద ఎత్తున ఆందోళన తప్పదని హెచ్చరించారు. అనంతరం నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.గౌరవఅధ్యక్షులుగా కొత్తపలి రవి, నూతన అధ్యక్షులుగా మంగళపల్లి సాయిలు,ఉపాధ్యక్షులుగా వై.యాకయ్య,కార్యవర్గ సభ్యులుగా లక్ష్మయ్య, వెంకన్న, ప్రభాకర్, భిక్షం, సాయిలు, వెంకన్న, రాములు, రమేష్, మల్లయ్య తదితరులు ఎన్నికైనారు.

ఉపాధి హామీ కూలీల వద్ద కాంగ్రెస్ ప్రచారం

నవతెలంగాణ-బయ్యారం



మండల పరిధిలోని గట్టుముసలమ్మ తల్లి దేవాలయం ప్రాంతంలో బయ్యారం, కట్టుగూడెం ఉపాధి హామీ కూలీలను కలిసి మహబూబాబాద్ పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి పోరిక బలరాం నాయక్ చేతి గుర్తుకు ఓటువేయాలని కోరుతూ గురువారం మండల కాంగ్రెస్ నాయకులు ముమ్మర ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ పార్లమెంట్ ఎన్నికల్లో దేశంలో రాబోయేది ఇండియా కూటమి అని, రాహుల్ గాంధీని ప్రధాని చేయడం లక్ష్యంగా అందరు చేతి గుర్తుకు ఓటు వేసి బలరాం నాయక్‌ను భారీ మెజార్టీతో గెలిపించి పార్లమెంటుకి పంపించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మండలాధ్యక్షులు కంబాల ముసలయ్య, సొసైటీ చైర్మన్ మూల మధుకర్ రెడ్డి, మాజీ టిపిసిసి ఆర్గనైజింగ్ సెక్రటరీ, మాజీ ఎంపీపీ గుగులోత్ కిషన్ నాయక్, పట్టణాధ్యక్షుడు నాయిని శ్రీనివాస్ రెడ్డి, జిల్లా కార్యదర్శి ములుకూరి వీరారెడ్డి, భూక్యా ప్రవీణ్ నాయక్, ఎంపీటీసీ తిరుమల శైలజ రెడ్డి, సొసైటి డైరెక్టర్ తిరుమల ప్రభాకర్ రెడ్డి, చెరుకుపల్లి నాగమణి, పార్వతి, మాజీ వైస్ ఎంపీపీ వేల్పుల శ్రీనివాస్, జిల్లా మహిళా ఉపాధ్యక్షురాలు కొండపల్లి లక్ష్మి,ఉప్పలపాడు ఉపసర్పంచ్ మూలఉషారాణి,మండల మహిళా అధ్యక్షురాలు తగిర నిర్మలారెడ్డి, మండ రేణుక, సూరం లక్ష్మి, పగడాల శ్రీనివాస్, చెరుకుపల్లి నర్సయ్య, వెంకటపతి, రామానాదం, చల్ల గోవర్ధన్, గంగావత్ రవి నాయక్, జయమ్మ, నందిపాటి భావాని పాల్గొన్నారు.

ట్రాఫిక్ సమస్యలు కలిగిస్తే కఠిన చర్యలు

• 20 ఆటోలు సీజ్, ఎస్సై కూచిపూడి జగదీష్

నవతెలంగాణ-తొర్రూరు



ఆటో డ్రైవర్లు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని లేకుంటే కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్సై కూచిపూడి జగదీష్ హెచ్చరించారు.గురువారం తొర్రూరు మెయిన్‌రోడ్‌లో ట్రాఫిక్ రూల్స్ పాటించకుండా, ట్రాఫిక్ అంతరాయం కలిగించే విధంగా రోడ్డు మీద పార్క్ చేస్తున్న 20 ఆటోలను సీజ్ చేసినట్లు తెలిపారు. ఆటో డ్రైవర్ల మీద 283 ఐపీసీ క్రింద కేసు నమోదు చేసి, ఆటోలను సీజ్ చేసి, ఆటో డ్రైవర్లకు కౌన్సిలింగ్ ఇచ్చామని ఆయన తెలిపారు. ఇకపై ఎవరు ట్రాఫిక్‌కి అంతరాయం కలిగించిన ఉపేక్షించేది లేదని ఆయన పేర్కొన్నారు.



బీజేపీ, బీఆర్ఎస్‌లను ఓడించండి

• టీజేఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు అంబటి శ్రీనివాస్, ధర్మార్జున్

నవతెలంగాణ-మహబూబాబాద్

మహబూబాబాద్ కాంగ్రెస్ పార్లమెంట్ అభ్యర్థి పోరికబలరాం నాయక్‌ని గెలిపించాలని తెలంగాణ జన సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు అంబటి శ్రీనివాస్, ధర్మార్జున్ పిలుపు నిచ్చారు. గురువారం మానుకోటలో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడారు. విభజన చట్టంలోని బయ్యారం ఉక్కు పరిశ్రమ, కాజీపేట కోచ్ ఫ్యాక్టరీ తదితర హామీలను నెరవేర్చడంలో విఫలం అయిన బీజేపీ, బీఆర్ఎస్‌లకు ఓటు అడిగే నైతిక హక్కు లేదు అన్నారు మతం పేరుతో ప్రజలని విభజించే నైతికత ఎవరికి లేదు ఉన్నారు పదేళ్ల తర్వాత కేసీఆర్‌కు ప్రజలు గుర్తు వచ్చారా..? అని ప్రశ్నించారు. పదేళ్ల బీజేపీ, బీఆర్ఎస్ పాలనలో ప్రజాస్వామిక వ్యవస్థలు కుప్పకూలిపోయాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శిలు భైరీ రమేష్, గోపాగాని శంకర్ రావు, పల్లె వినయ్, మహబూబాబాద్ పార్లమెంటరీ నాయకులు మల్లెల రామనాదం, పిల్లి సుధాకర్, ఆరుద్ర పరమాత్మ చారి, ఇరుగు మనోజ్, ఖాజాపాషా, రాజు, కాపరబోయిన శంకర్, యాకుబ్ తదితరులు పాల్గొన్నారు.

పేద ప్రజల సంక్షేమమే కాంగ్రెస్ ధ్యేయం : ఎమ్మెల్యే మురళీ నాయక్

• బలరాం నాయక్‌ను గెలిపించాలని ప్రచారం

నవతెలంగాణ-ఇనుగుర్తి





రాష్ట్రంలో పేద ప్రజల సంక్షేమమే కాంగ్రెస్ ధ్యేయమని, కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారంటీల పథకాలను అమలు చేశామని, ఎంపీ ఎన్నికల అనంతరం పూర్తి స్థాయిలో ప్రజలకు అందజేస్తామని,మహబూబాబాద్ పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి పోరిక బలరాం నాయక్‌ని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరుతూ మహబూబాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళి నాయక్ స్పష్టం చేశారు. గురువారం మండల కేంద్రంలోని చెట్లముప్పారం గ్రామంలో గ్రామ పార్టీ అధ్యక్షుడు కామినేని సురేష్ ఆధ్వర్యంలో గడప గడప ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా మహబూబాబాద్ డిసిసి అధ్యక్షుడు జన్నారెడ్డి భరత్ చందర్ రెడ్డి, ఎమ్మెల్యే డాక్టర్ మురళి నాయక్, మండలాధ్యక్షుడు కూరెల్లి సతీష్, ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఎమ్మెల్యే డాక్టర్ మురళి నాయక్ మాట్లాడుతూ కాంగ్రెస్ ఇచ్చిన హామీలన్నీ పూర్తిస్థాయిలో అమలు చేస్తుందని తెలిపారు. పేదల సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ పని చేస్తుందన్నారు. కాంగ్రెస్ అభ్యర్థి పోరిక బలరాం నాయక్‌ని గెలిపించి రాహుల్ గాంధీ నాయకత్వాన్ని బలపరచాలని ఆయన ఓటర్లను కోరారు. ప్రజలకు ఇచ్చిన హామీల ప్రకారం మహిళలకు రాష్ట్రవ్యాప్తంగా ఉచిత బస్సుల ప్రయాణం సక్సెస్ అయిందన్నారు.రాష్ట్రంలో ఎటువంటి విద్యుత్ కోతలు లేకుండా నిరంతరంగా విద్యుత్ సరఫరా జరుగుతుందన్నారు. విద్యుత్ పై కేసీఆర్ అబద్ధపు వ్యాఖ్యలు చేయడం సిగ్గుచేటు అన్నారు. రాష్ట్రంలో ఖాళీగా ఉన్న ఉద్యోగాలన్నీ భర్తీ చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ కదిర జగన్ గౌడ్, కాళోజీ శివాజీ, ఏర్పుల నరసింహ, సుధాకర్, పిట్టల నరేష్, కాలేరు రవి, దర్శనం నారాయణ, శివ, యాకాంబరం, సుధాకర్ రెడ్డి, నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

కేసముద్రం రూరల్ : మహబూబాబాద్ పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి పోరిక బలరాం నాయక్ గెలుపే లక్ష్యంగా కేసముద్రం స్టేషన్ మాజీ సర్పంచ్ కేసముద్రం మండలాధ్యక్షులు అల్లం రామ-నాగేశ్వర్ రావులు గురువారం ఇంటింటికి ప్రచారం చేపట్టారు. ఈ సందర్భంగా అల్లం రామ-నాగేశ్వర్ రావు మాట్లాడుతూ మహబూబాబాద్ పార్లమెంట్ అభ్యర్థిగా పోరిక బలరాం నాయక్‌ని అత్యధిక ఓట్ల మెజార్టీతో గెలిపించినట్లయితే మన మహబూబాబాద్ నియోజకవర్గాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేసుకోవచ్చు అని అన్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్‌ని ఆదరించి అభిమానించి, అహంకారపూరితమైన బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని గద్దెదింపి ప్రజా ప్రభుత్వమైన కాంగ్రెస్ పార్టీకి ఏ విధంగా అయితే పట్టం కట్టారో ఈ పార్లమెంట్ ఎన్నికల్లో కూడా బిజెపి ప్రభుత్వాన్ని గద్దె దింపి కేంద్రంలో కాంగ్రెస్‌కి అధికారం ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో పట్టణాధ్యక్షులు రావుల మురళి, పోలేపాక నాగరాజు, ఎండీ అయబ్ ఖాన్, యువజన కాంగ్రెస్ నియోజక వర్గ ఉపాధ్యక్షులు అల్లం గణేష్, మైనార్టీ సెల్ మండలాధ్యక్షులు రఫీ ఖాన్, ఎండీ నవాజ్ అహ్మద్, తరాల సుధాకర్, ఎండీ తాజోద్దీన్, ఎండీ రషీద్ ఖాన్, ఎండీ అలీం, రామచందర్, ఇస్లావత్ రాజు, అల్లం నిరంజన్, తోట అఖిల్, పర్కాల కుమార్, బోడా విక్కీ,ఎలేందర్, బన్నిషెట్టి వెంకటేష్, నరసింహ రెడ్డి, ఆగే చిన్న వెంకన్న, ఎండీ నూరోద్దీన్, బాల్ మోహన్, కాంగ్రెస్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

మహబూబాబాద్ :మహబూబాబాద్ పార్లమెంటు అభ్యర్థి పోరిక బలరాం నాయక్‌కే మా మద్దతు అని అంబేద్కర్ యువజన సంఘం జిల్లా అధ్యక్షులు కామ సంజీవరావు అన్నారు. గురువారం డిసిసి ఆఫీసులో పోరిక బలరాం నాయక్‌కి మద్దతు తెలిపి మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ అన్ని వర్గాలను చేరదీసి ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీల, అందరిని ఏకతాటిగా చేసి బీదవారిని గుర్తించి న్యాయం చేసినా ఏకైక పార్టీ కాంగ్రెస్ పార్టీ అని అన్నారు. అటువంటి పార్టీ కేంద్రంలో రావాలంటే ఎస్సీ,ఎస్టీ, బీసీ, మైనార్టీ బడుగు బలహీన వర్గాలందరూ కూడా స్వచ్ఛందంగా మద్దతు తెలిపి ఓట్లు వేసి గెలిపించాలని కోరారు. కేంద్రంలో బిజెపి పార్టీ చేస్తున్న నియంత పరిపాలన నశించి పోవాలని ఎస్సీలకు, ఎస్టీలకు రిజర్వేషన్ కల్పించిన పార్టీ కాంగ్రెస్ గెలిస్తే, రిజర్వేషన్ ఉంటాయని గెలవకుంటే బిజెపి ప్రభుత్వం రిజర్వేషన్ రద్దు చేస్తారని అన్నారు. ఎవరు కూడా బిజెపికి పార్టీ ఓటు వేయొద్దని అన్నారు. ఈ కార్యక్రమంలో అర్బన్ కాంగ్రెస్ అధ్యక్షులు ఖిలుణపురపు అంజయ్య, డిసిసి అధ్యక్షులు జేన్నారెడ్డి భరత్ రెడ్డి, మహబూబాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ భూక్యా మురళి నాయక్ పాల్గొనగా వారితో పాటు టీపీసీసీ అధికార ప్రతినిధి చుక్కల ఉదయ్ చందర్, మెంబర్ దస్రు నాయక్, మైనార్టీ సెల్ జిల్లా అధ్యక్షులు ఖలీల్, టీపీసీసీ ఓబీసీ స్టేట్ జాయింట్ కోఆర్డినేటర్ పింగ్రాల రాందాసు, ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు రజినీకాంత్, నాయకులు నర్సింగ శ్రీనివాస్, అంబేద్కర్ యువజన సంఘం నాయకులు బాబు రావు, తప్పెట్ల పాల్గొన్నారు.

గెలుపే లక్ష్యంగా పని చేయాలి : బాలాజీ నాయక్

పోరిక బలరాం నాయక్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు గుగులోతు బాలాజీ నాయక్ కోరారు. మండలంలోని రాతిరాం తండాలో ఇంటింటా ప్రచారాన్ని గురువారం కార్యకర్తలతో కలిసి నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎంపీ అభ్యర్థి పోరిక బలరాం నాయక్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలన్నారు. బీజేపీ, బీఆర్ఎస్‌లకు ఓటు అడిగే హక్కులేదన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్టీ సెల్ జిల్లా నాయకులు భాస్కర్ నాయక్, కాంగ్రెస్ గ్రామ ఉపాధ్యక్షులు సురేష్ నాయక్, పార్టీ కార్యకర్తలు రాజు, హత్తి రామ్, హచు సూర్య శ్రీరామ్, తదితరులు పాల్గొన్నారు.

పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్‌దే గెలుపు

• మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు

నవతెలంగాణ-తొర్రూర్ రూరల్



పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీదే గెలుపు అని, మేము ప్రతిపక్షంలో ఉన్నప్పటికీ తెలంగాణ ప్రజల ప్రయోజనాలు, మనోభావాలు కాపాడేందుకు పని చేస్తామని మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అన్నారు. పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా పాలకుర్తి నియోజకవర్గంలోని తొర్రూరు మండల పరిధిలోని మడూర్, వెలికట్ట, భూక్యాతండా, పెద్దమంగ్యాతండా, టీక్యతండా, చింతలపల్లి కొమ్మనపల్లి తండా, హచ్చుతండా,గుర్తురు, కంఠాయపాలెం ఫతేపురం, పొలెపల్లి, మాటేడు, చెర్లపాలెం, గోపాలగిరి, చీకటాయపాలెం, హరిపిరాల, కర్కాల, వెంకటాపురం, అమర్‌సింగ్ తండా, దుబ్బ తండా గ్రామాల బీఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తల సమావేశంలో మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు, మాజీ శాసనసభాపతి సిరికొండ మధుసూదన చారి పాల్గొని పార్టీ శ్రేణులకు దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతిపక్షంలో ఉన్నప్పటికీ తెలంగాణ ప్రజల ప్రయోజనాలు మనోభావాలు కాపాడడం కోసం బీఆర్ఎస్ పనిచేస్తుందని,తెలంగాణలో అభివృద్ధి సంక్షేమం ఇలాగే కొనసాగాలని.. లేని పక్షంలో ప్రజల పక్షాన పోరాటం చేస్తామని ఎర్రబెల్లి దయాకర్ రావు అన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి 4నెలలలోపే బీఆర్ఎస్ లేని లోటు కనబడుతుందని అన్నారు. ఈ పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ 8 నుండి 10 సీట్లు వస్తున్నాయని సర్వేలు చెబుతున్నాయి. బీఆర్ఎస్ అభ్యర్థి మారేపల్లి సుధీర్ కుమార్‌ని గెలిపించాలని పిలుపు నిచ్చారు. కడియం శ్రీహరి బీఆర్ఎస్ పార్టీకి చేసిన మోసానికి శాశ్వతంగా తన రాజకీయ సమాధి తప్పదు..బిజెపిలో చేరిన ఆరూరి రమేష్ వర్ధన్నపేట ప్రజలను మోసం చేశాడని అన్నారు. మోసం చేసిన వాళ్లకు ఓటుతో సమాధానం చెప్పాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ తూర్పాటి చిన్న అంజయ్య, జెడ్పి ఫ్లోర్ లీడర్ మంగళపెల్లి శ్రీనివాస్, మండల పార్టీ అధ్యక్షుడు పసుమర్తి సీతారాములు, పోనుగోటి సోమేశ్వరరావు, కుర్ర శ్రీనివాస్ గౌడ్,మాజీ సర్పంచులు, ఎంపీటీసీలు, గ్రామాధ్యక్షులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



జిల్లాను అగ్రభాగంలో ఉంచాలి

• డిఎంహెచ్‌వో కళావతి భాయ్

నవతెలంగాణ-మహబూబాబాద్


జాతీయ ఆరోగ్య కార్యక్రమాల అమలులో మహబూబాబాద్ జిల్లాను అగ్ర బాగాన ఉంచాలని జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ బి.కళావతి బాయి పేర్కొన్నారు. గురువారం జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ కార్యాలయంలో ప్రోగ్రాం అధికారులతో నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆమె మాట్లాడుతూ రానున్న రోజులలో ఎండల తీవ్రత 44 డిగ్రీల పైకి చేరే అవకాశాలు ఉన్నట్లు జిల్లాలోని ప్రజలకు హీట్ వేవ్ పై క్షేత్రస్థాయిలో అవగాహన కల్పించాలని, ఓఆర్ఎస్, జింక్ కార్నర్లను ఏర్పాటు చేయాలని, జాతీయ ఉపాధి హామీ పథకం కింద పని చేసే కార్మికుల పట్ల శ్రద్ధ వహించి ఓఆర్ఎస్ పాకెట్లను అందుబాటులో ఉంచాలని పేర్కొన్నారు. జాతీయ క్షయ వ్యాధి నివారణ కార్యక్రమంలో భాగంగా రానున్న రోజులలో 18 సంవత్సరాల లోపు వయసున్న వారికి 18 కిలోల బరువు తక్కువగా ఉంటే బీసీజీ వ్యాక్సిన్ వేయవలసిన ఆవశ్యకత ఉందని దానికి సంబంధించిన ప్రణాళికలను రూపొందించాలని, ప్రభుత్వ జనరల్ హాస్పిటల్ నందు న్యూట్రిషనల్ రిహాబిటేషన్ సెంటర్‌కు కావలసిన ఏర్పాట్లను చేయాలని పేర్కొన్నారు.జిల్లాలో సిజేరియన్ కాన్పుల శాతంఎక్కువగా ఉందని ఆందోళన వ్యక్తపరుస్తూ తల్లుల సమావేశంలో నార్మల్ డెలివరీపై అవగాహన కల్పించాలని ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డిఎంఎంహెచ్‌వోలు డాక్టర్ అంబరీష, డాక్టర్ మురళీధర్, డాక్టర్ సుధీర్ రెడ్డి, డాక్టర్ నాగేశ్వర రావు, డాక్టర్ విజయ్ కుమార్, డాక్టర్ శ్రవణ్, డిప్యూటీ మాస్ మీడియా అధికారి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

కావ్యను భారీ మెజార్టీతో గెలిపించాలి : ఝాన్సీ రెడ్డి

నవతెలంగాణ-తొర్రూరు

ఈనెల13న జరిగే వరంగల్ పార్లమెంట్ ఎన్నికల్లో బిఆర్ఎస్, బిజెపి అభ్యర్థులను చిత్తుగా ఓడించి కాంగ్రెస్ అభ్యర్థి కడియం కావ్యను భారీ మెజార్టీతో గెలిపించాలని కాంగ్రెస్ పాలకుర్తి నియోజకవర్గ ఇన్చార్జి హనుమాండ్ల ఝాన్సీరాజేందర్‌రెడ్డి అన్నారు.కాంగ్రెస్ పట్టణాధ్యక్షుడు సోమ రాజశేఖర్ ఆధ్వర్యంలో గురువారం వరంగల్ పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి కడియం కావ్య గెలుపు కోరుతూ పట్టణ కేంద్రంలోని బీరప్ప ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి 11,12 వార్డులలో ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఝాన్సీ రెడ్డి మాట్లాడుతూ కేంద్రంలో బీజేపీ ప్రభుత్వాన్ని గద్దె దింపాలని, బిజెపి, బిఆర్ఎస్ పార్టీలు ఒక్కటేనని, రెండు పార్టీలు కలసి దేశం, రాష్ట్రంలో ప్రజల మధ్య ద్వేషాన్ని రగిలించి దేశాన్ని మతాలు, కులాలు ప్రాంతాల వారిగా విభజించి పరిపాలన కొనసాగిస్తూ ప్రజల జీవితాలతో ఆడుకుంటూ పైశాచిక ఆనందాన్ని పొందుతున్నాయని తెలిపారు. కుటుంబ నియంతృత్వ పరిపాలన సాగించిన కెసిఆర్‌ను అసెంబ్లీ ఎన్నికలలో ఇంటికి సాగనంపినట్లే మతతత్వ బీజేపీ పార్టీని మే 13న జరిగే లోకసభ ఎన్నికలలో ఓడించి ఇంటికి పంపి, కాంగ్రెస్ పార్టీని ఆదరించి లౌకిక, ప్రజాస్వామ్య ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసుకునేలా ప్రజలు ఆలోచన చేయాలని కోరారు. విభజన చట్టంలోని హామీలు నెరవేరాలంటే కాంగ్రెస్ అధికారంలోకి రావాల్సిన అవసరం ఉందని తెలిపారు. వరంగల్ కాంగ్రెస్ పార్లమెంట్ అభ్యర్థి కావ్యకు పాలకుర్తి నియోజకవర్గంలో లక్ష ఓట్ల పైగా మెజార్టీ వచ్చేలా కార్యకర్తలు సైనికుల వలె పని చేయాలని పిలుపు నిచ్చారు.ఈ కార్యక్రమంలో టిపిసిసి మాజీ సభ్యుడు కేతిరెడ్డి నిరంజన్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ మంగళపల్లి రామచంద్రయ్య, వైస్ చైర్మన్ జీనుగా సురేందర్ రెడ్డి, నియోజకవర్గ ఇన్చార్జి పెదగాని సోమయ్య, కౌన్సిలర్లు భూసాని రాము, దొంగరి రేవతి, యూత్ జిల్లా ప్రధాన కార్యదర్శి రాజేష్ యాదవ్,యూత్ పట్టణాధ్యక్షుడు మహేష్ యాదవ్, ధరావత్ సోమన్న, గంజి దేవేందర్ రెడ్డి, ప్రసాద్ రెడ్డి, వెంకటాచారి, అలువాల సోమయ్య, దొంగరి శంకర్, బిజ్జాల అనిల్, వెంకన్న యాదవ్, రవి, రమేష్, వినోద్ కుమార్, జలగం వెంకన్న, కృష్ణమూర్తి, ప్రవీణ్ రెడ్డి, రోహిన్, మధు, మహేశ్వరి,రాణి, అనిత, యశోద పాల్గొన్నారు.

కాంగ్రెస్ అధికార ప్రతినిధిగా 'ముత్తినేని'



కాంగ్రెస్ పాలకుర్తి నియోజకవర్గం అధికార ప్రతినిధిగా సీనియర్ నాయకులు ముత్తినేని సోమేశ్వరరావు నియమితులయ్యారు. ఈ మేరకు ఏఐసీసీ అధికార ప్రతినిధి, టీపీసీసీ మీడియా వ్యవహారాల ఇన్చార్జ్ సుజాత పాల్ గురువారం నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ముత్తినేని మాట్లాడుతూ పార్టీ అప్పగించిన బాధ్యతను అంకితభావంతో నిర్వర్తిస్తానని, కాంగ్రెస్ అభివృద్ధికి కృషి చేస్తానని, ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకు వెళ్తానని తెలిపారు. నియామకానికి సహకరించిన జనగామ డిసిసి అధ్యక్షులు కొమ్మూరి ప్రతాప్ రెడ్డి, కాంగ్రెస్ వరంగల్ పార్లమెంట్ ఇన్చార్జ్ కత్తి వెంకటస్వామిలకు కృతజ్ఞతలు తెలిపారు.

ఇటుక బట్టీల చాటున అక్రమ వ్యాపారం..!

• కోడిపందాలు, గంజాయి అక్రమ రవాణా

నవతెలంగాణ-తొర్రూర్ రూరల్



తొర్రూర్ డివిజన్ పరిధిలో పలు గ్రామాల్లో ఇటుక బట్టీల చాటున అక్రమ వ్యాపారం యథేచ్ఛగా సాగుతోంది. కోడి పందాలు, గంజాయి కొకెన్ తదితర మత్తు పదార్థాలను అక్రమంగా రవాణా చేస్తున్నారు. డివిజన్‌లోని వరంగల్ ఖమ్మం ప్రధాన రహదారిపై ఊరికి దూరంగా తొర్రూర్ మహబూబాబాద్ ప్రధాన రహదారిపై రోడ్డుకిరువపులా ఇటుక బట్టీలు ఏర్పాటు చేస్తూ ప్రయాణికులకు పొగ, దుమ్ము, ధూళితో ఇబ్బందులకు గురి అవుతున్న పట్టించుకున్న నాథుడే కరువయ్యాడు. గత నెల క్రితం డివిజన్‌లోని తొర్రూర్, నెల్లికుదురు మండలాల మధ్య ఉన్న ఆకేరు వాగు వద్ద నిర్వహించిన కోడిపందాల ఆటలలో పోలీసులు 30 కోళ్లు, 3 లక్షల రూపాయలు, 30 బైకులు, మూడు కార్లు సీజ్ చేశారు. ఇది ఇక్కడి వరోకు అధికారులకు తెలిసింది. కానీ ఇక్కడ తయారు చేసిన ఇటుకలను హైదరాబాద్, వరంగల్ తదితర ప్రాంతాలకు లారీలలో రవాణా చేస్తూ ఇటుకల మధ్యన గంజాయి తదితర మత్తు పదార్థాలను రవాణా చేస్తున్నట్లు విశ్వసనీయ వర్గాల ద్వారా చుట్టుపక్కల రైతుల ద్వారా తెలుస్తోంది. ఊరుకు దూరంగా ఇటుక బట్టీలు ఏర్పాటు చేయడంతో ఎవరు అధికారులు పర్యవేక్షణ చేయక ఇటుక బట్టీల చాటున అక్రమ వ్యాపారం మూడు పువ్వులు ఆరు కాయలుగా కొనసాగుతోంది. ఇతర రాష్ట్రాలకు చెందిన వారు ఇక్కడికి వచ్చి ఇటుక వ్యాపారం చేయడంతో పాటు గ్రామాల్లోని కొంత మంది వ్యక్తులను వారికి అనుకూలంగా మార్చుకుంటూ వారికి కొంత డబ్బులు ముట్ట చెబుతూ వారు చేసే వ్యాపారానికి అడ్డు అదుపు లేకుండా పోతుందని సంబంధిత ఇటుక బట్టీల గ్రామాల ప్రజలు తెలుపుతున్నారు. ఇప్పటికైనా అధికారులు పర్యవేక్షించి ప్రధాన రహదారిపై ఏర్పాటు చేసిన ఇటుక బట్టీలను దూరంగా పంపించాలని, ఇటుక బట్టీల చాటున జరుగుతున్న అక్రమ వ్యాపారాలను వెలికి తీసి చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.



ప్రతి అభ్యర్థిని ఒకే తరహాలో చూడాలి

• సీనియర్ డిప్యూటీ ఎన్నికల కమిషనర్ నితీష్ వ్యాస్

• వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న అధికారులు

నవతెలంగాణ-మహబూబాబాద్

లోక్‌సభ ఎన్నికల విధులను ప్రతి ఒక్కరు నిష్పక్షపాతంగా నిర్వహించాలని, పోటీ చేస్తున్న ప్రతి అభ్యర్థిని ఒకే తరహాలో చూడాలని సీనియర్ డిప్యూటీ ఎన్నికల కమీషనర్ నితేష్ వ్యాస్ అన్నారు. గురువారం న్యూ ఢిల్లీ నుంచి సీనియర్ డిప్యూటీ ఎన్నికల కమిషనర్ నితేష్ వ్యాస్ ఎన్నికల పోలింగ్ నిర్వహణ, సన్నద్ధతపై నిర్వహించిన వీడియో సమావేశంలో హైదరాబాద్ నుండి రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్‌రాజ్ రాష్ట్రస్థాయి ఉన్నతాధికారులతో కలిసి పాల్గొనగా, మహబూబాబాద్ జిల్లా వీడియో కాన్ఫరెన్స్ సమావేశం మందిరం నుండి జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి అద్వైత కుమార్ సింగ్, ప్రధాన పరిశీలకులు రచిత్ రాజ్, వ్యయ పరిశీలకులు రమకాంత ధృపాటి, ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్, అదనపు సహాయ రిటర్నింగ్ అధికారి యం.డేవిడ్‌లతో కలిసి పాల్గొన్నారు. సీనియర్ డిప్యూటీ ఎన్నికల కమీషనర్ నితేష్ వ్యాస్ మాట్లాడుతూ పార్లమెంట్ ఎన్నికల సమయంలో పారదర్శకంగా విధులు నిర్వహించాలని, అందరినీ సమానంగా చూడాలని ఎవరి పట్ల పక్షపాతంతో వ్యవహరించడం చేయవద్దని తెలిపారు.ఎన్నికల విధులు భారత ఎన్నికల కమిషన్ నిర్దేశించిన మార్గదర్శకాల ప్రకారం పక్కాగా జరగాలని, ఎక్కడా ఏచిన్న పొరపాటు రాకుండా అప్రమత్తంగా విధులు నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. అదనపు బ్యాలెట్ యూనిట్ల ఎఫ్ఎల్‌సి, ర్యాండమైజేషన్ ప్రక్రియ పూర్తి చేయాలని, వంద శాతం ప్రతి ఓటరుకు ఓటర్ సమాచార స్లిప్పు పంపిణీ చేయాలని, పోలింగ్ సిబ్బందికి అవసరమైన మౌళిక వసతులు కల్పించాలని, డబ్బు, మద్యం పంపిణీ జరగకుండా పక్కా నిఘా ఏర్పాటు చేయాలన్నారు. సి విజల్ యాప్‌ను ప్రజల్లోకి వతీసుకుని వెళ్ళాలని తెలిపారు.

ఈవీఎం రాండమైజేషన్ పూర్తి...

జిల్లా కలెక్టర్ వీడియో కాన్ఫరెన్స్ హాలులో మొదటి సప్లిమెంటరీ ఈవీఎం రాండమైజేషన్‌లో చేయడం పూర్తి అయిందని జిల్లా ఎన్నికల అధికారి అద్వైత్ కుమార్ సింగ్ తెలిపారు. ఈ రాండమైజేషన్‌లో జనరల్ అబ్జర్వర్ రచిత్ రాజ్ ఆధ్వర్యంలో రాజకీయ పార్టీల ప్రతినిధులతో పాటు జిల్లా ఎన్నికల అధికారి అద్వైత్ కుమార్ సింగ్ సప్లమెంటరీ రాండమైజేషన్ నిర్వహించారు. మహబూబాబాద్ పార్లమెంట్ పరిధిలోని 101-డోర్నకల్, 264 పోలింగ్ కేంద్రాల్లో 364 యూనిట్స్, 102 మహబూబాబాద్‌లో 287 పోలింగ్ కేంద్రాల్లో 396 యూనిట్లను మొదటి ర్యాండమైజేషన్ లోనే మొత్తం 760 యూనిట్ల కేటాయించారు. గురువారం నిర్వహించినమొదటి సప్లిమెంటరీ రాండమైజేషన్‌లో అదనంగా డోర్నకల్‌కు 331, మహబూబాబాద్‌కు 359 యూనిట్లు కేటాయించడం జరిగిందని జిల్లా ఎన్నికల అధికారి పేర్కొన్నారు.ఈ ప్రక్రియలో ఎక్స్పెండించర్ నోడల్ అధికారి వెంకటేశ్వర్లు, ఎన్నికల విభాగం సిబ్బంది పాల్గొన్నారు.

ఖర్చుల రిజిస్టర్లు పరిశీలనకు తేవాలి...

మహబూబాబాద్ లోక్‌సభ సాధారణ ఎన్నికలల్లో పోటీ చేయు అభ్యర్థులు ఖర్చుల రిజిస్టర్లు పరిశీలనకు తేవాలని మహబూబాబాద్ పార్లమెంట్ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ నేడు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అభ్యర్థుల వ్యయ వివరాల మొదటి పరిశీలన మే 3న, రెండో పరిశీలన మే 7న, అలాగే మూడో పరిశీలన మే 11న ఎన్నికల వ్యయ పరిశీలకులు ఉమాకాంత ధృపాటి నిర్వహించనున్నారని తెలిపారు. జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని సమావేశపు హాలులో పైన తెలిపిన తేదీల్లో ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు వ్యయ పరిశీలకులు ఉమాకాంత ధృపాటి అందుబాటులో ఉంటారని ఆయన పేర్కొన్నారు. అభ్యర్థులు లేదా అభ్యర్థుల తరుపున వారి ఏజెంట్లు సంబంధిత వ్యయ రిజిష్టర్లతో హాజరుకావాలన్నారు. హాజరు కాని పక్షంలో ఎన్నికల సంఘం మార్గదర్శకాల మేరకు ప్రజా ప్రాతినిధ్య చట్టం ప్రకారం తగు చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు.

మురళీకృష్ణ గెలుపు కోసం కృషి చేయాలి



బయ్యారం : మహబూబాబాద్ పార్లమెంటు నియోజకవర్గ సిపిఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ అభ్యర్థి మోకాళ్ళ మురళీకృష్ణ గెలుపు కోసం కార్యకర్తలు కృషి చేయాలని సిపిఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ కేంద్ర కమిటీ కార్యదర్శి సాదినేని వెంకటేశ్వరరావు పిలుపునిచ్చారు.గురువారం మండలకేంద్రంలోని గడ్డం వెంకట్రామయ్య విజ్ఞాన కేంద్రంలో జరిగిన మండల న్యూడెమోక్రసీ రాజకీయాల్లో డబ్బు, కులం, ఆధిపత్యవాద ప్రభావాలు బాగా పెరిగిపోయాయని, వాటిని ఎదుర్కొని నిలబడడం సామాన్యులకు, విప్లవసంస్థలకు కష్ట సాధ్యమవుతుందని అన్నారు. ఎన్నో త్యాగాలు చేసి ఈ ప్రాంతంలో ప్రజల జీవన ప్రమాణాల పెరుగుదల కోసం పాటుపడిన విప్లవ పార్టీ అభ్యర్థి మురళీకృష్ణను గెలిపించాలని ఆయన కోరారు. ఈసమావేశంలో అభ్యర్థి మోకాళ్ళ మురళీక్రిష్ణ, సిపిఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి గౌని ఐలయ్య, న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి బండారి ఐలయ్య, పార్టీ నాయకులు జడ సత్యనారాయణ, నందగిరి వెంకటేశ్వర్లు, యాకన్న, మాధంశెట్టి నాగేశ్వరరావు, మేకపోతుల నాగేశ్వరరావు, బానోత్ నర్సింహ, హెూలీ, పాయం సమ్మయ్య, తొగరు కొమరయ్య, అరెం కోటమ్మ మేరుగుమల్ల శంకర్, అవిరే నారాయణ, రామచంద్రపు మురళి, నేతకాని రాకేశ్ తదితరులు పాల్గొన్నారు.

గుడుంబా స్థావరాలపై ఎక్సైజ్‌శాఖ దాడులు

- పలువురుపై కేసులు నమోదు, నాటుసారాయి స్వాధీనం

నవతెలంగాణ-మల్హర్‌రావు



మండలంలోని పలు గ్రామాల్లో అక్రమంగా గుడుంబా తయారీ, అమ్మకాలు విస్తృతంగా సాగుతున్నాయనే సమాచారం మేరకు భూపాలపల్లి జిల్లా ఎక్సైజ్‌శాఖ ఉన్నతాధికారులు కాటారం ఎక్సైజ్ శాఖ డిటిఎఫ్ ఆధ్వర్యంలో గురువారం మండలంలోని ఆన్‌సాన్‌పల్లి, నాచారం గ్రామాల్లో గుడుంబా స్థావరాలపై దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో నలుగురు గుడుంబా నిర్వాహకులపై కేసులు నమోదు చేసి ఒక వ్యక్తిని అదుపులోకి తీసుకున్నారు. 40 లీటర్ల నాటుసారాయి,1950 లీటర్ల బెల్లం, చక్కెర పానకాన్ని ధ్వంసం చేసినట్లు తెలిపారు.ఈ దాడుల్లో ఎక్సైజ్ అధికారులు వి శ్రీనివాస్, టి నరేందర్, రాజ సమ్మయ్య, బి కిష్టయ్య, సిబ్బంది పాల్గొన్నారు.

ఉపాధి హామీ కూలీకి గాయాలు

- అప్రమత్తమైన అధికారులు

నవతెలంగాణ-గణపురం



గణపురం మండల కేంద్రంలోని గణపసముద్రం చెరువులో జరుగుతున్న పూడికతీత పనుల్లో మోటపోతుల రాజేశ్వరి అనే కూలీకి మట్టి పెడ్డ పడి గాయాలైన ఘటన గురువారం జరిగింది. వివరాల్లోకెళ్తే.. గణపసముద్రం చెరువులో ట్రాక్టర్‌లో మట్టి పోస్తుండగా ప్రమాదవశాత్తు మట్టి పెడ్డ రాజేశ్వరిపై పడగా కాలు విరిగింది. తోటి కూలీలు ఫీల్డ్ అసిస్టెంట్ దూలం శ్రీదేవి హుటా హుటిన ఆమెను ప్రయివేట్ ఆస్పత్రికి తరలించారు. అక్కడి నుండి వరంగల్ లోని ఒక ప్రైవేట్ ఆస్పత్రికి తరలించారు. రాజేశ్వరి కాలు విరిగడంతో ఎంపీడీవో భాస్కర్, ఇన్‌చార్జి ఏపీవో రాజు, పంచాయతీ కార్యదర్శి విజేందర్, టెక్నికల్ అసిస్టెంట్ శ్రావణ్ కుమార్ అప్రమత్తమై రాజేశ్వర్‌కి న్యాయం చేస్తామని జిల్లా అధికారులకు తెలియజేసినట్లు వారు తెలిపారు.

ప్రతిభకు పట్టం

నవతెలంగాణ-మంగపేట



ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షల ఫలితాల్లో అద్భుత ప్రతిభ కన బరచి జిల్లా ర్యాంకులను సొంతం చేసుకున్న ఎక్కటి సరోజని శేషారెడ్డి ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులకు అరుదైన గౌరవం దక్కినట్లు కళాశాల ప్రధానాచార్యులు గూళ్ల వెంకటయ్య తెలిపారు. ప్రతిభకు పట్టం కడుతూ జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి గురువారం కలెక్టర్ కార్యాల యంలో వారిని సన్మానించారు. ద్వితీయ సంవత్సరం విద్యార్థి షేక్ సనా ఎంపిసీలో 1000 మార్కులకు గాను 967 మార్కులు సాధించి జిల్లా ప్రథమ ర్యాంకు పొందాడు. ఇదే కళాశాలకు చెందిన సీఈసీ విద్యార్థి కల్లెబోయిన మనోజ్ కుమార్ 1000 మార్కులకు 755 మార్కులతో సీఈసీలో జిల్లా టాపర్‌గా నిలిచాడు. సదరు విద్యార్థులనుకు ప్రశంసా పత్రాలు, మెమొంటోలు అందజేసి సత్కరించారు. విద్యార్థులకు అరుదైన గౌరవం దక్కడం పట్ల ప్రిన్సిపాల్ గూళ్ల వెంకటయ్య, కళాశాల అధ్యాపకులు రేణుకాదేవి, జ్యోతిర్మయి, అనిల్ కుమార్, రవీంద్ర నాయక్, శ్రీనివాస్, లక్ష్మణ, చిరంజీవి,రాజు, వైష్ణవి, వందన, లక్ష్మీ లు హర్షం వ్యక్తం చేశారు.

విశిష్ట సేవలకు పురస్కారం

నవతెలంగాణ-మంగపేట



బోధనలో రాణిస్తూ ఉత్తమ ఫలితాలను అందిస్తున్న ఎక్కటి సరోజని శేశారెడ్డి ప్రభుత్వ జూనియర్ కళాశాల భౌతిక శాస్త్ర అధ్యాపకుడు మండల సంతోష్ కుమార్ విశిష్ట సేవలకు గుర్తిస్తూ ఉత్తమ అధ్యాపక అవార్డును, ప్రశంసా పత్రాన్ని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి గురువారం కలెక్టర్ కార్యాలయంలో అందజేసినట్లు సంతోష్ కుమార్ తెలిపారు. మూడేండ్లుగా వార్షిక పరీక్షల ఫలితాల్లో భౌతిక శాస్త్రంలో విద్యార్థులు వందకు వంద శాతం ఫలితాలు సాధిస్తుండటంతో గుర్తించిన కలెక్టర్ సత్కరించి ఉత్తమ అధ్యాపకునిగా ప్రశంసా పత్రం, మెమోంటోను అందజేసినట్లు తెలిపారు. అనంతరం సంతోష్ కుమార్‌ను కళాశాల ప్రిన్సిపాల్ గూళ్ళ వెంకటయ్య, అధ్యాపకులు హర్షం అభినందించారు.

మల్లూరు ఇన్‌చార్జి ఈఓగా మహేష్

నవతెలంగాణ-మంగపేట

మండలంలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీ మల్లూరు హేమాచల లక్ష్మీ నరసింహ స్వామి దేవస్థానం ఇన్చార్జి (ఈఓ) కార్యనిర్వాహణ అధికారిగా భూపాలపల్లి జిల్లా రేగొండ మండలంలోని కొడ వటంచ లక్ష్మీ నరసింహ స్వామి ఆలయ కార్యనిర్వాహణ అధికారి ఎస్. మహేష్‌ను నియమించినట్లు మల్లూరు ఆలయ వర్గాలు ప్రకటనలో తెలిపాయి. కొంత కాలంగా అనారోగ్యంతో బాధ పడుతున్న ప్రస్తుత ఈఓ సత్యనారాయణ రెండు నెలలు సెలవు పెట్టుకున్న నేపథ్యంలో మహేష్‌కు భాధ్యతలను అదనంగా అప్పగించినట్లు వారు తెలిపారు.



ఘనంగా పదహారు పండుగ

నవతెలంగాణ-మహదేవపూర్

మహదేవపూర్ మం డలంలోని కాళేశ్వర ముక్తీశ్వర స్వామి ఆలయ అనుబంధ దేవాలయమైన రామాల యంలో శ్రీరామనవమి సందర్భంగా సీతారాముల కల్యా ణం నిర్వహించి గురువారం నాటికి పదహారు రోజులు అయింది. దీంతో ఆలయాధికారులు పదహారు పండుగ నిర్వ హించారు. ఆలయ అర్చకులు ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ సూపరింటెండెంట్ బుర్రి శ్రీనివాస్, అర్చకులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



కాంగ్రెస్ తోనే దేశాభివృద్ధి సాధ్యం

- పీఏసీఎస్ చైర్మెన్ పన్నాల ఎల్లారెడ్డి

నవతెలంగాణ-గోవిందరావుపేట

కాంగ్రెస్ పార్టీ తోనే దేశ అభివృద్ధి సాధ్యమని పీఏసీఎస్ చైర్మన్ పన్నాల ఎల్లారెడ్డి అన్నారు. గురువారం మండలం లోని పస్రా గ్రామంలో కాంగ్రెస్ పార్టీ తరఫున బలరాంనాయక్ గెలుపును ఆశిస్తూ విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎల్లారెడ్డి మాట్లాడుతూ పది సంవత్సరాల కాలంలో అన్ని రంగాల్లో భారత్ వెనకబడిపోయిందని అందుకు కారణం కూడా ప్రజలకు తెలుసని అన్నారు. అభివృద్ధి చెందుతున్న దేశాల సరసన ఉండాల్సిన భారత్ ఇప్పుడు వెనుకబడి పోవడానికి మతోన్మాద పార్టీలే కారణమని అన్నారు. మధ్య తరగతి దిగువ తరగతి ప్రజానీకానికి గత పది సంవత్సరాల కాలంలో ఒరిగింది ఏమీ లేదని అన్నారు. అంబానీ, అదాని వంటి బడా పారిశ్రామికవేత్తలకే లాభం చేకూరిందని అన్నారు. పేదలను ఆర్థికంగా దివాలా తీయించి బడా పారిశ్రామికవేత్తలకు ప్రభుత్వం రెడ్ కార్పెట్ పరిచిందని అన్నారు. గత ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీకి బుద్ధి చెప్పినట్లే ఈసారి పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీ ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెప్పే విధంగా కాంగ్రెస్ పార్టీని భారీ మెజారిటీతో గెలిపించాలని అన్నారు. మహబూబాబాద్ పార్లమెంటరీ స్థానంలో బలరాంనాయక్ ను అధిక మెజారిటీతో గెలిపించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు కాంగ్రెస్ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఇసుక లారీలతో గాల్లో కలుస్తున్న ప్రాణాలు

- రోజుకొకరు మృతి .. పట్టించుకోని పాలకులు

నవతెలంగాణ-ఏటూరునాగారం ఐటీడీఏ



ఇసుక లారీలతో జాతీయ రహదారులు నెత్తురోడుతున్నాయి. రోజుకొకరు చొప్పున మృత్యువాత పడుతున్నారు. అయిన అధికారుల్లో ఏమాత్రం చలనం లేదు. పోలీస్, రెవెన్యూ, అటవీశాఖ అధికారులకు కనీసం చీమకుట్టినట్లు కూడా కనిపించడం లేదు. ఏటూరునాగారం, మంగపేట, వాజేడు, వెంకటాపురం మండలాల నుండి నిత్యం వందల లారీలు.. ఇసుక క్వారీల నుండి వరంగల్ హైదరాబాద్ ప్రాంతాలకు ఇసుకలోడుతో వెళ్తుంటాయి. ఖాళీ లారీలు కూడా ఇసుక నింపుకోవడానికి ఇదే జాతీయ రహదారిపై వస్తూ ఉంటాయి. కాగా ఇసుక లారీలతో జాతీయ రహదారులన్నీ ఛిద్రంగా మారాయి. రోడ్లన్నీ గుంతలుగా ఏర్పడి నిత్యం ప్రమాదాలు కొనసాగుతున్నాయి. కార్లలో ప్రయాణించే వారికి కూడా ప్రమాదాలు తప్పడం లేదు. బాటసారులు,ద్విచక్ర వాహనదారులు అరచేతిలో ప్రాణాలు పెట్టుకుని రహదారిపై ప్రయాణించాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఇక సాయంత్రం అయితే ఇసుక లారీ డ్రైవర్ల ఆగడాలకు హద్దు అదుపు లేకుండా పోతోంది. సాయంత్రం 6 దాటితే ఇసుక క్వారీల్లో ఇసుక లోడింగ్ ని నిలిపి వేయాలి. కానీ ఇసుక క్వారీ నిర్వాహకులకు పోలిస్, అటవీశాఖ, రెవెన్యూ టిఎస్ఎండిసి అధికారుల ఆశీస్సులు ఉండడంతో అర్ధరాత్రి కూడా లోడింగ్ జరుగుతోందని సమాచారం. ఇక లారీ డ్రైవర్లు కొన్నిచోట్ల ఆగి మద్యం సేవించి రహదారిపై ఇష్టానుసారంగా లారీలను నడుపుతున్న పరిస్థితి నెలకొంది. దీంతో రోడ్లపై అనేక ప్రమాదాలు జరుగుతున్నాయని, ఈ నెల రోజుల్లోనే అనేక మంది రోడ్ల ప్రమాదంలో ఇసుక లారీలు ఢీకొని చనిపోయిన సంఘటనలు ఉన్నాయని స్థానికులు పేర్కొంటున్నారు. తాజాగా గురువారం ఇసుక లారీ ఢీకొని ఫొటోగ్రాఫర్ మృతి చెందిన సంఘటన మండల కేంద్రంలోని జీడివాగు ప్రాంతం వద్ద చోటుచేసుకుంది. కానీ పాలకులకు, అధికారులకు ఎలాంటి పట్టింపు లేదు. దీంతో ప్రజలు పాలకుల నిర్లక్ష్యంపై ఆరోపణలు చేస్తున్నారు. ఇప్పటికైనా ప్రజల ప్రాణాలు పోకుండా తగు చర్యలు చేపట్టాలని స్థానికులు వేడుకుంటున్నారు.

బీజేపీ, బీఆర్ఎస్‌ను చిత్తుగా ఓడించాలి

- కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి గడ్డం వంశీకి సీపీఐ(ఎం) మద్దతు
- రాష్ట మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు

నవతెలంగాణ-మల్హర్‌రావు



బీజేపీ, బీఆర్ఎస్‌ను పార్లమెంట్ ఎన్నికల్లో చిత్తుగా ఓడించాలని ఐటీ, పరిశ్రమల శాసనసభ వ్యవహారాలశాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు పిలుపునిచ్చారు. కాంగ్రెస్ పార్టీ పెద్దపల్లి ఎంపీ అభ్యర్థి గడ్డం వంశీ, సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వై యాకయ్యతో కలిసి మంథని నియోజకవర్గంలో ప్రచారం నిర్వహించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఇండియా కూటమిలో భాగంగా కాంగ్రెస్ పార్టీకి సీపీఐ(ఎం) మద్దతు పట్ల హర్షం వ్యక్తం చేశారు. గడ్డం వంశీ గెలుపు కోసం కృషి చేయాలని కోరారు. సీపీఐ(ఎం) పెద్దపల్లి జిల్లా కార్యదర్శి వై యాకయ్య మాట్లాడారు . మతతత్వ బీజేపీని ఓడించడానికి ఇండియా కూటమిలో భాగంగానే కాంగ్రెస్ పార్టీకి తమ పార్టీ మద్దతిస్తుందని తెలిపారు. కేంద్రంలో బిజెపి ప్రభుత్వం కులం,మతం ప్రాంతం ,దేవుడి పేరుతో రాజకీయాలు చేస్తూ దేశ ప్రజల మధ్యన అనైక్యతను సృష్టిస్తుందని విమర్శించారు. బిజెపి ప్రభుత్వం వలన భారత రాజ్యాంగానికి ప్రమాదం పొంచి ఉందని అన్నారు. ప్రజల హక్కుల కోసం ప్రశ్నించిన మేధావులను, ఉద్యమకారుల, ప్రొఫెసర్ల పై ఉప చట్టాలు ఉపయోగించి జైల్లో పెడుతున్నారని బీజేపై మండిపడ్డారు. మతతత్వ బిజెపి పార్టీని ఓడించి గడ్డం వంశిని గెలిపించడానికి కృషి చేస్తామని తెలిపారు. సీపీఐ(ఎం) జిల్లా కార్యవర్గ సభ్యులు ఎర్రవెల్లి ముత్యంరావు, ఏ మహేశ్వరి, జిల్లా కమిటీ సభ్యులు వేల్పుల కుమారస్వామి, బూడిద గణేష్, నాయకులు ఆర్ల సందీప్, వేల్పుల సురేష్, గొర్రెంకల సురేష్, ఇరుగురాల ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

కార్పొరేట్ మతతత్వ బీజేపీని ఓడించాలి : సీపీఐ(ఎం)

నవతెలంగాణ-భూపాలపల్లి



కార్పొరేట్ మతతత్వ బీజేపీని ఓడించాలని ఇండియా కూటమి పెద్దపల్లి పార్లమెంట్ ఎంపీ అభ్యర్థి గడ్డం వంశీని అధిక మెజార్టీతో గెలిపించాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి బందు సాయిలు కోరారు. గురువారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండల కేంద్రంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ... బీజేపీ పదేళ్ల పాలనాలో ప్రజాధనం కార్పొరేట్లకు కూడా పెట్టిందే తప్ప ప్రజలకు ఏం చేయలేదని, కార్పొరేట్లకు రాయితీ ఇస్తూ ప్రజల్లో శక్తిని తగ్గించిందని ఆరోపించారు. అభివృద్ధిలో ఇతర దేశాలు పోటీ పడుతున్నాయని, ఆకలి కోసం అలమటిస్తున్న దేశాల్లో మన దేశం కూడా ఉందని తెలిపారు. దేశంలో మతతత్వాన్ని పెంపొందించడంలో పేదరికం పెంచే విషయంలో మహిళలపై దాడులు పెంచే విషయంలో బీజేపీ పోటీ పడుతుందన్నారు. ఏటా రెండు కోట్ల ఉద్యోగాలంటూ అధికారంలోకొచ్చి విస్మరించిందన్నారు. రైతు వ్యతిరేక చట్టాలను తీసుకొచ్చి మోసం చేసిందని, ఢిల్లీలో రైతులు చేస్తున్న నిరసనలను ధర్నాలను తుపాకీ గుండ్లతో ఆపేసి కుట్రలు పన్నుతోందన్నారు. కార్మికులను మహిళలను వ్యవసాయ కూలీలను చివరికి పత్రికా స్వేచ్ఛను కూడా కాలరాస్తుందని మండిపడ్డారు. బిజెపి మళ్లీ గెలిస్తే భారత రాజ్యాంగానికి ప్రమాదం ఉందని అన్నారు. బీజేపీకి ఓటుతోనే బుద్ధి చెప్పాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు పోలం రాజేందర్, కాటారం మండల కార్యదర్శి ఆత్మకూరు శ్రీకాంత్, నాయకులు పోలం చిన్న రాజేందర్, జాడి మల్లేశ్వరి, తరుణ్, సాగర్ లతోపాటు తదితరులు పాల్గొన్నారు.

ములుగు మండలంలో జోరుగా 'కాంగ్రెస్' ఎన్నికల ప్రచారం

నవతెలంగాణ - ములుగు



ములుగు మండలంలో కాంగ్రెస్ నాయకుల పార్లమెంట్ ఎన్నికల ప్రచారం జోరుగా నిర్వహించారు. మంత్రి సీతక్క ఆదేశాల మేరకు కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్ సూచన మేరకు ములుగు మండలం ముద్దునూరు తండా, గుర్తూరు తండా, కోడిసలకుంట గ్రామ పంచాయితీ పరిధిలో ములుగు మండల అధ్యక్షుడు ఎండీ చాంద్ పాషా, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ నల్లెల్ల భరత్ ఆధ్వర్యంలో గురువారం పార్లమెంట్ ఎన్నికల ప్రచారం చేశారు. ముఖ్య అతిథులుగా టీపీసీసీ సభ్యులు మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ మల్లాడి రాంరెడ్డి ములుగు మండల ఎన్నికల ఇన్చార్జిలు భానోత్ రవిచందర్, ములుగు జిల్లా యూత్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, పీఏసీఎస్ చైర్మన్ బొక్కా సత్తి రెడ్డి పాల్గొని మాట్లాడారు. రాష్ట్రంలో ప్రజలు ఎలాంటి మార్పు కోరుకున్నారో కేంద్రంలో కూడా అలాంటి మార్పు కోరుకుంటున్నారన్నారు. గతంలో కాంగ్రెస్ పార్టీ కేంద్రంలో అధికారం లో ఉన్నప్పుడే ఉపాధి హామీ ప్రారంభించిందన్నారు. ఇప్పుడు కూడా కాంగ్రెస్ పార్టీ అధికారం లోకి రాగానే కూలీల కనీస వేతనం పెంచుతుందనీ, పని దినాలు వంద రోజులకు పెంచుతామని హామీ ఇచ్చారు. రాష్ట్రంలో అమలు పరుస్తున్న ఆరు గ్యారంటీ లతో ప్రజలు సంతోషంగా ఉన్నారన్నారు. కేంద్రంలో కూడా కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే రాహుల్ గాంధీ చెప్పిన ఐదు హామీలు అమలు పరుస్తామన్నారు. రాహుల్ గాంధీని ప్రధానిని చేయడానికి దేశ ప్రజలు ఎంతో ఉత్సాహంగా ఉన్నారని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి పొరిక బలరాం నాయక్‌ను గెలిపిచి పార్లమెంటుకు పంపాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ మావురాపు తిరుపతి రెడ్డి , క్లస్టర్ ఇన్‌చార్జిలు రామకృష్ణ రెడ్డి, సాంబన్న, గ్రామ కమిటీ అధ్యక్షులు, మాజీ సర్పంచ్ లు వార్డు సభ్యులు జిల్లా మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



ఎల్లారెడ్డిపల్లిలో 'ఉపాధి' పనులు ప్రారంభం

నవతెలంగాణ - ములుగు

వెంకటాపూర్ మండలం ఎల్లారెడ్డిపల్లి గ్రామంలో ఎట్టకేలకు ఉపాధి హామీ పనులు తిరిగి ప్రారంభమయ్యాయి. గురువారం ఎల్లారెడ్డిపల్లి గ్రామస్థులకు గ్రామంలోని వివిధ పరిసరాల్లో ఉపాధి పనులు చేపట్టాల్సి ఉండగా అధికారులు అందుకు విరుద్ధంగా వెంకటాపూర్ గ్రామంలోని ఓ చెరువు వద్ద పని కల్పించారు. ఈ క్రమంలో ఎల్లారెడ్డిపల్లి గ్రామస్థులు ఉపాధి హామీలో పనికి వెళ్లేందుకు కొంతమేర ఇబ్బందులు పడ్డారు. దీంతో ఎల్లారెడ్డిపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకుడు వీరబోయిన మధుకర్ యాదవ్ మంత్రి సీతక్కను ములుగులో కలిసి ఉపాధి హామీ పని విషయాన్ని వివరించారు. స్పందించిన ఆమె ఫీల్డ్ అసిస్టెంట్ కి ఫోన్ చేసి వారి ఊరిలోనే ఉపాధి హామీ పనులు చేపట్టాలని సూచించారు. దీంతో అధికారులు గురువారం ఎల్లారెడ్డిపల్లి లోనే ఉపాధి హామీ పనులు చేపట్టారు. ఈ సందర్భంగా ఎల్లారెడ్డిపల్లి గ్రామస్థులు మంత్రి సీతక్క కు కృతజ్ఞతలు తెలిపారు.

ఏటూరునాగారం ప్రభుత్వ కళాశాల విద్యార్థి ప్రతిభ

నవతెలంగాణ - ములుగు



ములుగు జిల్లా కన్నాయిగూడెం మండలం బుట్టాయి గూడెం గ్రామానికి చెందిన కావిరి సమ్మయ్య-పద్మ కుమారుడు రజినీకాంత్ ఇంటర్ ఫలితాల్లో అత్యధిక మార్కు లు సాధించాడు. గురువారం ములుగు జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అభినందించి సన్మానించారు. ఏటూరునాగారం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో రజినీకాంత్ చదువుకొని, గత నెలలో విడుదలైన ఇంటర్మీడియట్ ఫలితాలలో మొదటి సంవత్సరంలో 409/500 మార్కులు, రెండో సంవత్సరంలో 343/500 మార్కులు సాధించి ఏటూరునాగారం కళాశాల హెచ్ఇసీ విభాగంలో ములుగు జిల్లా టాపర్‌గా నిలిచారు.

సర్వసభ్య సమావేశం వాయిదా...

నవతెలంగాణ-మహదేవపూర్

మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో గురువారం జరగాల్సిన మండల సర్వసభ్య సమావేశం (జనరల్ బాడీ మీటింగ్) పార్లమెంట్ ఎలక్షన్ల దృష్ట్యా ఎలక్షన్ కోడ్ అమలులో ఉన్నందున వాయిదా వేసినట్టు ఎంపీపీ రాణి బాయ్ రామారావు ఒక ప్రకటనలో తెలిపారు.

మంగపేటలో దొంగనోట్ల కలకలం !

నవతెలంగాణ-మంగపేట

మండల కేంద్రంలో దొంగనోట్ల చెలామణి వ్యవహారం వ్యాపార వర్గాల్లో కలకలం సృష్టిస్తోంది. మండల కేంద్రానికి చెందిన ఓ ఎలక్ట్రానిక్ వ్యాపారి తన వద్ద గల నగదును ఖాతాలో జమ చేసుకునేందుకు గురువారం బ్యాంక్‌కు వెళ్లగా అందులో ఓ రెండు వందల నోటును బ్యాంక్ అధికారులు నకిలీగా గుర్తించారు. దీనితో అప్రమత్తమైన ఆ వ్యాపారి తనలా ఇతర వ్యాపారులు, సామాన్య ప్రజలు మోస పోవద్దని కోరుతూ దొంగ నోటు ఫోటోను సామాజిక మాధ్యమాల్లో పోస్ట్ చేసి జాగ్రత్తగా ఉండాలని ఆయన సూచించారు.

కడియం కావ్యను అధిక మెజార్టీతో గెలిపించాలి

- ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు

నవతెలంగాణ-భూపాలపల్లి



వరంగల్ పార్లమెంట్ కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి కడియం కావ్యను చేతి గుర్తుపై ఓటు వేసి అధిక మెజార్టీతో గెలిపించాలని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు.గురువారం భూపాలపల్లి మండలంలోని నేరేడుపల్లి, గొర్లవీడు, కొంపల్లి, ఎస్. యం కొత్తపల్లిలి గ్రామాలలో విస్తృతంగా పర్యటించారు. భూపాలపల్లి రూరల్ మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సుంకరి రామచంద్రయ్య అధ్యక్షతన ఆయా గ్రామాలల్లో కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులతో ఏర్పాటు చేసిన సమావేశాలల్లో ఎమ్మెల్యే జీఎస్సార్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశాలల్లో ఎమ్మెల్యే జీఎస్సార్ మాట్లాడుతూ.... మన దేశం కోసం గాంధీ కుటుంబం సర్వం త్యాగం చేసిందని, ఇప్పుడు ఆ కుటుంబం నుండి వచ్చిన రాహుల్ గాంధీ గారిని ప్రధానిని చేయాలని కోరారు. దేశం కోసం నెహ్రూ, ఇందిరా జైలుకు వెళ్లారని, రాహుల్ గాంధీ ది త్యాగాల కుటుంబమని గుర్తు చేశారు. మోదీ పాలనలో సుమారు రూ.100 లక్షల కోట్ల మేర అప్పులు చేశారని తెలిపారు. వరంగల్లో డాక్టర్ కడియం కావ్యను అత్యధిక మెజారిటీ తో గెలిపించుకుందామని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వంద రోజుల్లోనే ఐదు గ్యారంటీలను అమలు చేశామని గుర్తు చేశారు. వచ్చే ఆగస్టు 15న రుణమాఫీని అమలు చేస్తామని ప్రతీ మీటింగ్‌లో ముఖ్యమంత్రి గారు చెప్తున్నప్పటికీ, కొందరు దాన్ని తప్పుదారి పట్టించేలా మాట్లాడుతున్నారని అన్నారు. అటువంటి వారికి ఈ ఎన్నికలలో బుద్ధి చెప్పాలని ఎమ్మెల్యే సూచించారు. ఈ సమావేశాలల్లో ఎమ్మెల్యే వెంట రాష్ట్ర అధికార ప్రతినిధి గాజర్ల అశోక్, భూపాలపల్లి నియోజకవర్గ కో-ఆర్డినేటర్ మార్క విజయ్ లతో పాటు ఆయా గ్రామ ఇంచార్జీలు, గ్రామ కమిటీల అధ్యక్షులు, ముఖ్య నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ఉన్నారు.

'పోలింగ్' పకడ్బందీగా నిర్వహించాలి : చిత్రా మిశ్రా


నవతెలంగాణ - ములుగు



హోమ్ ఓటింగ్, పోస్టల్ బ్యాలెట్ పోలింగ్ పకడ్బందీగా నిర్వహించాలని అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి ఐటీడీఏ పీఓ చిత్రా మిశ్రా అన్నారు. గురువారం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో హోమ్ ఓటింగ్, కమిషనింగ్, ఓటర్ ఫెసిలియేట్ సెంటర్ నిర్వహణపై సెక్టోరల్ అధికారులు, మైక్రో అబ్జర్వర్లు, అసిస్టెంట్ అదనపు కలెక్టర్(స్థానిక సంస్థలు) పి శ్రీజతో కలసి శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ శుక్రవారం నుంచి హోమ్ ఓటింగ్ ప్రక్రియ ప్రారంభం అవుతుందని తెలిపారు. హోమ్ ఓటింగ్ లో భాగంగా 12డి ఫామ్ ద్వారా జిల్లాలో 77 మంది తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నారని, వారి కోసం ప్రత్యేకంగా 14 రూట్స్ ఏర్పాటు చేశామన్నారు. హెూమ్ ఓటింగ్ సిబ్బందికి శుక్రవారం ఉదయం కలెక్టరేట్ కార్యాలయంలో పోలింగ్ సామాగ్రి అందిస్తామన్నారు. ఉదయం ఎనిమిది గంటలకు చేరుకోవాలని, టీంకు కేటాయించిన ప్రత్యేక వాహనాల ద్వారా వారి హెూం ఓటింగ్ ఓటర్ల వద్దకు చేరుకోవాలని అన్నారు. జిల్లా సంక్షేమ భవన్ లో ఏర్పాటు చేసిన ఓటర్ ఫెసిలిటేషన్ సెంటర్‌లో జిల్లాలో 2470 మంది ఓటు హక్కును వినియోగించుకోనున్నారని, సిబ్బంది అప్రమత్తంగా ఉండాలన్నారు. పోలింగ్ ఆరంభం నుండి ముగిసే వరకు సంఘటనలు అన్ని ఎప్పటికప్పుడు తెలియజేయాలని అన్నారు. కార్యక్రమంలో ఆర్డీవో సత్యపాల్ రెడ్డి, పోస్టల్ బ్యాలెట్ నోడల్ ఆఫీసర్ శ్రీపాల్, స్థానిక ఎమ్మార్వో విజయభాస్కర్, ఎన్నికల డిప్యూటీ తహసీల్దార్ విజయ్ కుమార్, మైక్రో అబ్జర్వర్లు, సెక్టార్ ఆఫీసర్లు, ఇతర ఎన్నికల సిబ్బంది పాల్గొన్నారు.

వందేండ్ల వృద్ధుడు మృతి

నవతెలంగాణ-మహదేవపూర్



మృతుడు అంకయ్య (ఫైల్ ఫొటో)

మహదేవపూర్ మండలం రాపల్లికోట గ్రామానికి చెందిన వృద్ధుడు కాట్రేవుల అంకయ్య(100) గురువారం మధ్యాహ్నం వడదెబ్బకు గురై మృతి చెందాడు. మృతుడి బంధువులు తెలిపిన వివరాల ప్రకారం.. వారం రోజుల నుండి తెలంగాణలో వడగాలులతో కూడిన ఎండలు అధికమవడం బుధవారం 45 డిగ్రీల ఉష్ణోగ్రతలు, గురువారం మహదేవపూర్ మండలంలో 48డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదవ్వడంతో రేకుల షెడ్డు కింద పడుకున్న వృద్ధుడు తీవ్ర అవస్థకు గురై మృతిచెందినట్టు తెలిపారు.

ఏఎస్‌యూ కాళేశ్వరం జోనల్ ప్రధాన కార్యదర్శిగా బండి రణదీర్‌రావు

నవతెలంగాణ-మల్హర్‌రావు



ఏఎస్‌యూ కాళేశ్వరం జోనల్ ప్రధాన కార్యదర్శిగా మండల కేంద్రమైన తాడిచెర్ల గ్రామానికి చెందిన బండి రణదీర్‌రావును ఏకగ్రీవంగా నియమించినట్టు ఆల్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ సొసైటీ వ్యవస్థాపక, రాష్ట్ర అధ్యక్షులు లింగమల్ల శంకర్ తెలిపారు. గురువారం నియామక పత్రాన్ని అందజేశారు. అనంతరం రణదీర్‌రావు మాట్లాడుతూ.. బాధ్యతలు అప్పగించిన రాష్ట్ర అధ్యక్షుడు లింగమల్ల శంకర్, జాతీయ సభ్యుడు బండి రాజయ్య, కాళేశ్వరం జోనల్ నాయకులు కుమార్ యాదవ్, బండి సుధాకర్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏడబ్ల్యు జిల్లా అధ్యక్షురాలు కొండ రాజమ్మ,కాటారం సబ్ డివిజన్ అధ్యక్షురాలు కొండూరి మమత, ఏఏప్ యు జిల్లా ఉపాధ్యక్షుడు కొండ్ర సారయ్య, ఏవైయు జిల్లా ఉపాధ్యక్షుడు కేశారపు సురేందర్,ఏవైయు జిల్లా కార్యదర్శి గుగ్గిళ్ల రాజ్ కుమార్,సోషల్ మీడియా ఇంఛార్జి బిర్నేని అఖిల్ పాల్గొన్నారు.

'నిష్పక్షపాతంగా ఎన్నికల విధులు నిర్వహించాలి'

నవతెలంగాణ - ములుగు

లోక్ సభ ఎన్నికల విధులను నిష్పక్షపాతంగా నిర్వహించాలని సీనియర్ డిప్యూటీ ఎన్నికల కమిషనర్ నితేష్ వ్యాస్ అన్నారు. గురువారం న్యూ ఢిల్లీ నుంచి సీనియర్ డిప్యూటీ ఎన్నికల కమిషనర్ నితేష్ వ్యాస్ ఎన్నికల పోలింగ్ నిర్వహణ, సన్నద్ధతపై వీడియో సమావేశంలో హైదరాబాద్ నుండి రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్, రాష్ట్ర స్థాయి ఉన్నతాధికారులతో కలిసిపాల్గొన్నారు. ములుగు జిల్లా వీడియో కాన్ఫరెన్స్ సమావేశం హాలు నుంచి జిల్లా కలెక్టర్ జిల్లా ఎన్నికల అధికారిని ఇలా త్రిపాఠి, ఎస్పి శబరిష్, ఐటీడీఏ పీఓ, అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారిని చిత్ర మిశ్రా, అదనపు కలెక్టర్(స్థానిక సంస్థలు), అదనపు అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారిని పి శ్రీజతో కలిసి పాల్గొన్నారు. నితేష్ వ్యాస్ మాట్లాడుతూ.. పోటీలో ఎక్కువ మంది అభ్యర్థులు ఉన్న నియోజకవర్గాలకు అదనపు బ్యాలెట్ యూనిట్లు చేరుకున్నాయని, ఈవీఎం బ్యాలెట్ యూనిట్ల ఎఫ్‌ఎల్‌సి, ర్యాండమైజేషన్ ప్రక్రియ పూర్తి చేయాలని అన్నారు. ఎన్నికల విధులు నిర్వహించే వారికి పోస్టల్ బ్యాలెట్ అవకాశం కల్పించాలని, హోమ్ ఓటింగ్ ప్రక్రియను మే 8 నాటికి పూర్తి చేయాలన్నారు. లోక్ సభ ఎన్నికల పోలింగ్ కంటే ముందుగానే వంద శాతం ఓటర్ సమాచార స్లిప్పులు అందజేయాలన్నారు. పోలింగ్ కంటే ముందు మాక్ పోల్ నిర్వహించాలన్నారు. ఈవీఎం యంత్రాలు పనితీరు, నిబంధనలపై సెక్టార్ అధికారులకు శిక్షణ అందజేయాలని తెలిపారు. పోలింగ్ రోజున జిల్లా కేంద్రాలలో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయాలని, పోలింగ్ కేంద్రాల వద్ద ఓటర్ల కోసం సహాయ కేంద్రాలు ఏర్పాటు చేయాలని అన్నారు. పోలింగ్ తేది దగ్గరపడుతున్న సమయంలో డబ్బు, మద్యం పంపిణీ జరగకుండా పటిష్ట నిఘా వ్యవస్థ ఏర్పాటు చేయాలని అన్నారు. పోలింగ్ శాతం పెరిగే విధంగా ఓటరు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని అన్నారు. అన్ని సౌకర్యాలు కల్పించి పటిష్ట నిఘా మధ్య లోక్ సభ ఎన్నికలు సజావుగా నిర్వహించాలన్నారు.

జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఇప్పటివరకు 55 శాతం ఓటర్ సమాచార స్లిప్పులు పంపిణీ చేశామన్నారు. ఎన్నికలలో డబ్బు, మద్యం ప్రభావం లేకుండా తనిఖీలు చేపట్టామని అన్నారు. సి విజిల్, 1950 టోల్ ఫ్రీ నెంబర్ ద్వారా వచ్చే ఫిర్యాదులను పరిష్కరిస్తున్నామన్నారు. జిల్లాలో పారదర్శకంగా ఎన్నికలను నిర్వహించేందుకు సన్నద్ధంగా ఉన్నామని తెలిపారు. జిల్లా ఎస్పీ మాట్లాడుతూ పార్లమెంట్ ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించేందుకు కట్టుదిట్టమైన భద్రత వ్యవస్థతోపాటు ఈవీఎం యంత్రాల తరలింపు, డిస్ట్రిబ్యూషన్ కేంద్రాలు, రిసెప్షన్ కేంద్రాల వద్ద బందోబస్తు ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. ఆర్డీఓ కే. సత్యపాల్ రెడ్డి, డీఎస్పీ రవిందర్, తదితరులు పాల్గొన్నారు.



'ర్యాండమైజేషన్' పూర్తి : త్రిపాఠి

జిల్లాకు కొత్తగా వచ్చిన 200 బ్యాలెట్ యూనిట్ల సప్లిమెంటరీ ర్యాండమైజేషన్ ప్రక్రియ పూర్తి చేసినట్లు జిల్లా ఎన్నికల అధికారిని ఇలా త్రిపాఠి తెలిపారు. గురువారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారిని చిత్రా మిశ్రా, అదనపు కలెక్టర్ పి శ్రీజతో కలిసి బ్యాలెట్ యూనిట్ల సప్లిమెంటరీ ర్యాండమైజేషన్ ప్రక్రియ చేపట్టారు. ములుగు అసెంబ్లీ సెగ్మెంట్, మహబూబాబాద్ పార్లమెంట్ పరిధిలో 23 మంది అభ్యర్థులు పోటీలో ఉన్నారని, మొత్తం 2 బ్యాలెట్ యూనిట్లు అవసరం అవుతాయని, 200 బ్యాలెట్ యూనిట్లు కొత్తగా వచ్చాయని అన్నారు. అదనపు బ్యాలెట్ యూనిట్లను కేటాయిస్తున్నామన్నారు. ఆర్డీవో సత్యాపాల్‌రెడ్డి, స్థానిక ఎమ్మార్వో విజయభాస్కర్, ఎన్నికల డిప్యూటీ తహశీల్దార్ విజయ్ కుమార్, తహసీల్దార్ రవీందర్, తదితరులు పాల్గొన్నారు.



ఎన్నికల్లో పీఓలు, ఏపీఓల విధులు కీలకం

జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా

నవతెలంగాణ-భూపాలపల్లి

పోలింగ్ కేంద్రాలలో ఓటర్లు నిష్పక్షపాతంగా ఓటు హక్కు వినియోగించుకోవడంలో పీఓలు, ఏపీఓల విధులు కీలకమని జిల్లా ఎన్నికల అధికారి జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల, మాంటి సోరీ ఉన్నత పాఠశాలలో ప్రిసైడింగ్ అధికారులు, సహాయ ప్రిసైడింగ్ అధికారులకు నిర్వహిస్తున్న శిక్షణా తరగతులను పరిశీలించి మాట్లాడారు. పిఓ, ఏపీఓల విధులపై మాస్టర్ ట్రైనర్స్‌తో శిక్షణా కార్యక్రమం నిర్వహించినట్లు తెలిపారు. ఓటర్లు స్వేచ్ఛగా ఓటు హక్కు వినియోగానికి, బ్యాలెట్, కంట్రోల్ యూనిట్, వివిపాట్ అనుసంధానంపై చేపట్టాల్సిన చర్యలపై అవగాహన కల్పించారు. పోలింగ్ ప్రారంభంలో తీసుకోవలసిన జాగ్రత్తలు, మాక్ పోలింగ్ నిర్వహించే విధానం గురించి వివరించారు. ఓటరు వివరాలు నమోదు చేసే 17ఏ, టెండర్ ఓటు ఫారం 17 సి, పిఓ డైరీ, పిఓ డిక్లరేషన్ తదితర సమయాల్లో జాగ్రత్తలు పాటించాలన్నారు. మాక్ పోలింగ్ ముగిసిన తర్వాత తప్పనిసరిగా సిఆర్‌సి చేయాలన్నారు. వరంగల్ పార్లమెంటు స్థానానికి 42 మంది అభ్యర్థులు పోటీలో ఉన్నారని అన్నారు. మూడు బ్యాలెట్ యూనిట్లు వినియోగించాల్సి ఉన్నట్లు తెలిపారు. 3వ తేదీన ఓపిఓలకు నిర్వహించనున్న శిక్షణా కార్యక్రమం ఉంటుందన్నారు. సిబ్బంది మేనేజ్మెంట్ అధికారులు శామ్యూల్, అవినాష్, బిసి సంక్షేమ అధికారి శైలజ, ఆర్డిఓ మంగిలాల్, ఈడీఎం శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

అధికారంలోకి రాగానే ఉపాధి కూలీలకు రూ.400 : శీనుబాబు

నవతెలంగాణ-మహాదేవపూర్

కాంగ్రెస్ దేశంలో అధికారంలోకి రాగానే ఉపాధి కూలీలకు రూ.400 రోజువారి కూలి అందజేస్తామని మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు సోదరుడు, శ్రీపాద ట్రస్ట్ చైర్మన్ దుద్దిల్ల శీను బాబు అన్నారు. గురువారం పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఉపాధి హామీ కూలీల వద్దకు వెళ్లి గురువారం ప్రచారం నిర్వహించారు. మండల కేంద్రంలో ఆంజనేయ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం పెద్దపల్లి పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి గడ్డం వంశీకృష్ణను గెలిపించాలని కోరారు. కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ప్రతి పంటకు కనీసం మద్దతు ధర, ప్రతి పేద కుటుంబ మహిళకు సంవత్సరం రూ.లక్ష, ఆరోగ్య భీమా రూ.25 లక్షలు, యువతకు 30 లక్షల ఉద్యోగాలు కల్పించడం జరుగుతుందన్నారు. అనంతరం కాటారం మండలంలోని అంకుషాపూర్ గ్రామానికి చెందిన యూత్ కాంగ్రెస్ కాటారం మండల ప్రధాన కార్యదర్శి కర్క ఉమ శంకర్ ప్రమాద వశాత్తు గాయపడ్డాడు. అతనిని శ్రీను బాబు పరామర్శించి ఆరోగ్య పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. కొత్తపల్లి గ్రామానికి చెందిన తోడే రాజిరెడ్డి, సమ్మక్కను పరామర్శించారు. కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వేమునూరి ప్రభాకర్ రెడ్డి, ఎంపీపీ పంతకాని సమ్మయ్య, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు చీమల సందీప్, మహిళా కాంగ్రెస్ మండల అధ్యక్షురాలు జాడి మహేశ్వరి, మాజీ జెడ్పిటిసి ఆంగోత్ సుగుణ, విజయా రెడ్డి, చీమల వెంకట స్వామి, కడారి విక్రమ్, దోమల సమ్మయ్య, పసుల మొగిలి, ప్రభాకర్, తదితరులు పాల్గొన్నారు.

మున్నూరు కాపు సంఘం గ్రామ అధ్యక్షుడిగా చిన్న నర్సింగం

నవతెలంగాణ-గణపురం

మున్నూరు కాపు సంఘం బసవరాజుపల్లి గ్రామ అధ్యక్షునిగా చిన్న నర్సింగంను ఎన్నుకున్నారు. గురువారం బసవరాజు పల్లి గ్రామంలో సంఘం సమావేశం జరిగింది. జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శి పెండల సంపత్ పటేల్, గండు రమేష్ పటేల్ ఆధ్వర్యంలో కమిటీని ఎన్నుకున్నారు అధ్యక్షులుగా జంగిలి చిన్న నర్సింగం పటేల్, ఉపాధ్యక్షులుగా గాజే శ్రీనివాస్ పటేల్, సైన్ల రవి పటేల్, ప్రధాన కార్యదర్శిగా మిట్ట కుమార్ పటేల్, కోశాధికారిగా చింతకుంట్ల రాజు పటేల్, గౌరవ సలహాదారుగా సైన్ల పెద్ద తిరుపతి, సైన్ల చిన్న తిరుపతి, చింతకుంట్ల శ్రీనివాస్, జంగిలి సుధాకర్‌ను ఎన్నుకున్నారు. గౌరవాధ్యక్షులుగా సైన్ల సమ్మయ్య సింగం కొమురయ్య, సమ్మయ్యను ఎన్నుకున్నారు. సంపత్ పటేల్ మాట్లాడుతూ మున్నూరు కాపు సంఘం అభివృద్ధికి కృషి చేస్తానన్నారు.

స్నేహితుని కుటుంబానికి ఆర్థికసాయం

నవతెలంగాణ-గణపురం

మండల కేంద్రానికి చెందిన సీనియర్ జర్నలిస్టు తాళ్లపల్లి రామకృష్ణ గౌడ్ అనారోగ్యంతో మృతిచెందాడు. గురువారం తోటి స్నేహితులు రామకృష్ణ కుటుంబానికి ఆర్థిక సహాయం చేశారు. స్నేహితులు పుప్పాల దీపక్ పటేల్ శశిధర్, ఇమ్మడి సునీల్,లింగంపల్లి చందర్ రావు, అనుముల మల్లయ్య, సంధ్య, లావణ్య, విడిదినేని శంకర్ తదితరులు పాల్గొన్నారు

ఆరూరి రమేష్‌ను ఆదరించాలి : బీజేపీ

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్

ఆరూరి రమేష్ ను అధిక మెజార్టీతో గెలిపించాలని బీజేపీ భూపాలపల్లి పట్టణ అధ్యక్షుడు సామల మధుసూదన్ రెడ్డి అన్నారు. గురువారం భూపాలపల్లి మున్సిపాలిటీ పరిధిలోని 30వ వార్డు 31వ బూత్ రెడ్డి కాలనీలో భూపాలపల్లి అర్బన్ ప్రధాన కార్యదర్శి తుమ్మేటి రామ్‌రెడ్డి ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా సామల మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ...గత ప్రభుత్వాల కంటే ప్రజల బాగు కోరే ప్రభుత్వం బీజేపీ ప్రభుత్వం అన్నారు. అన్ని వర్గాల ప్రజలందరూ ఎంపీ అభ్యర్థి ఆరూరి రమేష్‌ను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బూత్ అధ్యక్షులు సబ్బాని నారాయణ, బానోతు రవి నాయక్ , గిట్ల రాజిరెడ్డి, భీమన్న, వెంకట్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

బీజేపీతోనే దేశ భవిష్యత్ : తేజ రాజు

నవతెలంగాణ-గోవిందరావుపేట

భారతదేశానికి బీజేపీతోనే ఉజ్వల భవిష్యత్, యువతకు ఉపాధి లభిస్తుందని బీజేపీ మండల అధ్యక్షుడు మద్దినేని తేజ రాజు అన్నారు. గురువారం మండలంలో పాపాయిపల్లి బాలాజీ నగర్ సండ్ర గుడెం దుంపెల్లి గూడెం గ్రామాలలో పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఉపాధి కూలీలతో మాట్లాడారు. నేడు అభివృద్ధి చెందుతున్న దేశాల సరసన భారత్ ఉందంటే అది బిజెపితోనే అన్నారు. జిల్లా ఉపాధ్యక్షులు ఏనుగు రవీందర్‌రెడ్డి, కర్ర సాంబశివుడు, కొత్త సుధాకర్‌రెడ్డి, మెరుగు సత్యనారాయణ, లలిత దేవి సింగ్ ,వెంకటరావు తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే పరామర్శ

నవతెలంగాణ-గణపురం

మండలంలోని నగరంపల్లి గ్రామానికి చెందిన బాషబోయిన రాహుల్ విద్యుత్ షాక్‌తో మృతిచెందాడు. బాధిత కుటుంబాన్ని గురువారం భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు పరామర్శించారు. అనంతరం ఘనపురం మాజీ సర్పంచ్ నారగని దేవేందర్ తల్లి సంవత్సరిక కార్యక్రమానికి హాజరయ్యారు. అనంతరం నగరంపల్లి గ్రామానికి చెందిన తోట్ల కుమార్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడగా ఆరోగ్య పరిస్థితి అడిగి తెలుసుకున్నారు.

అధికారులందరూ అప్రమత్తంగా ఉండాలి : డీఎంహెచ్ఓ

నవతెలంగాణ-భూపాలపల్లి



ఈనెల 13న జరగనున్న లోక్‌సభ ఎన్నికల నేపథ్యంలో వైద్యశాఖ అధికారులు అందరూ అప్రమత్తంగా ఉండాలని డీఎంహెచ్‌ఓ సిహెచ్ మధుసూదన్ సూచించారు. గురువారం జిల్లా కేంద్రంలోని వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలో సమీక్ష సమావేశాన్ని నిర్వహించి ఆయన మాట్లాడారు. ఎండలు తీవ్రంగా ఉన్నందున ఈనెల 13న ఎన్నికల సమయంలో పోలింగ్ కేంద్రాల వద్ద ప్రథమ చికిత్స కేంద్రాల్లో ఓఆర్ఎస్ ప్యాకెట్లు సంబంధిత మందులను అందుబాటులో ఉంచాలన్నారు. ఎండ తీవ్రత 45 డిగ్రీలు నమోదవుతున్నందున అప్రమత్తంగా ఉండాలన్నారు. మధ్యాహ్నం వేళల్లో బయటికి రావద్దని, తగు జాగ్రత్త వహించాలని సూచించారు. అన్ని ప్రోగ్రాముల్లో జిల్లా ర్యాంకింగ్ తగ్గిందని, రిపోర్టింగ్ సిస్టం మెరుగు పరచాలని ఆదేశించారు. 16 - 80 సంవత్సరాల్లోపు వారికి బీసీజీ వ్యాక్సినేషన్ మూడు డోసులు ఇవ్వడం జరుగుతుందని అన్నారు. డయాబెటిస్, స్మోకర్స్, టీబి కాంటాక్ట్ పర్సన్స్‌కు ప్రాధాన్యతనిస్తారని తెలిపారు. సాధారణ కాన్పులు ప్రోత్సహించాలని, ఆపరేషన్లు జరిగిన వారి వద్దకు వెళ్లి మొత్తం వివరాలు సేకరించాలన్నారు. ప్రైవేట్ ఆసుపత్రి లో వరుసగా 4 నెలలు అన్ని కాన్పులు ఆపరేషన్లు జరిగితే వారిపై యాక్షన్ ఇనిషియేట్ చేయాలని ఆదేశించారు. అమ్మ కోసం నిర్వహిస్తున్న క్యాంపులు మంగళవారం, గురువారం అధిక సంఖ్యలో తల్లులు పాల్గొనేలా చూడాలని సూచించారు. టెలి మెడిసిన్ నంబర్ 14416 పట్ల ఆశాలు, ఏఎన్ఎమ్‌లకు అవగాహన కలిగి ఉండాలన్నారు. మానసిక రోగులను గుర్తించి వారికి సరైన వైద్యం అందించాలని సూచించారు. ఈ సమావేశంలో డిప్యూటీ డీఎంహెచ్‌ఓ కొమురయ్య, ప్రోగ్రాం ఆఫీసర్లు డాక్టర్ శ్రీదేవి, డాక్టర్ ఉమాదేవి, డాక్టర్ ప్రమోద్ కుమార్, మెడికల్ ఆఫీసర్లు, మాస్ మీడియా అధికారి శ్రీదేవి, డిపిఓ చిరంజీవి, మధు, తదితరులు పాల్గొన్నారు.

ఉన్నత ఆశయాల సాధనకు కృషి చేయాలి

జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి

నవతెలంగాణ - ములుగు

విద్యార్థులు ఉన్నత ఆశయాలను ఎంచుకొని వాటి సాధనకు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. గురువారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో 2023 - 24 పదవ తరగతి, ఇంటర్మీడియట్ వార్షిక ఫలితాలలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ఎస్పీ శబరీష్ , ఐటిడిఏ ప్రాజెక్టు ఆఫీసర్ చిత్రా మిశ్రా, అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి శ్రీజతో కలిసి అవార్డులను ప్రదానం చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థి దశలో పదవ తరగతి, ఇంటర్మీడియట్ ఎంతో కీలకపాత్ర పోషిస్తుందని అన్నారు. ఇంటర్మీడియెట్ ఫలితాలలో ములుగు జిల్లాను మొదటి స్థానం లో నిలిపిన విద్యార్థులకు, ఉపాధ్యాయులను అభినందించారు. అనంతరం ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం ఫలితాలలో రాష్ట్రంలో రెండవ ర్యాంక్ సాధించిన టిఎస్ఆర్‌జెసికి చెందిన పి చరణ్ తేజ , రెండవ సంవత్సరం ఫలితాలలో జిల్లా మొదటి స్థానం లో నిలిచిన ఆకుల ఆకాశ్‌తోపాటు ఉత్తమ ప్రతిభ కనబరిచిన 12 మంది విద్యార్థులను, పదవ తరగతి ఫలితాలలో జిల్లాలో 10/10 ఉత్తీర్ణత సాధించిన 11మంది విద్యార్థులు, ఉపాధ్యాయులకు ప్రశంసాపత్రం, మెమోంటో ప్రదానం చేసి సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆర్‌డీఓ సత్యాపల్‌రెడ్డి, జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారి వెంకటేశ్వర్లు, డీఈఓ పాణిని, జిల్లా మైనారిటీ అధికారిని ప్రేమలత, ఉపాధ్యాయులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



ఘనంగా కారుకొండ సడలమ్మ జాతర

తరలివస్తున్న సందర్శకులు

ప్రభుత్వం ఆర్థిక సాయం అందించాలి

నవతెలంగాణ - తాడ్వాయి

ములుగు జిల్లా తాడ్వాయి మండలంలో గంగారం గ్రామపంచాయతీ పరిధిలోని భూపతిపురం అన్నారం గ్రామాలలో కారుకొండ సడలమ్మ జాతర ఘనంగా నిర్వహిస్తున్నారు. ఈ జాతర ఏప్రిల్ 24 ప్రారంభమై మే 4వ తేదీ వన ప్రవేశంతో ముగుస్తుంది. ఆదివాసీలు బేరంబోయిన వంశం 6 గట్టు కు సంబంధించిన ఎట్టి, మైపతి, అన్నారం, కుడుముల, దన్నూరి, ఆత్రం, వంశస్థులు ఈ జాతరను నిర్వహిస్తారు. తల్లడి, ఈసం వంశీయులు వడ్డెలుగా వ్యవహరిస్తున్నారు. జాతర అంగరంగ వైభవంగా ఆదివాసీ సంప్రదాయాల ప్రకారం ఆదివాసీ నత్యాలతో, డోలు వాయిద్యాలతో ఘనంగా నిర్వహిస్తున్నారు. సందర్శకులు అధిక సంఖ్యలో పాల్గొని మొక్కులు చెల్లించుకుంటున్నారు. ఈ జాతరకు ప్రభుత్వం ఆర్థిక సహాయం అందించి, సహకరించాలని ఆదివాసీలు కోరుతున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్, గ్రామ పెద్ద బడే రాంబాబు, ఎట్టి వంశస్థులు ఎట్టి లింగయ్య ప్రకాష్ ఎట్టి నాగేష్ ఎట్టి వెంకటేశ్వర్లు, గ్రామ పెద్దలు తల్లి లక్ష్మయ్య తాటి మల్లయ్య తాటి లక్ష్మయ్య నరసయ్య, ఎట్టి రాములు, ఎట్టి లక్ష్మయ్య, కళ్యాణ్, బచ్చలి వెంకటేశ్వర్లు, కుడుముల సూరయ్య, గ్రామ పెద్దలు గ్రామస్తులు ఆదివాసి సంఘాల నాయకులు, మహిళలు, యూత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఇసుకలారీ ఢీ కొని ఫొటోగ్రాఫర్ మృతి

నవతెలంగాణ-ఏటూరునాగారం ఐటీడీఏ

ఇసుక లారీ ఢీకొని ఫొటోగ్రాఫర్ బందెల సాంబయ్య మృతి చెందిన సంఘటన మండల కేంద్రంలోని జీడివాగు ప్రాంతం వద్ద గురువారం సాయంత్రం చోటుచేసుకుంది. సంఘటన వివరాలు ఇలా ఉన్నాయి. సాంబయ్య పని నిమిత్తం ఏటూరునాగారం వచ్చి పని ముగించుకుని తన గ్రామమైన మంగపేట మండలం కమలాపురానికి వెళ్తున్న క్రమంలో జీడివాగు వద్ద ఎదురుగా వస్తున్న ఇసుక లారీ ఢీకొట్టింది. దీంతో సాంబయ్య తలకు తీవ్రమైన గాయమై అక్కడికక్కడే మృతిచెందాడు. ఏటూరు నాగారం ఎస్సై కృష్ణ ప్రసాద్ సంఘటన స్థలానికి వెళ్లి కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

' నిరంతర విద్యుత్ సరఫరా...'

నవతెలంగాణ - ములుగు

వేసవిలో పెరుగుతున్న విద్యుత్ డిమాండ్‌కు అనుగుణంగా వినియోగదారులకు నిరంతరాయంగా విద్యుత్ సరఫరా చేయాలని లక్ష్యంతో గురువారం ములుగు జిల్లాలోని 33/11 కేవీ ములుగు సబ్ స్టేషన్‌ను భూపాలపల్లి జిల్లా సూపరింటెండెంట్ ఇంజినీర్ బి మల్సూర్ నాయక్, ములుగు డివిజనల్ ఇంజనీర్ పి నాగేశ్వర రావు తనిఖీ చేశారు. వినియోగదారులకు నిరంతర విద్యుత్ కోసం సిస్టం స్ట్రెంతనింగ్ క్రింద 33/11కేవీ కాసీందేవిపేట సబ్ స్టేషన్ పరిధిలో జరిగిన పనులపై ఆరా తీశారు. ఈ సబ్ స్టేషన్ కింద ఉన్న 11 కెవి కాసీందేవిపేట, పత్తిపల్లి, సర్వాపూర్ ఫీడర్ల వ్యవసాయ వినియోగదారులకు నిరంతర సరఫరా కోసం వదులుగా ఉన్న లైన్లలో 834 పోల్స్ వేశారు. 938 పాడై పోయిన పోల్స్‌ను మార్చారు. 116 వంగి ఉన్న పోళ్ళకి సరిచేశారు. 726 మిడిల్ పోల్స్ వేశారు. ఓవర్ లోడ్ సమస్య తీర్చారు. 33/11 కెవి ములుగు సబ్ స్టేషన్‌కు సంబంధించి ములుగు టౌన్‌లో కొత్తగా 6-63 కెవిఎ, 2-100 కెవిఎ ట్రాన్స్‌ఫార్మర్లు అమర్చారన్నారు. లోవోల్టేజ్ సమస్యను అధిగమించడానికి చర్యలు తీసుకున్నామన్నారు. 33/11కేవీఏ పత్తిపల్లి సబ్‌స్టేషన్ పరిదిలో 10 లైన్ ఏబి స్విచ్లను అమర్చడం జరిగిందన్నారు. మిగిలి ఉన్న 33/11కెవి ములుగు సబ్ స్టేషన్ లోని 33 కెవి బ్రేకర్, 33/11 కెవీ పత్తిపల్లి 11కెవి 3.6., 2-63 కేవీఎ, 3-ఎస్ - పిహెచ్ 25 కేవీఏ, 2-ఎస్- పిహెచ్15కేవీఏ ట్రాన్స్ ఫార్మర్లను, మిగిలిన ఫీడర్లలో లైన్ కంట్రోల్ ఏబీ స్విచ్లను ఏర్పాటు చేసి తక్కువ సమయంలో విద్యుత్ను పునరుద్ధరించాలని ఆదేశించారు. విద్యుత్ సిబ్బంది నిరంతర సేవలు అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏడిఇ ఎన్ వేణుగోపాల్, ఎఈ సిహెచ్. సాయిక్రిష్ణ, సబ్ ఇంజినీర్లు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.



అనుచిత వ్యాఖ్యలు సరికాదు : కాంగ్రెస్

నవతెలంగాణ-మహదేవపూర్

కాటారం మండల కేంద్రంలో లోక్ సభ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు పై పెద్దపల్లి జెడ్పీ చైర్మన్ పుట్ట మధుకర్ చేసిన అనుచిత వ్యాఖ్యలు సరికాదని కాటారం మండల కాంగ్రెస్ నాయకులు అన్నారు. గురువారం మండల కేంద్రంలో మండల అధ్యక్షులు వేమునూరి ప్రభాకర్ రెడ్డి ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ.. ఒక్కసారి ఎమ్మెల్యే గెలిచి అక్రమంగా వేల కోట్లు ఆస్తులు సంపాదించి ప్రజలలో తనకున్న ఉనికిని పుట్ట కోల్పోయారని ఆరోపించారు. బీఆర్‌ఎస్ ప్రభుత్వంలో నిర్మించిన మేడిగడ్డ బ్యారేజ్ కమిషన్లకు ఆశపడి నాసి రకంగా నిర్మిస్తే బ్యారేజ్ పిల్లర్లు కుంగి వేలకోట్ల ప్రజాధనం వృథా అయిందన్నారు. నాసిరకంగా ఓడేడ్ బ్రిడ్జి నిర్మాణం చేపట్టారని గాలి వానకే కుప్పకూలిపోయిందని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి మూడు నెలల లోపే మంథని నియోజకవర్గానికి 330 కోట్ల నిధులు తీసుకువచ్చి అభివృద్ధి చేశారని అన్నారు. మంథని నియోజకవర్గాన్ని రాష్ట్రంలోనే ఉన్నతమైన స్థానంలో నిలిపేందుకు శ్రీధర్ బాబు కృషి చేస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వేమునురి ప్రభాకర్ రెడ్డి, ఎంపీపీ పంతకాని సమ్మయ్య యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు చీమల సందీప్, మహిళ మండల అధ్యక్షురాలు జాడి మహేశ్వరి, పీసీసీ ప్రధాన కార్యదర్శి కుంభం స్వప్న రమేష్ రెడ్డి, ఓ బి సి మండల అధ్యక్షులు కొట్టే ప్రభాకర్, కడారి విక్రమ్, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు గద్దల రమేష్, మాజీ సర్పంచులు కోడి రవికుమార్, రఘురాం నాయక్, మండల ప్రధాన కార్యదర్శి చీమల రాజు, తిరుపతి రెడ్డి, కొట్టే శ్రీహరి, మొగిలి రాజకుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఉచిత వేసవి క్రీడా శిక్షణ శిబిరం

నవతెలంగాణ -తాడ్వాయి

మండలంలోని బయ్యక్కపేట్ ప్రభుత్వ యుపిఎస్ ఆశ్రమ పాఠశాలలో మే 1 నుంచి 31 వరకు ఉచిత వేసవి క్రీడా శిక్షణ శిబిరం నిర్వహిస్తున్నట్లు తైకాండ్ కరాటే మాస్టర్ చందా హనుమంతరావు తెలిపారు. విద్యార్థులకు కరాటే, యోగ కబడ్డీ క్రీడలు నిర్వహించినట్లు తెలిపారు.ఉదయం 6 గంటల నుండి 7:30 వరకు, సాయంత్రం 5.00 గంటల నుండి 6:30గంటల వరకు కొనసాగుతుందన్నారు. ఆసక్తి ఉన్న విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలన్నారు.



హామీల అమలులో ప్రభుత్వం విఫలం

మాజీ ఎమ్మెల్యే రమణారెడ్డి

నవతెలంగాణ-మొగుళ్ళపల్లి

కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీల అమలులో విఫలమైందని మాజీ ఎమ్మెల్యే గండ్ర రమణారెడ్డి ఆరోపించారు. గురువారం మండలకేంద్రంలోని బీఆర్‌ఎస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. వరంగల్ పార్లమెంట్ అభ్యర్థి సుధీర్ కుమార్ గెలుపు కోసం ప్రతి కార్యకర్త తానే అభ్యర్థిగా ప్రచారం నిర్వహించాలని కోరారు. అనంతరం మొగుళ్ళపల్లి, అంకుషాపూర్, మేధరమెట్ల గ్రామంలో ఉపాధి హామీ పనుల వద్దకు వెళ్ళి ఉపాధి హామీ కూలీలతో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన 6 గ్యారెంటీ హామీలను అమలులో విఫలమైందన్నారు. అనేక సంక్షేమ పథకాలు అందించిన ఘనత గత ప్రభుత్వానిదేనన్నారు. మరోసారి కాంగ్రెస్ నాయకుల మాయ మాటలు నమ్మి మోసపోవద్దన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో సుధీర్ కుమార్ ను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట బిఆర్ ఎస్ మండల అధ్యక్షులు బలుగూరి తిరుపతి రావు, జెడ్పిటిసి సదయ్య, చిట్యాల మాజీ మార్కెట్ చైర్మన్ కొడారి రమేష్, సర్పంచ్ ల ఫోరం మాజీ మండల అధ్యక్షులు చదువు అన్నారెడ్డి,మాజీ సర్పంచ్‌లు ప్రభాకర్ రెడ్డి, చంద్రమౌళి, నాయకులు జగ్గారావు, రవి, తదితరులు పాల్గొన్నారు.

బలరాంనాయక్‌ను ఆదరించాలి : సాంబశివరెడ్డి

నవతెలంగాణ-మంగపేట

మహబూ బాబాద్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి పోరిక బలరాం నాయక్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని జాతీయ మిర్చి టాస్క్ ఫోర్స్ డైరెక్టర్,సీనియర్ కాంగ్రెస్ నాయకుడు నాసిరెడ్డి సాంబశివరెడ్డి అన్నారు. గురువారం మండలంలోని అకినేపల్లి మల్లారం గ్రామంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఇర్సవడ్ల వెంకన్న, కాంగ్రెస్ మండలశాఖ అధ్యక్షుడు మైళా జయరాంరెడ్డి ఆధ్వర్యంలో స్థానిక నాయకులతో సమావేశం నిర్వహించారు.అనంతరం గ్రామంలోని పంట పొలాల్లో ప్రచారం చేసి మాట్లాడారు. ములుగు జిల్లా అభివృద్ధి మంత్రి సీతక్కతోనే సాధ్యమని కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే చేయబోయే అభివృద్ధి సంక్షేమ పథకాల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో ఏటూరు నాగారం బ్లాక్ కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు పూజారి సురేంద్రబాబు, అకినేపల్లి మల్లారం గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు షేక్ మోయినుద్దీన్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు నాసిరెడ్డి, ధూళిపాల బాలకష్ణ, లక్ష్మీ వెంకన్న, కారుపోతుల నరసయ్య గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

ఓటు హక్కు వినియోగంపై కళాప్రదర్శన

నవతెలంగాణ -తాడ్వాయి

ఓటు హక్కు సద్వినియోగం, ఎండ తీవ్రత పై గురువారం డీపీఆర్ఓ ఆధ్వర్యంలో సాంస్కృతిక సారథి రామంచ సురేష్ బృందం మండలంలోని గోనెపల్లి వెంగళాపూర్ గ్రామాల్లో కళా ప్రదర్శన ద్వారా అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అన్ని దేశాల కంటే భారతదేశంలో ఎక్కువ యువత ఉందని, ఓటు అమ్ముకోవడం నేరమని తెలిపారు. కులమతాలకతీతంగా ఓటు వేయాలని సూచించారు. ఓటింగ్ శాతాన్ని పెంచి ప్రజాస్వామ్యాన్ని గౌరవించుకోవాలన్నారు. ఎండ తీవ్రత దృష్ట్యా అవసరమైతేనే తప్ప బయటికి వెళ్లకూడదని సూచించారు. ప్రజలందరూ ఎండ దెబ్బ తాకకుండా జాగ్రత్త పడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కళాకారులు రాగుల శంకర్, గోల్కొండ బుచ్చన్న, ఈర్ల సాగర్, మార్త రవి, కనకం రాజేందర్, బోడ కిషన్, ఉప్పుల విజయ్ కుమార్, పాలిపాక తిరుపతి, రెంటాల కుమార్, గోల్కొండ నరేష్, ఉండ్రాతి భాస్కర్, కామెర దీపక్, మొగిలిచర్ల రాము, శ్రీలత, శోభ పాల్గొన్నారు.

ఈ నెల 8న మరోమారు 'జాతర' వేలం

నవతెలంగాణ-మంగపేట

మల్లూరు శ్రీ హేమాచల లక్ష్మీ నరసింహ స్వామి బ్రహ్మోత్సవాల సందర్భంగా గుట్టపై దుకాణాల ఏర్పాటు కోసం గురువారం నిర్వహించిన జాతర వేలం పాటలు పూర్తి కాలేదు. దీంతో ఈ నెల 8వ తేదిన మరోమారు వేలం నిర్వహించనున్నట్లు ఆలయ కార్యనిర్వహణాధికారి సత్యనారాయణ తెలిపారు. గురువారం నిర్వహించిన ఈ వేలం పాటల్లో మల్లూరు గ్రామానికి చెందిన ఎం.గోవర్ధన్ 3,18,000 రూపాయలకు లడ్డు, పులిహోర అమ్మకాలను, కొబ్బరి చిప్పల్లా సేకరణ హక్కును జి.శ్రీకాంత్ 55,000 రూపాయలకు, చలువ పందిళ్లు ఏర్పాటును 57,000 రూపాయలకు ఆర్ సదానందం దక్కించుకున్నట్లు తెలిపారు. కొబ్బరి కాయల అమ్మకం, పుట్టు వెంట్రుకల సేకరణ, ఫోటోలు తీయడం, చెప్పుల స్టాండ్ నిర్వహణకు 8న వేలం ఉంటుందని సత్యనారాయణ వెల్లడించారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
వరంగల్
శుక్రవారం | మే 03, 2024 | www.navatelangana.com

సబ్బండ వర్గాల హక్కులను కాపాడేది కాంగ్రెస్ పార్టీ

వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్.నాగరాజు



నవతెలంగాణ-కాశిబుగ్గ

దేశంలోని సబండ వర్గాల ప్రజల హక్కులను కాపాడేది కాంగ్రెస్ పార్టీ మాత్రమేనని వర్ధన్నపేట ఎమ్మెల్యే కె.ఆర్ నాగరాజు అన్నారు. గురువారం సుబేదారిలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో గ్రేటర్ వరంగల్ 3వ మరియు 14వ డివిజన్ ల పరిధిలోని ఆర్ఎంపి పిఎంపి వైద్యులు ఎమ్మెల్యే నాగరాజును కలిసి కాంగ్రెస్ పార్టీకి మద్దతు ప్రకటించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే నాగరాజు మాట్లాడుతూ రెండు డివిజన్ల పరిధిలోని ఆర్ఎంపీ పిఎంపి వైద్యులు కాంగ్రెస్ పార్టీకి మద్దతు ప్రకటించడం సంతోషకరమని, ఆర్ఎంపిపీ ఎంపీల సమస్యలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దష్టికి తీసుకెళ్లి పరిష్కరించే బాధ్యత తనదేనన్నారు. రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో కడియం కావ్యను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో వరంగల్ మండల పరిధిలోని 3వ డివిజన్,14వ డివిజన్ పరిధిలోని ఆర్ఎంపి, పిఎంపి వైద్యులు అసోసియేషన్ ప్రతినిధులు పాల్గొన్నారు.

కావ్యకు ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ మద్దతు



నవతెలంగాణ-కాశిబుగ్గ

పార్టీ రాష్ట్ర కమిటీ నిర్ణయం మేరకు కాంగ్రెస్ పార్టీ వరంగల్ పార్లమెంటు అభ్యర్థి డాక్టర్ కడియం కావ్యకు మద్దతు ఇస్తున్నట్లు ఫార్వర్డ్ బ్లాక్ ఉమ్మడి వరంగల్ జిల్లా కన్వీనర్ హాకిమ్ నవీద్ తెలిపారు. ఈమేరకు గురువారం ఫార్వర్డ్ బ్లాక్ నాయకులు వరంగల్ పార్లమెంటు అభ్యర్థి కడియం కావ్యను కలిసి మద్దతు ప్రకటించారు. ఈ సందర్భంగా హకీమ్ నవీద్ మాట్లాడుతూ ఫార్వర్డ్ బ్లాక్ పోటీ చేయని నియోజకవర్గాలలో ఇండియా కూటమి అభ్యర్థులను బలపరచాలని రాష్ట్ర పార్టీ నిర్ణయంలో భాగంగా కాంగ్రెస్ పార్టీకి మద్దతు ఇస్తున్నట్లు తెలిపారు. ఇండియా కూటమి బలపరిచిన కాంగ్రెస్ అభ్యర్థి డాక్టర్ కడియం కావ్యను భారీ మెజార్టీతో గెలిపించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఫార్వర్డ్ బ్లాక్ నాయకులు రోహిత్, ప్రవీణ్, పూర్ణ, సయ్యద్, మొహేన్, ఖాజామియా, యూసుఫ్, తదితరులు పాల్గొన్నారు.

చోరీకి పాల్పడిన వ్యక్తి అరెస్ట్

నవతెలంగాణ-నెక్కొండ

గత నెల 15వ తేదీన నెక్కొండ లోని అంబేద్కర్ సెంటర్లోని పండ్ల దుకాణంలో జరిగిన దొంగతనం కేసులో భానోత్ దస్రు ను అరెస్టు చేసినట్లు నెక్కొండ ఎస్సై మహేందర్ తెలిపారు. అలాగే నర్సంపేట అంబేద్కర్ సెంటర్లో కూడా ఒక దుకాణంలో షెటర్ లిఫ్ట్ చేసి 20 వేల డబ్బులను దొంగతనం చేసిన కేసులు ముద్దాయిగా ఒప్పుకున్నట్లు చెప్పారు. అదేవిధంగా గతంలో కూడా ఇతనిపై పలు పోలీస్ స్టేషన్ లో కేసులు నమోదు కాగా గురువారం దస్రు ను మహబూబాద్ జైలుకి రిమాండ్ తరలించినట్లు ఎస్ఐ చెప్పారు.

గెలిపిస్తే ప్రజా సేవ చేస్తా



నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

వరంగల్ ఎంపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న తనను ప్రజలు ఆశీర్వదిస్తే నిత్యం ప్రజల్లో ఉంటూ సేవలందిస్తానని స్వతంత్ర ఎంపీ అభ్యర్థి మంద నరేష్ అన్నారు. కాకతీయ యూనివర్సిటీ లో గురువారం కూలర్ గుర్తుకు ఓటు వేసి గెల్పించాలని ప్రచారం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ధార సురేష్ మచ్చ పవన్ కళ్యాణ్ దూడపాక నరేందర్ నీరటి చైతన్య నవీన్ కార్తీక్ సాయి రాజ్ కిరణ్ వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

దేశాభివృద్ధి కాంగ్రెస్‌తోనే సాధ్యం



నవతెలంగాణ-నడికూడ

వరంగల్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కడియం కావ్య చేతి గుర్తుకు ఓటు వేసి అధిక మెజార్టీ తో గెలిపించాలని క్లస్టర్ ఇంచార్జిలు కుడ్ల మలహాల్ రావు, పేర్వాల భాస్కర్, ఈర్ల చిన్ని, మాజీ సర్పంచ్ ఉమా - సదానందం లు గడప గడపకు తిరుగుతూ చేయి గుర్తుపై ఓటు వేయాలని అభ్యర్థించారు. వరంగల్ పార్లమెంట్ ఇంచార్జి పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాష్ రెడ్డి ఆదేశానుసారం మండలంలోని రామకష్ణాపూర్, కంఠాత్మకూర్, ముస్త్యాలపల్లి, చౌటుపర్తి గ్రామాలలో గురువారం నాయకులు, కార్యకర్తలు ప్రచారంలో పాల్గొన్నారు.

పోలింగ్ బూత్‌ల పరిశీలన

నడికుడ : పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో పరకాల నియోజవర్గం నడికూడ మండలం నర్సక్క పల్లె, రాయపర్తి, పోలింగ్ బూత్ లను నడికూడ చెక్ పోస్ట్ లను మోడల్ కాంటాక్ట్ కోడ్ అధికారి లావణ్య రికార్డులను పరిశీలించారు.ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులు, తదితరులు పాల్గొన్నారు.

గుడుంబా తరలిస్తున్న వాహనాల స్వాధీనం

నవతెలంగాణ-నెక్కొండ

నెక్కొండ మండలం చెరువు ముందరి తండా లో కొందరు వ్యక్తుల నాటు సారా తయారుచేసి వివిధ గ్రామాలకు రవాణా చేస్తున్నారని సమాచారం మేరకు మండలంలోని సురిపల్లి గ్రామ శివార్లలో వాహన తనిఖీలు చేపట్టగా ఇద్దరు వ్యక్తులు రెండు ద్విచక్ర వాహనాలపై నాటుసారా రవాణా చేస్తూ అధికారులను చూసి వాహనాలను పడవేసి పారిపోయరని నర్సంపేట ఎక్సైజ్ సీఐ నరేష్ రెడ్డి తెలిపారు. రెండు ద్విచక్ర వాహనాలను , 35 లీటర్ల నాటు సారా ను స్వాధీనం చేసుకొని పారిపోయిన చెరువు ముందరి తండా కు చెందిన బానోతు హరి , బానోతు సరియా లపై కేసు నమోదు చేసినట్లు చెప్పారు.

ఎన్నికల ఖర్చుల వివరాలు అందజేయాలి

ఎన్నికల వ్యయ పరిశీలకులు ఏ. దిలిబన్, ధీరజ్ సింగా



నవతెలంగాణ-వరంగల్

పార్లమెంట్ ఎన్నికల బరిలో ఉన్న అభ్యర్థులు ఎన్నికల ఖర్చుల వివరాలను విధిగా అందజేయా లని కేంద్ర ఎన్నికల పరిశీలకులు ఏ. దిలిబన్, ధీరజ్ సింగా లు అన్నారు.ఎన్నికల వ్యయ పరిశీలన లో భాగంగా గురువారం వరంగల్ కలెక్టరేట్ కార్యాల యంలో అభ్యర్థులు ఇప్పటివరకు నిర్వహించిన వ్యయ సంబంధిత రిజిస్టర్ లను ఎక్స్ పెండేచర్ అబ్జార్వర్లు పరిశీలించారు.ఎన్నికల బరి లో ఉన్న 42 మంది అభ్యర్థులలో 32 మంది మాత్రమే వారు నిర్వహిస్తున్న ఎన్నికల ఖర్చుల సంబంధిత రిజిస్టర్ లను సమర్పించగా పరిశీలించడం జరిగిందని, ప్రజా ప్రాతినిధ్య చట్టం సెక్షన్ 77 ప్రకారం అభ్యర్థు లు విధిగా హాజరై ఎన్నికల ఖర్చులు పరిశీలించుకో వాలని, హాజరు కానీ 10 మంది అభ్యర్థులకు నోటి సులు అందజేయడం జర్గుతుందని తెలిపారు.ఈ నెల 6, 10 తేదీలలో రెండవ, మూడవ దఫా పరిశీ లనకు ఎన్నికల ఖర్చుల రిజిస్టర్లు తీసుకొని రావాల ని అన్నారు. ఎన్నికల ప్రచారం దష్ట్యా అభ్యర్థులే కాకుండా వారి సంబంధిత ఏజెంట్లు కూడా ఇట్టి వ్యయ సంబంధిత రిజిస్టర్లను పరిశీలనకు పంపే వెసులుబాటు ఉందని, ఈ కార్యక్రమం లో జిల్లా వ్యయ పరిశీలన నోడల్ అధికారి రామిరెడ్డి, జిల్లా సహకార అధికారి సంజీవరెడ్డి తదితరులు పాల్గొ న్నారు.

లక్ష్మయ్య మరణం కమ్యూనిస్టులకు తీరనిలోటు : మార్నేని



నవతెలంగాణ-నెక్కొండ

నెక్కొండ మండలం రెడ్లవాడకు చెందిన సీనియర్ కమ్యూనిస్టు పార్టీ నాయకుడు పోలపల్లి లక్ష్మయ్య మతి తీరని లోటని డిసిసి చైర్మన్ మార్నినేని రవీందర్రావు, సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు కాడబోయిన లింగయ్య అన్నారు. పోలేపల్లి లక్ష్మయ్య పార్థవదేహంపై పూలమాలవేసి కుటుంబ సభ్యులను పరామర్శించి, అంతిమయాత్ర లో పాల్గొన్నారు. డిసిసిబీ చైర్మన్ మార్నేని రవీందర్ రావు, సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు కాడబోయిన లింగయ్య మాట్లాడుతూ సిపిఎం కార్యకర్తగా, నాయకునిగా, నీతి, నిజాయితీతో కమ్యూనిస్టుగా భూస్వామి వ్యవస్థకు వ్యతిరేకంగా పోరాటం చేసి ఎంసిపిఐ లో చేరి కమ్యూనిస్టు ఉద్యమాన్ని నిలబెట్టడం లక్ష్మయ్య కీలక పాత్ర పోషించాడన్నారు. ఆవుల శ్రీనివాస్, గోపగాని సూరయ్య, పిండి వెంకన్న, గొలుసు రమేష్, లక్ష్మయ్య, వెంకటేశ్వర్లు రావుల రాజు, దూదిమెట్ల కొమురయ్య, నాయకులు మదన్ మామను రవీందర్రావు పరామర్శించారు. కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి ప్రభాకర్ గౌడ్, మేకల యాదగిరి, వెంకట్ నారాయణ, కల్ప మధుకర్, సంపత్ రెడ్డి, అనుముల రవి, శ్యామ్, జంపాల వంశీ రాజు, ఎంసీపీఐయు నాయకులు పెద్దారపు రమేష్, కన్నం వెంకన్న, జన్ను రమేష్, సొల్లేటి సీతారాములు, అల్లి సాహెబ్, మండల కమిటీ సభ్యులు మేకల యాదగిరి, సాంబయ్య, వెంకటయ్య, రాజు, వంశీ ,బుచ్చయ్య, రామ్ బ్రహ్మం తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ గెలుపుతోనే హక్కుల పరిరక్షణ

మున్సిపల్ చైర్మన్ డాక్టర్ పాల్వాయి రామ్మోహన్ రెడ్డి



నవతెలంగాణ-మహబూబాబాద్

పార్లమెంటు ఎన్నికల్లో బీ ఆర్ఎస్ అభ్యర్థులను గెలిపిం చ డం ద్వారానే తెలంగాణ హ క్కులను పరిరక్షించు కోగలు గు తామని మున్సిపల్ చైర్మన్ డా క్టర్ పాల్వాయి రామ్మోహన్ రెడ్డి అన్నారు. మహబూబాబాద్ పా ర్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి మాలోత్ కవిత గెలుపు కొరకు గురువారం మహబూబాబాద్ పురపాలక సంఘం 24వ వార్డులో స్థానిక కౌన్సిలర్ మున్సిపల్ వైస్ చైర్మన్ మార్నేని వెంకన్న ఆధ్వ ర్యంలో ప్రచారం ముత్యాలమ్మ తల్లికి పూజలు నిర్వహించి ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మున్సిపల్ చైర్మన్ పాల్వాయి రామ్మోహన్ రెడ్డి హాజరై మాట్లాడారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ రాష్ట్ర మహిళా నాయకురాలు కటికనేని హరిత, జడ్పీకో ఆప్షన్ సభ్యులు మహబూబ్ పాషా, ఎంపీ అభ్యర్థి మాలోత్ కవిత కుమార్తె మాలోత్ మహతి, పిట్టల గోపాల్, మా ర్నేని కిరణ్, గుర్రాల శీను, వద్ది నాగయ్య, మంద అర్జున్, తుడుం నాగరాజు, మంద మురళి, పంజాకుమార్, పంజా సుమన్, దుంప పరశురాములు, బీ ఆర్ఎస్ నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

గౌడ జాతికి పాపన్న జీవితమే ఆదర్శం : చిలువేరు



నవతెలంగాణ-కేసముద్రం రూరల్

గౌడ జాతికి సర్దార్ స ర్వాయి పాపన్న జీవితమే ఆ దర్శం, అతని మార్గంలోనే రాజ్యాధికారం దిశగా పయ నిద్దామని గోపా డివిజన్ అధ్యక్షులు చిలువేరు సమ్మ య్య గౌడ్ అన్నారు. మండల కేంద్రంలోని కాట్రపల్లిలో కల్లుగీత కార్మిక సంఘం సొసైటీ అధ్యక్షులు పుట్ట ప్రభాకర్ గౌడ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన శ్రీ కంఠమహేశ్వర విగ్రహం ప్ర తిష్టాపన,కల్యాణ మహోత్సవాలకు చిలువేరు సమ్మయ్యగౌడ్ రూ.20,116 విరాళంగా అందజేశారు. కేజీకేఎస్ అధ్యక్షులు పుట్ట ప్రభాకర్ మాట్లాడుతూ గత 20 ఏళ్లుగా కాట్రపల్లి సొసైటీకి అండగా ఉంటున్న సమ్మన్న దిన దిన అభివద్ధి చెందాలని ఆకాక్షిస్తూ శాలువతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ బుర్ర బిక్షపతి, నల్లగొప్పుల సాయిలు, బుర్ర యాకయ్య, నల్లగొప్పుల వెంకన్న, నల్లగొప్పుల రాజేష్, పూజల సుధాకర్, గడ్డం శ్రీనివాస్, అనంతుల నాగరాజు, అనంతుల రాజు, మారగొని సైదులు, మారగోని వెంకన్న, చీకటి ప్రశాంత్, గంగాపురం కిరణ్, పూజల తరుణ్, గుణగంటి సతీష్, అనంతల సతీష్, వడ్లకొండ సుధాకర్, మారగోని నరేష్‌లతో పాటు బీసీ నాయకులు సామల నర్సయ్య, గండి వేరేందర్ గౌడ్, రాజా, కళాధర్ తదితరులు పాల్గొన్నారు.